8వ తరగతి విద్యార్థులకు..
ఉచితంగా ట్యాబ్‌లు..
రాష్ట్రవ్యాప్తంగా 10 రోజుల పాటు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం..

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు రూ. 620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో కూడిన ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ.. నేడు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి లో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త



8వ తరగతి విద్యార్థులకు..
ఉచితంగా ట్యాబ్‌లు..

ప్రస్తుతం అందిస్తున్న 4,34,185 ట్యాబ్‌లతో కలిపి ఇప్పటివరకు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు, బోధిస్తున్న ఉపాధ్యాయులకు రూ.1,305.74 కోట్లవ్యయంతో 9,52,925 ట్యాబ్‌లు అందజేత..



epaper.vaartha.com WWW.VAARTHA.COM నెల్లూరు fb.com/vaartha

PUBLISHED FROM NELLORE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 321, పేజీలు : 10+4 వెల : 6.50


దేశానికే దిక్సూచిగా రాష్ట్రంలో డిజిటల్ విద్యా విధానాన్ని తీర్చిదిద్ది.. స్థితిమంతుల పిల్లలకు దీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యావకాశాలు కల్పిస్తూ.. వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతూ, జగన్ మామయ్య అందిస్తున్న కానుక..

8వ తరగతి విద్యార్థులకు..

# ఉచితంగా ట్యాబ్‌లు..

రాష్ట్రవ్యాప్తంగా 10 రోజుల పాటు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం..

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 4,34,185 మంది విద్యార్థులకు రూ. 620 కోట్ల వ్యయంతో బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ తో కూడిన ట్యాబ్‌లు ఉచితంగా పంపిణీ.. నేడు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి లో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..




8వ తరగతి విద్యార్థులు పై తరగతులకు వెళ్లినప్పుడు కూడా ఉపయోగపడేలా 8వ తరగతితో పాటు 9,10 తరగతుల బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్ లు అందజేత.. ఇప్పుడు అందించే ట్యాబ్ లలో 11,12 తరగతుల కంటెంట్ కూడా లోడ్ చేసేలా ట్యాబ్ మెమరీ కార్డ్ సామర్థ్యం 256GB కి పెంచి మరీ అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

### ఉచిత ట్యాబ్‌లలో..

- ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, ఇంగ్లీష్, టోఫెల్ ప్రిపరేషన్‌లో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు వీలుగా అన్ని ట్యాబ్‌లలో జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) బాట్ (డౌట్ క్లియరెన్స్ బాట్) అప్లికేషన్ ..
- మన పిల్లలు సులభంగా విదేశీ భాషలు నేర్చుకుని అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి పొందేందుకు వీలుగా డ్యులింగో (DUOLINGO) యాప్ అన్ని ట్యాబ్ లలో ఇన్‌స్టాల్ చేయబడింది..
- ఆన్‌లైన్ తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసేలా ఏర్పాటు..

4 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి ఉచితంగా అందిస్తున్న రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్ ఇక 11, 12వ తరగతులకు కూడా.. తద్వారా కంటెంట్ రూపేణా 34.3 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి..

### ఉచిత ట్యాబ్‌లలో..

- మెమరీ కెపాసిటీ పెంచడంతో పాటు ట్యాబ్ సంరక్షణ కోసం రగ్డ్ కేస్, టెంపర్డ్ గ్లాస్ వంటి అదనపు హంగులు..
- ట్యాబ్ లలో అవాంఛనీయ సైట్లు, యాప్స్ ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్ వేర్.. 3 ఏళ్ల పాటు సంపూర్ణ వారంటీ.. ఏదైనా సమస్య తలెత్తితే సమీపంలోని సచివాలయాల్లో లేదా మీ హెడ్మాస్టర్ కు ఇవ్వండి.. ఒక వారంలో రిపేర్ చేసైనా ఇస్తారు లేదా మార్చి వేరేదైనా ఇస్తారు..

## డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ.. మన విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతూ..

## ప్రభుత్వ పాఠశాలల్లో 62 వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్.. 45 వేల స్మార్ట్ టీవీలు..

### ఐఎఫ్‌పి లు, స్మార్ట్ టీవీలు, ఇంటర్నెట్:

- డిజిటల్ విధానంలో బోధనకు వీలుగా ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి, ఆపైన ప్రతి తరగతి గదిలో ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా పని చేసేలా బైజూస్ కంటెంట్, ఏపీ ఎస్‌ఈఆర్‌టి తయారు చేసిన ఈ-కంటెంట్ తో కూడిన 62వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్.
- 1-5 తరగతులకు ప్రతి స్కూల్లో ఒకటి చొప్పున దాదాపు 45 వేల స్మార్ట్ టీవీలు ఏర్పాటు..
- ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదుల్లో డిజిటల్ మౌలిక వసతులు మరింత మెరుగుపరుస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 45వేల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఫైబర్/బ్రాడ్ బాండ్ ద్వారా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే దిశగా వేగంగా అడుగులు..

### ఇంగ్లీషు మీడియం విద్య - సీబీఎస్ఈ మొదలు ఐబీ దాకా అడుగులు:

- పేద విద్యార్థులు కూడా ఉన్నత వర్గాల పిల్లలతో సమానంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు, వారిని గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేందుకు వీలుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుండి ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన.. సీబీఎస్ఈ మొదలు ఐబీ దాకా అడుగులు..

- ఇంటర్నేషనల్ బాకలారియేట్ (IB) గ్లోబల్ బోర్డ్ సర్టిఫికేషన్‌తో అనుసంధానం ద్వారా మన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ కాలేజీల్లో అయినా సీట్లు , ఏ దేశంలో అయినా ఉపాధి సులభంగా దక్కించుకునే అవకాశం.. విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా ఫ్యూచరిస్టిక్ స్కిల్స్‌లో భాగంగా IoT, AI, మెషిన్ లెర్నింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, ఫైనాన్షియల్ లిటరసీ, మెటావర్స్, డేటా అనలిటిక్స్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, LLM, VR, AR వంటి పరిజ్ఞానాన్ని అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

### టోఫెల్ పరీక్షలు:

- ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ లో నైపుణ్యం సాధించేలా ఈ ఏడాది ఇప్పటికే టోఫెల్‌ను ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టిన జగనన్న ప్రభుత్వం.. 3వ తరగతి నుంచే తర్ఫీదు ఇస్తూ ప్రతి స్కూల్లో టోఫెల్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్ అందజేత.. ఈ మేరకు ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఇచ్చేలా అమెరికన్ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్) తో ఒప్పందం..





శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు


మరిన్ని వివరాల కోసం త్రిప్పి చూడండి..


రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి "ఉచిత ట్యాబ్‌ల పంపిణీ" కార్యక్రమాన్ని 21 డిసెంబర్, 2023 ఉదయం 10 గంటలకు అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..


జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# విద్యారంగంపై చెరగని సంతకం..!

## జగనన్న ప్రభుత్వం ఈ 55 నెలల కాలంలో విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు

జగనన్న అమ్మ ఒడి





పిల్లలకు ఉచిత ట్యాబ్ లు, తరగతి గదుల్లో ఐఎఫ్‌పీలు



మన బడి నాడు-నేడు

జగనన్న విద్యా కానుక





జగనన్న విద్యా దీవెన

జగనన్న గోరుముద్ద





జగనన్న వసతి దీవెన..



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

ఇంగ్లీషు మీడియం విద్య..
CBSE మొదలు ఐబీ వరకు..





జగనన్న విదేశీ విద్యాదీవెన

సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్
బైలింగువల్ టెక్స్ట్ బుక్స్





వైఎస్సార్ కళ్యాణమస్తు,
వైఎస్సార్ షాదీ తోఫా

## ఇది కేవలం విద్యా రంగంలో సంస్కరణలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం ఈ 55 నెలల్లో చేసిన వ్యయం...

## ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్ళలో విద్యా రంగ దుస్థితి..

| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
|---|---|---|---|
| **జగనన్న అమ్మ ఒడి**<br>పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి ఏటా రూ. 15,000 | 44,48,865 | 26,067 | లేదు |
| **జగనన్న విద్యా కానుక**<br>ఏటా రూ.1,080 కోట్ల ఖర్చుతో- ప్రతి విద్యార్థికి ఉచితంగా 3 జతల యూనిఫాం క్లాత్ కుట్టుకూలితో సహా, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగు, బైలింగువల్ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ తో పాటు అదనంగా ఆక్స్ ఫర్డ్ ఇంగ్లీష్- తెలుగు డిక్షనరీ కూడా బడులు తెరిచిన రోజు నుండే అందజేత. | 43,10,165 | 3,367 | స్కూల్స్ తెరిచిన 6-7 నెలలకు కూడా యూనిఫాం సంగతి దేవుడెరుగు కనీసం టెక్స్ట్ బుక్స్ కూడా అందించలేని దుస్థితి.. అందించినవి కూడా అరకొరగా కొద్ది మందికే.. ఇతర వస్తువుల ఊసే లేదు.. |
| **జగనన్న గోరు ముద్ద** (ప్రతి రోజూ మెనూ మార్చి మెరుగైన, నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనం..)<br>సంవత్సరానికి దాదాపు రూ.1,900 కోట్ల ఖర్చుతో మొత్తం 15 రకాల ఐటమ్స్..<br>ప్రతి రోజూ గుడ్డు, వారానికి 3 రోజులు చిక్కీ, మరో 3 రోజులు రాగి జావ | 43,26,782 | 4,417 | నాసిరకం ఆహారం, అరకొర కేటాయింపులు, ఆయాల జీతాలు, సరుకుల బిల్లులు సైతం 8-9 నెలలు పెండింగ్‌లోనే.. ఖర్చు చేసింది ఏటా సగటున కేవలం రూ. 450 కోట్లు మాత్రమే.. రాగి జావ, చిక్కీ ఊసే లేదు.. |
| **పాఠశాలల్లో "నాడు-నేడు"** మొదటి దశ / రెండో దశ<br>మూడు దశల్లో రూ.17,805 కోట్ల వ్యయంతో<br>రక్షిత త్రాగునీరు, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, మంచి ఫర్నిచర్, పెయింటింగ్, మరమ్మతులు, ఫినిషింగ్, గ్రీన్ చాక్ బోర్డు, కిచెన్, ప్రహరీగోడలు, ఇంగ్లీష్ ల్యాబ్, అదనపు తరగతి గదులు, డిజిటల్ క్లాస్ రూం వంటి మౌలిక వసతుల కల్పన.. | 15,715 (స్కూల్స్)<br>22,344 (స్కూల్స్) | 3,669<br>8,000 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాల లేమి.. |
| **వైఎస్సార్ సంపూర్ణ పోషణ**<br>ఏటా రూ.2,200 కోట్ల వ్యయంతో గర్భిణులు, బాలింతలు, 6 నెలల నుండి 6 ఏళ్ల వయస్సు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం.. | 35,70,675 | 6,688 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం.. ఏటా సగటున ఖర్చు చేసింది కేవలం రూ. 500 కోట్లు మాత్రమే.. |
| **స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్)**<br>ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో 7 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు బ్రాండెడ్ శానిటరీ నాప్ కిన్లు ఉచితంగా పంపిణీ.. | 10,01,860 | 32 | లేదు |
| **డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ..**<br>8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ఉచితంగా బైజూస్ కంటెంట్ తో ట్యాబ్‌లు..<br>6వ తరగతి ఆపైన ప్రతి తరగతి గదిలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్..<br>ఇతర పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు.. | 9,52,925<br>(తరగతి గదులు) 62,000<br>(స్కూళ్ళు) 45,000 | 1,306<br>838 | లేదు |
| పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం.. కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అందరికీ<br>**జగనన్న విద్యా దీవెన**<br>పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్.. ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే.. | 26,98,728 | 11,901 | ఇచ్చినవే అరకొర ఫీజులు - అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. గత ప్రభుత్వం 2016 నుండి పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.1,778 కోట్లు కూడా జగనన్న ప్రభుత్వమే చెల్లించింది.. ఫీజు రీయింబర్స్‌మెంట్ దుస్థితి ఇదయితే ఇక వసతిదీవెన సంగతి దేవుడికెరుక.. |
| **జగనన్న వసతి దీవెన**<br>వసతి, భోజన ఖర్చుల కోసం ఏటా రూ. 20వేల వరకు..2 విడతల్లో .. | 25,17,245 | 4,276 | |
| **జగనన్న విదేశీ విద్యా దీవెన**<br>QS వరల్డ్, TIMES ర్యాంకుల ప్రకారం 21 ఫ్యాకల్టీలలో టాప్ 50 ర్యాంక్‌లో ఉన్న 320కి పైగా కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు గరిష్ఠంగా రూ.1.25 కోట్ల వరకు నూరు శాతం ఫీజు రీయింబర్స్ మెంట్.. | 408 | 107 | ఇచ్చింది అరకొర.. అదీ తమవారికే..! కాలేజీల ఎంపికలో కొరవడిన ప్రమాణాలు.. ఫీజుల చెల్లింపులో పెద్ద ఎత్తున బకాయిలు.. 2016-17 నుండి పథకాన్ని రద్దు చేసి రూ. 318 కోట్ల ఫీజు బకాయిలు పెట్టిన దుస్థితి.. |
| **వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా**<br>చదువును ప్రోత్సహించేలా వధూవరులిద్దరికీ 10వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి.. | 46,062 | 349 | ఇచ్చిందే తక్కువ.. వివిధ వర్గాలకు జగనన్న ప్రభుత్వం ఇచ్చిన దాంట్లో సగం కూడా లేదు.. బీసీలకు ఇచ్చింది కేవలం ఒక సంవత్సరమే.. అది కూడా 2018 అక్టోబర్ నుండి ఈ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిన దుస్థితి.. రూ. 68.68 కోట్ల వివాహ ప్రోత్సాహకాలను చెల్లించకుండా ఎగ్గొట్టిన పరిస్థితి.. |
| **మొత్తం** | | రూ. 71,017 కోట్లు | |

శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నెల్లూరు fb.com/vaartha

PUBLISHED FROM NELLORE, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


21-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 321, పేజీలు : 10+4 వెల : 6.50



తలావజ్జలకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు 2లో

సంస్కృతంలో ప్రమాణం చేసిన రాజస్థాన్ ఎమ్మెల్యేలు 5లో


# పేద వర్గాలకు ఉన్నత విద్య



బుధవారం జగనన్న విదేశీ విద్యాదీవెన నమూనా చెక్కు విడుదల చేస్తున్న సిఎం జగన్

## జగనన్న విదేశీ విద్యా దీవెన కింద లబ్ధిదారులకు రూ. 41.60 కోట్లు జమ

## సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద 11 మందికి రూ. 100 లక్షలు జమ: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు20 ,ప్రభాతవార్తప్రతినిధి:** పేద వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ఎన్ని రూ.కోట్లు వ్యయమైనప్పటికి ప్రభుత్వం వెనుకడుగు వేయకుండా వారిని ముందుకు నడిపిస్తోందని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని రావడం ద్వారా పేద వర్గాలకు చెందిన విద్యార్థులను ఉన్నతస్థాయి వ్యక్తులుగా, నాయకులుగా తీర్చిదిద్దుతామని పునరుద్ఘాటించారు, సామాన్య, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రపంచంలోని అ గ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అందిస్తున్నామన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం ద్వారా ప్రపంచంలోని ఏ విశ్వవిద్యాలయంలోనైనా పేద విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోందన్నారు. సిఎం జగన్ తన కార్యాలయం నుంచి జగనన్న విదేశీ విద్యా దీవెన కింద అర్హులైన 390 మంది విద్యార్థులకు కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో రూ.41.60కోట్లు జమ చేసారు. అనుసరణగా జగన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహంకింద సివిల్ సర్వీస్ ప్రిలిమనరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 95మంది, వారిలో మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11మంది అభ్యర్థులకు ప్రోత్సాహకంగా రూ.100.50 లక్షల అందచేసే కార్యక్రమాన్ని బటన్ నొక్కి సిఎం జగన్ ప్రారం భించారు. అందుబాటులో ఉన్న విద్యార్థులు, సివిల్ సర్వీసెస్ అభ్యర్థులతో కలిసి వారికి అందిస్తున్న మొత్తానికి గాను రూపొందించిన భారీ నమూనా చెక్కును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎం జగన్ వర్చువల్ విధానంలో మాట్లాడుతూ ≫7


మహ్మద్ షమీ


చిరాగ్ చంద్రశేఖర్ రెడ్డి, రంకిరెడ్డి సాత్విక్


హమ్మద్ హుసాముద్దీన్

## బాక్సర్ హుసాముద్దీన్‌కు

# అర్జున అవార్డు

## సాత్విక్-చిరాగ్ జోడీకి ఖేల్ రత్న

## జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించిన కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** దేశంలో ప్రతిభ కనపరచిన క్రీడాకారులకు ఇచ్చే జాతీయ క్రీడా అవార్డులను కేంద్రం ప్రకటించింది. వీటిలో అర్జున, ఖేల్ రత్న, ద్రోణాచార్య, ధ్యాన్ చంద్ లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డులు ఉన్నాయి. ఈ మేరకు 2023 సంవత్సరానికి గాను ఈ అవార్డులకు ఎంపికైన వివిధ క్రీడాకారులకు సంబంధించిన జాబితాను బుధవారం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. క్రీడాకారులకు అందచేసే అత్యున్నత పురస్కారమైన ≫7



బుధవారం విజయనగరం జిల్లా పోలిపల్లిలో యువగళం ముగింపు సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు, హాజరైన జనసందోహం

# టిడిపి, జనసేన పొత్తు చరిత్రాత్మకం

## ఉమ్మడి మేనిఫెస్టో త్వరలో ప్రకటిస్తాం

## రౌడీల రాజ్యంలో నలుగుతున్న ఉత్తరాంధ్ర

## జగన్ విలాసాలకు 500 కోట్ల ఖర్చు

## 'యువగళం' ముగింపు సభలో చంద్రబాబు

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి :** టిడిపి, జనసేన పొత్తు చారిత్రాత్మకమని , ప్రస్తుతం మన రాష్ట్రానికి ఎంతో అవసరమని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి లో లక్షలాది మంది జనాలతో యువగళం ముగింపు సభ జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన పొత్తు వ్యక్తి గత ప్రయోజనాల కోసంకాదని, అయిదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకోసమన్నారు. వైఎస్సార్ అబద్ధాలుస్థంబాలపై నిర్మితమైం ≫7


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న లోకేష్ 7లో

## తాడేపల్లి ప్యాలెస్ గోడలు బద్దలు కొడతాం: లోకేష్

# 26 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'


బుధవారం జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులతో సిఎం జగన్, మంత్రి రోజా

## ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు: సిఎం జగన్

## ముందస్తు ఆరోగ్య రక్షక చర్యల్లో భాగంగా క్రీడలను ప్రమోట్ చేస్తున్నాం

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** క్షేత్రస్థాయి నుంచి యువతలో నిభిడికృతమైన క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్‌గా ఇది నిలుస్తోందన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై క్యాంపు కార్యాలయంలో సిఎం వైయస్ జగన్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులతో, ఇతర ప్రముఖులు, అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మన యువతకు అత్యుత్తమ అవకాశంగా ఈ కార్యక్రమం ఉంటుంది. రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు నిర్వహించబడుతున్నాయన్నారు. మనయువత జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో అత్యుత్తమ క్రీడా కారులుగా మారాలన్నారు. మన దేశపు తదుపరి క్రీడా చాంఫియన్‌లుగా మన యువత మారాలన్నారు. ఇందుకు ఆడుదాం, ఆంధ్రా కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గ్రామ, మండల, నియోజకవర్గం. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఇవి ఉంటాయి, యోగా, టెన్నికాయిట్, మారథాన్ వంటి వాటిని కుడా స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తుంది. డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకు మొత్తం 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు, 680 మండలాల్లో 1,42 లక్షల మ్యాచ్‌లు, 175నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్థాయిలో 26 చోట్ల 312, చివరిగా రాష్ట్ర స్థాయిలో 250, మొత్తంగా అన్ని స్థాయిల్లో 2.99లక్షల మ్యాచ్‌లు నిర్వహించనుంది.

ఈ కార్యక్రమాన్ని డిసెంబరు 26నుంచి ప్రారంభిస్తున్నామన్నారు. ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది. మనం రాష్ట్రంలో ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలుగా మనం వీటిని చేస్తున్నామన్నారు. మంచి ఆరోగ్యం ఉండాలంటే వ్యాయామం అవసరమన్నారు. ఇది పిల్లలనుంచి పెద్దలకు ఉండాలన్నారు. అందుకు ఆటలు సహకరిస్తాయన్నారు. మనం ఈ కార్యక్రమ ద్వారా గ్రామస్థాయిలో వ్యాయమం, క్రీడలను ప్రమోట్ చేయగలమన్నారు, క్రీడలు మనిషికి మధ్య మానవీయ సంబంధాలను వృద్ధి చేయడంతో పాటు, మనం రాష్ట్రానికి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తాయన్నారు.

మన క్రీడాకారులు బాడ్మింటిన్, హాకీ, అర్చరీ, క్రికెట్, కబడ్డీ. చెస్‌లతో సహా అనేక క్రీడాంశాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును పొందారన్నారు. వాళ్ళు ఆయా దేశాల్లో పోటీల్లో పాల్గొని పథకాలు సాధిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు తయారు కావాలని, దేశంలోనే మన రాష్ట్రానికి మంచి గుర్తింపు రావాలన్నది తన తలంపుఅన్నారు. ఈ క్రీడలకు సంబం ≫7




## 23న వైకుంఠ ఏకాదశికి

# భారీ ఏర్పాట్లు

## విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనం

**తిరుమల, డిసెంబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మోక్ష మార్గం వైకుంఠద్వారం 23వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచుకోనుంది. ధనుర్మాసంలో ఎంతో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి (23వతేదీ శనివారం), ద్వాదశి 24వతేదీ ఆదివారం కావడంతో లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లుచేపట్టింది. వైకుంఠద్వారం తెరచి ఉంచే 23వతేదీ నుండి జనవరి 1వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. దర్శన టిక్కెట్, టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ఇప్పటికే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 2.25లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. సామాన్యభక్తులకు ఆఫ్‌లైన్‌లో తిరుపతి లోని 9చోట్ల 90 కౌంటర్లలో ≫7

## వ్యవసాయం, అనుబంధ రంగాలలో

# క్వాలిటీ కౌన్సిల్‌తో ఒప్పందం

## - వ్యవసాయ మంత్రి గోవర్ధన్ రెడ్డి

**విజయవాడ, డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయం అనుబంధ రంగాలలో సహకారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడినడ అన్నారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గున్వత్తా సంకల్ప్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్న్ రెడ్డి మాట్లాడుతూ క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియాలో చేతులు కలపడం ఎంతో సంతోషంగా ఉందని, దీని ద్వారా వ్యవసాయం అనుబంధ రంగాలలో నాణ్యమైన ఉత్పత్తులు సాధించడానికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండాయా నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్ రైతులకు వ్యవసాయ అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతులతో సహా వ్యవసాయ దాని అనుబంధ రంగాలతో సంబంధమున్న భాగస్వాములందరకూ క్షేత్రస్థాయిలో నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అనేక వినూత్నమైన పథకాలను అమలు చేయుట ద్వారా ప్రతి రైతునూ ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నవరత్నాలు కార్యక్రమం క్రింద పేదలు ఆపదలోఉన్న వారికి సహాయం చేయడానికి అనేక పథకాలు అమలు చేయుటతో పాటు వ్యవసాయరంగంలో మంచి వ్యవసాయ పద్ధతులు రైతులు అభ్యసించడానికి తద్వారా వారి ఆదాయ స్థాయిలు మెరుగు పరచడానికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తున్నదని మంత్రి అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు సరఫరా అందిస్తున్నామని, వైఎస్ఆర్ రైతు భరోసా / పిఎం కిసాన్ పథకం క్రింద కౌలు రైతులతో సహా రైతులందరికీ సంవత్సరానికి రూ.13,500/-లు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని మంత్రి అన్నారు. ఉచిత పంటల భీమా పథకం వడ్డీలేని పంట రుణాలను అందిసునతన్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయరంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించారని, దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ అనుబంద రంగాలలో సేవా / పంపిణీ వ్యవస్థలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఏర్పాటుచేసిన 10,778 రైతుభరోసా కేంద్రాలద్వారా ప్రతి గ్రామం లోనూ రైతులకు ప్రభుత్వపరంగా అన్ని సేవలు అందిస్తున్నామన్నారు. ≫9


బుధవారం జాతీయ రహదారిపై రైతులు నిరసన చేస్తున్న దృశ్యం

# రైతుల మహాధర్నా

## మిడుతూరు వద్ద జాతీయ రహదారి దిగ్బంధం

**అనంతపురం, డిసెంబరు 20 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్ద వడుగూరు మండల పరిధిలోని మిడుతూరు వద్ద జాతీయ రహదారిని బుధవారం టిడిపి నేతలు జెసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్చి రైతులకు సాగును ఇచ్చి ఆదుకోవాలని, పంట నష్టపోయిన వారికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు జాతీయ రహదారిపై నిరసన చేయడంతో రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు స్తంభించి పోయాయి. పెద్దవడుగూరు మండలంలో దెబ్బతింటున్న మిర్చి పొలాలకు నీళ్ల ఇవ్వాలని, సాగునీరు ఇవ్వకపోతే ఆత్మహత్యలే శరణ్యమని టిడిపి నేతలు ఆదోళన చేశారు. తాడిపత్రి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ జేసి అస్మిత్‌రెడ్డి ≫7

## అధిష్టానం నిర్ణయాలతో

# వైఎస్సార్సీలో అలుకలు

## పిలుపును ఖాతరు చేయని వసంత కృష్ణ ప్రసాద్

## అభ్యర్థుల మార్పు ప్రచారంతో తీవ్ర అసంతృప్తిలో నందిగామ, జగ్గయ్యపేట కార్యకర్తలు

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ పార్టీ ఎన్నికలకు సన్నద్ధమవుతూ తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు పార్టీలో తీవ్ర వివాదానికి దారితీస్తున్నాయి, ఈ క్రమంలోనే మైలవరం శాసనసభ్యుడు, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు కుమారుడు వసంత కృష్ణప్రసాద్‌ను అధిష్టానం ఇప్పటికి మూడు రోజులుగా సిఎంవో కార్యాలయానికి రావాలని కబుర్లు పంపించింది. వసంతను జగ్గయ్యపేట నియోజకవర్గానికి పంపిస్తారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుంది. ఈ క్రమంలో ఆయనను రమ్మని పిలిచినట్లు కథనాలు వెలుగులోకి వచ్చాయి. కొంత కాలం నుంచి మంత్రి జోగి రమేష్ ఈ నియోజకవర్గంలో తమ బంధు వర్గాన్నించి ఒకరికి పోటీకి నిలుపుతారనే ప్రచారం జరుగుతుంది. దీనికి తగినట్లుగానే జోగి వర్గీయులకు పచ్చగడ్డి వేస్తే మండే పరిస్థితి ఉంది. దాంతో నియోజక వర్గ రాజకీయాలకు దూరంగా వసంత జరిగారు. హైదారాబాద్‌కు వెళ్ళిపోయారు. దాంతో సిఎం జగన్ వసంతనుపిలిపించి నచ్చ చెప్పిన మీదట తిరిగి ఆయన క్రియాశీలక మయ్యారు. నిజానికి మైలవరానికి టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు రెండు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. ఒక రకంగా టిడిపికి ఇది మంచిపట్టు ఉన్న నియోజక వర్గం. 1999లో వసంత కృష్ణ ప్రసాద్ నందిగామ నియోజకవర్గంలో దేవినేని రమణ మరణానంతర సానుభూతి పవనాలు బలీయంగా వీస్తున్నప్పటికి కాంగ్రెస్ అభ్యర్థిగా దేవినేని ఉమాపై పోటీ చేసి ఒడిపోయారు. అక్కడ నుంచి ఆయన దేవినేని ఉమాపై గెలుపు కోసం అదును చూస్తూ వచ్చారు. ఆ క్రమంలో నందిగామ 2009 నాటికి రిజర్వుడు కావడంతో అసెంబ్లీ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. 2014 నాటికి కొంత కాలం తరువాత క్రమంలో టిడిపిలో ఉన్నా ఆ పార్టీలో ఇమడలేక పోయారు. దేవినేని ఉమా కారణంగానే ఆ పార్టీ నుంచి బయటకు వచ్చినట్లు ప్రచారం జరిగింది.

ఈ క్రమంలో వసంత కృష్ణప్రసాద్ మైలవరం నియోజకవర్గంలో తనకు ఉన్న అపార బంధుత్వాలు, ఆయన నాయనమ్మ మైలవరం నియోజక వర్గ పరిధిలోని ఆమె కావడాన్ని కృష్ణప్రసాద్ పరిగణనలోకి తీసుకుని, అక్కడ నుంచి దేవినేని ఉమాపై వైకాంగ్రెస్ తరపున పోటీ చేస్తానని ప్రకటించారు. ఎన్నికలకు మూడేళ్లకు ముందే నందిగామ(అయితవరం)నుంచి వెళ్లి మైలవరంలో మకాం చేసారు. ఉమా, వసంత ఒకే సామాజిక వర్గాని చెందిన వారు కావడంతో ఆ సామాజిక వర్గం ఉమకే అండగా నిలుస్తుందని అందరు భావించారు. అయితే ఆ సామా ≫9

వార్త

గ్రంథాలను పఠించడం కంటే
మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.

-రోష్ షోకాల్డ్

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవజాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మారాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతో సహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారితీస్తున్నది, దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు పదేపదే చెబుతున్నారు. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా విషయంలో ఉక్కుపాదం మోపాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ అందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. అలాగే ఈరక్కసిని పారద్రోలేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఉందని కూడా ఆయన ఈ సందర్భంగా వక్కాణించారు. ఆయనే కాదు అంతకుముందు ఉన్న బిఆర్ఎస్ నేతలు ఈ విషయంలో ఎన్నో హెచ్చరికలు చేశారు అయినా ఆశించిన లక్ష్యాలను సాధించలేకపోయారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అలాగని పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. దాడులు చేస్తున్నారు. కోట్లాది రూపాయల మాదకద్రవ్యాలను పట్టుకుంటున్నారు. మొన్న ఆ మధ్య చెన్నైలో ఏకంగా 160 కోట్ల రూపాయల విలువైన మత్తుమందులు పట్టుబడ్డాయి. అంతకుముందు గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో 21వేల కోట్ల రూపాయల విలువైన హెరాయిన్ పట్టుబడింది. నిన్న, మొన్న హైదరాబాద్‌లో కూడా అంతో ఇంతో ఈ మాదకద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఈరోజు, ఆరోజు అనికాదు. దేశవ్యాప్తంగా చూస్తే ప్రతి రోజూ వేలాది కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నాయి. మత్తుపదార్థాలకు భారత్ అతి పెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటియాభై ఎనిమిది లక్షల మంది మైనర్లు మత్తుపదార్థాలకు అలవాటు పడినట్లు గత యేడాది కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సర్వేలు నిర్వహించినట్లు పదహారు కోట్ల మంది వరకు మద్యానికి అలవాటుపడ్డారని, మూడుకోట్ల పదిలక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండు కోట్ల అరవైలక్షల మంది డ్రగ్స్‌కు అలవాటుపడినట్లు ఆ నివేదిక స్పష్టం చేసింది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంవైపు నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, మరికొన్ని వ్యాయామశాలలు, ఇంకొన్ని రెస్టారెంట్లు, పబ్‌లు మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగర శివారులోని పారిశ్రామిక వాడలదాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. దేశంలో సరఫరా, వినియోగం అవుతున్న మత్తుమందుల్లో ఐదోవంతు కూడా పట్టుబడడం లేదు. పట్టుబడిన కేసుల్లో తొంభైశాతానికిపైగా న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. అందుకే పట్టుబడి జైలుకు వెళ్లివచ్చినవారు సైతం మళ్లీ అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. పోలీసులన్నా, నార్కోటిక్ విభాగం అధికారులన్నా ఈ మత్తుమందు వ్యాపారుల్లో భయభక్తులు లేవు. తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల ముందు రుజువు చేసి నిందితులకు శిక్షలు వేయించడంలో అధికారగణం విఫలమవుతున్నది. దర్యాప్తు లోపాల కారణంగా నిందితులు శిక్షల నుంచి తప్పించుకుంటున్నారు. కేసులు నమోదు చేసినప్పుడు ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తుల్లోనూ న్యాయస్థానం ముందురుజువు చేయడంలో ఉండడంలేదనే వాదనను తోసిపుచ్చలేం. డ్రగ్స్‌కు సంబంధించిన కేసుల్లో నిందితులకుశిక్షపడాలంటే ఛార్జిషీట్ పకడ్బందీగా ఉండాలి. న్యాయస్థానాల ఎదుట నిరూపించదగిన సాక్ష్యాలను సేకరించాలి. అందులో విఫలమవుతున్నారనేది రికార్డులే వెల్లడిస్తున్నాయి. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నోదేశాలు పకడ్బందీ వ్యూహాలతో, పదునైన చట్టాలతో అడుగులు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, ఇరాన్, థాయిలాండ్, సౌదీ అరేబియా, కాంబోడియా, ఉత్తరకొరియా, కొలంబియా తదితర దేశాలు మత్తుమందు నేరాల్లో మరణశిక్ష విధిస్తున్నాయి. ఫిలిప్పీన్స్‌లో అయితే ఆ పాలకులు మరోఅడుగు ముందుకు వేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధానికి వేలాది కోట్లడాలర్లు వెచ్చిస్తున్నది. ఇలా ఎన్నో దేశాలు రకరకాల వ్యూహాలతో ఈమత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మన దేశంలో ఏదో నామమాత్రపు కేసులు, హెచ్చరికలతో చేతులు దులుపుకుంటున్నారు. ఉన్నచట్టాలను కూడా సమర్థవంతంగా అమలు చేయలేకపోతున్నారు. ఫలితంగా మత్తు వ్యాపారం అంతకంతకు పెరిగిపోతున్నది. యువతభవితను దెబ్బతీస్తున్న మాదక ద్రవ్యాల సవాల్‌ను రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన తరుణమిది. ఈ బాధ్యత ప్రభుత్వంపైనే వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు త్రికరణశుద్ధిగా ఈ యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.

గతాన్ని సమీక్షించుకొననివాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.



పింటో

మనిషి మనసులో మెరుస్తున్న లక్షణాలు అనేకం ఉన్నాయి. వాటిలో విచక్షణకన్నా ఉపయోగకరమైంది మరొకటి లేదు.



ఎడిసన్

## ప్రజావాక్కు



### భద్రతా వైఫల్యం బాధ్యతారాహిత్యం

**ఒకేసారి** 78మంది ఎంపిల సస్పెన్షన్ వేటుతో పార్లమెంటు చరిత్ర సృష్టించింది. ఇంతవరకూ 1989లో63 మంది సస్పెండ్ కావడం రికార్డు. ఇప్పుడు ఈ78 మందితో కలిసి ఈ శీతాకాల సమావేశాల్లో 92 మంది సస్పెండ్ అయినట్టు. ఈసంఖ్య 2014 నుండి ఈ సమావేశాల ముందు వరకూ సస్పెండ్ అయిన సభ్యుల సంఖ్యకు దాదాపు సమానం. వారి సంఖ్య 94. వెరసి పార్లమెంట్ ఒక కొత్త సంప్రదాయానికి తెరతీసింది. సభకు ఆటంకం కలిగించే వారిని, సస్పెండ్ చేయక తప్పని పరిస్థితుల్ని కల్పించే వారిపై ఈ బహిష్కరణ వేటు వేయక తప్పదు. అయితే అది ఆఖరు ప్రయత్నం కావాలి. మిగతా అన్ని దారులూ అంటే చర్చించడం, ఒక అడుగు వెనక్కి తగ్గడం ద్వారా ఒప్పించడం లాంటి ప్రయత్నాలు జరగాలి. ఎలాగైనా పార్లమెంట్ చర్చలు కొనసాగించడం ప్రాధమ్యం కావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ప్రశ్నించేహక్కు ఉండాలి

**ఓటుహక్కు** వినియోగించుకుని కోరుకున్నప్రభుత్వాన్ని ఏర్పరుచుకున్న ప్రజల కోర్కెలుతీర్చని ప్రభుత్వాలే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఏవర్గమైనా తమ హక్కులకు, తమ ఉనికికి భంగం కలుగుతున్నప్పుడు దానికోసంపోరాడడం, ఉద్యమాలు చేయడం సహజమే. సహేతుకమే. అలాచేయకపోయి ఉంటే నేటికివిదేశీ పాలనలో వారి దాస్యశృంఖలాలలోనే మగ్గుతుండేవాళ్లం. స్వాతంత్య్ర సమరయోధులెందరో అహింసాయుత పోరాటాలతో అనుకున్నది సాధిం చబట్టే నేడు స్వాతంత్య్రవాయువులుపీల్చగలుగుతున్నారు. ప్రశ్నలకుసమాధానం దొరకని రోజున అదే పోరాటంగా మారుతుంది.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### బస్సుఛార్జీలపై పునరాలోచించాలి

**తెలంగాణ** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 9 డిసెంబరు 2023వ తేదీ నుండి కల్పించడం జరిగింది. దీనివల్ల మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డుచూపించి రాష్ట్రంలోని ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచిత ప్రయాణం చేయవచ్చు. గతంలో ఆర్టీసీ సంస్థ నష్టాలలోఉంది. ఆర్టీసీ సంస్థను ఆర్థికంగా కాపాడుకోవడానికి బస్సుఛార్జీలను తగ్గించడంవలన కానీ 50శాతం టికెట్ తీసుకుంటేసంస్థకు కొంత ఆర్థికభారం తగ్గుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### సౌకర్యాలు కల్పించాలి

**ఎదుటివ్యక్తిని** కూర్చోమని చెప్పడం మన భారతదేశ సంప్రదాయం. ఇది మన సంస్కృతిలో ఒక భాగం. ప్రజలు తమ పనులకోసం, వారికున్న సమస్యల పరిష్కారాల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు అక్కడవారు కూర్చోవడానికితగిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజలు వారి పనులకోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లినప్పుడు ఒక్కోసారి సంబంధిత అధికారులు సమయానికి ఉండకపోవచ్చు. లేదా వేరే అత్యవసర పనుల్లో నిమగ్నమై ఉండొచ్చు. అలాంటి సమయాల్లో వచ్చినవారు అక్కడే వేచి చూడాల్సి ఉంటుంది. అయితే వచ్చినవారు కూర్చోవడానికి సరైన సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రకమైన సమస్యలు కొన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో దర్శనమిస్తున్నాయి. కావునా అన్ని ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రజలు వచ్చినప్పుడు వారు కూర్చోవడానికి సరైన సౌకర్యం కల్పించాలి.

-కె.శ్రావణ్, హైదరాబాద్

### వాతావరణంలో మార్పులు

**అదేమి** కాలధర్మమో గాని ప్రతికూల పరిస్థితులో గాని ఇదివరకటి చలికాలాలు మనల్ని గజగజ వణికించేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చలికాలాలు మనుషులను గజగజగ వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరుచెమటలు పట్టిస్తున్నాయి. ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలి తీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది. ఒకవిధంగా చెప్పాలంటే ఇలాంటిప్రతికూల వాతావరణ గందరగోళ పరిస్థితులు ఏర్పడటానికి గలప్రధాన కారణాలను గురించి విశ్లేషిస్తే జనాభా పెరుగుదల, పారిశ్రామిక విప్లవ ఫలితంగా అడవుల నరికివేత, వ్యవసాయం సహా రకరకాల అవసరాల కోసం పశుపోషణ పెరుగుదల, మోటారు వాహనాల ఉత్పత్తి వినియోగం పెరగడం, పెట్రో ఉత్పత్తుల పెరుగుదల.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల

### గోహింస మహాపాపం

**గోమాత** దైవస్వరూపం. పెద్దలు గోసంరక్షణ చేస్తూ ఉదయాన్నే గోవును చూసి తృప్తిపడుతుంటారు. భూమాతలాగా ఆవు కూడా ఎంతో శాంతమైనది. మనం దాన్ని కొట్టి సాధించినా పాలు ఇవ్వడంమానదు. పశువులన్నింటిలో ఆవులు అమాయక ప్రాణులు. కల్మషం మచ్చుకైనా లేని జీవులు. పాలు మాత్రమే కాదు గోమయం కూడా మనకెంతో ఉపయోగమైనది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కొత్త తరానికి అవకాశం బిజెపికి బలం

**బిజెపి ఈ మూడు రాష్ట్రాలలో గెలిచి కేంద్రంలో మరొకసారి అధికారంలోకి రావడానికి తన అవకాశాలను సజీవంగా ఉంచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో తెలంగాణలో గెలవు కాంగ్రెస్‌కి ఓదార్పు విజయం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్‌లో గెలువు బిజెపిబలాన్ని పెంచే విజయం. 2024 లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమి లలో ఎవరు పైచేయి సాధిస్తార నేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో మరొకసారి విజయం సాధించడానికి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఆ పార్టీ సాధించిన విజయం ఆ పార్టీ బలాన్ని పెంచుతుంది అనటంలో సందేహం లేదు.**



డాక్టర్ తిరునాహరి శేషు

రెండువేల పధ్నాలుగు మోడీ నేతృత్వంలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో బలైమన పార్టీగా ఎదిగింది. దేశంలో ఉన్న 28రాష్ట్రాలలో 12 రాష్ట్రాలలో అధికారంతోపాటు మరొక నాలుగు రాష్ట్రాలలో సంకీర్ణ భాగస్వామ్య పార్టీగా అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడానికి రాజకీయ వ్యూహాలలో భాగంగా కొత్తతరానికి అవకాశం ఇస్తూ మూడు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులను ఎంపిక చేసినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణతోసహా ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికలలో కీలక రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో గెలిచిన భారతీయ జనతా పార్టీ ఆ రాష్ట్రాలలో బిజెపి ముఖ్యమంత్రుల ఎంపికలో అనుసరించిన రాజకీయ వ్యూహంతో బిజెపి దేశవ్యాప్తంగా తన బలాన్నిపెంచుకునే ఎత్తుగడ వేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో గెలిచిన భారతీయజనతా పార్టీ రాబోయే లోక్‌సభ ఎన్నికలే లక్ష్యంగా సోషల్ ఇంజినీరింగ్‌తో కొత్తతరానికి అవకాశాలు కల్పిస్తూ ముఖ్యమంత్రులుగా ఎంపిక చేసినట్లు కనిపిస్తుంది. ముఖ్యమంత్రుల ఎంపికలో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క ఎత్తుగడ వేసినట్లుగా కనిపిస్తుంది. 2018లో ఈ మూడు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ జయకేతనం ఎగరవేసింది. కానీ నాలుగు నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఈ మూడు రాష్ట్రాలలో కాంగ్రెస్ దారుణమైన పరాజయాన్ని మూటగట్టుకున్న నేపథ్యంలో బిజెపికి కూడా ఆ పరిస్థితులు పునరావృతం కాకూడదని ముఖ్యమంత్రుల ఎంపికలోజాగ్రత్త పడిందనే చెప్పాలి. ఈ మూడు రాష్ట్రాలలో 66 లోక్‌సభ స్థానాలు ఉంటే 17వ లోక్‌సభలో బిజెపి ఏకంగా 62 లోక్ సభ స్థానాలలో విజయం సాధించింది. మళ్లీ 18వ లోక్ సభకి జరిగే ఎన్నికలలో కూడా ఆస్థాయి విజయాన్ని నమోదు చేయాలనే ఉద్దేశ్యంతోనే భారతీయ జనతాపార్టీ ముఖ్యమంత్రుల ఎంపికలో అనేక కోణాలను పరిశీలించినట్లుగా కనిపిస్తుంది. ముఖ్యమంత్రి ఎంపికలో కులం వర్గం, ప్రాంతం విద్యార్హతలు ఇమేజ్, ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు లాంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకొని బిజెపి చేసిన ఎంపిక ఆయారాష్ట్రాలలో బిజెపిని మరింత బలోపేతం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2018లో ఈ మూడు రాష్ట్రాలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రుల ఎంపికలో ముఖ్యంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో జ్యోతిరాదిత్య సిందియా, సచిన్ పైలెట్లను ముఖ్యమంత్రులుగా ఎంపిక చేయకపోవడం వలన అటు లోక్‌సభ ఎన్నికలలోను, ఇప్పుడు జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ దారుణమైన ఓటమిపాలైన విషయాన్ని గ్రహించిన బిజెపి తన ముఖ్యమంత్రుల ఎంపికలో జాగ్రత్తపడిందనే చెప్పాలి. ఐదు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన శివరాజ్ చౌహాన్‌ని మూడు పర్యాయాలు ముఖ్యమంత్రులుగా పనిచేసిన వసుంధర రాజె సిందియా, రమణసింగ్‌లను కాదని వారి స్థానంలో మోహన్ యాదవ్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్‌లాల్ శర్మ గిరిజన నాయకుడైన విష్ణుదేవ్ సాయి లాంటి కొత్తతరం నేతలను ముఖ్యమంత్రులుగా ఎంపిక చేసి బిజెపి ఒక ప్రయోగం చేసిందనే చెప్పాలి. ఈ ప్రయోగం రాబోయే లోక్‌సభ ఎన్నికలలో పార్టీ గెలుపుకి సహకరిస్తుందని బిజెపి బలంగా విశ్వసిస్తుంది.




మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎంపికలో బిజెపి లోక్‌సభ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సామాజిక సమీకరణాలకు పెద్దపీటవేస్తూ ముఖ్యమంత్రులను ఎంపిక చేసినట్లుగా కనిపిస్తుంది. మధ్యప్రదేశ్ లాంటి ఒక బలమైన రాష్ట్రంలో లాడ్లీ బెహన్ లాంటి పథకాలతో ప్రజలలో మంచి ప్రతిష్ట కలిగిన శివరాజ్ సింగ్ చౌహన్ లాంటి నాయకుడిని కూడా పక్కకు తప్పించి యూపి, బీహార్ లాంటి రాష్ట్రాలలోని బలమైన యాదవ సామాజికవర్గాన్ని తమవైపునకు తిప్పుకోవటం అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవులను కట్టడి చేసే వ్యూహంలో భాగంగా ఓబిసి వర్గానికి చెందిన మోహన్ యాదవ్‌ని మధ్యప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా ఎంపిక చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో కూడా మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన రమణసింగ్‌ని కాదని 26 గిరిజన ప్రాబల్యం కల శాసనసభ నియోజకవర్గాల్లో 22 నియోజకవర్గాల్లో బిజెపిని గెలిపించిన నేపథ్యంలో గోండు గిరిజన నాయకుడైన విష్ణుదేవ్ సాయి ఎంపిక, బలమైన రాజపుత్ర వర్గానికి చెందిన మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వసుంధర రాజె సిందియాని కాదని బ్రాహ్మణ వర్గానికి చెందిన భజన్‌లాల్ శర్మని ఎంపిక చేయడంతో సోషల్ ఇంజినీరింగ్‌కి బిజెపి ఎంత ప్రాధాన్యత ఇచ్చిందో అర్థమవుతుంది. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉపముఖ్యమంత్రుల ఎంపికలో సామాజిక సమీకరణాలకి పెద్దపీట వేసి ఉత్తరభారతదేశంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలలో సానుకూలమైన ఫలితాలు సాధించాలని బిజెపి భావిస్తుంది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ ఎంపిక మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలోని 149లోక్‌సభ నియోజకవర్గాలపై ప్రభావం చూపుతుందని బిజెపి భావిస్తుంది. 2019లోక్‌సభ ఎన్నికలలో ఈరాష్ట్రాల నుండి బిజెపి గెలిచినా 107 లోక్‌సభ స్థానాలలో తన బలాన్ని నిలుపుకోవాలని బిజెపి వ్యూహంగా కనిపిస్తుంది. ఉత్తరప్రదేశ్‌తోసహా అనేక రాష్ట్రాలలో బిజెపి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములా ఆ పార్టీకి అనేక విజయాలను సాధించి పెట్టింది. కానీ బిజెపి సోషల్ ఇంజినీరింగ్ ఫార్ములా తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో విఫల ప్రయోగంగా మిగిలిపోయింది. బిసి సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తామనే హామీ బిసి సామాజిక వర్గాలకు ఎక్కువ శాసనసభ స్థానాల కేటాయింపు ఎస్సీ వర్గీకరణ గిరిజన విశ్వవిద్యాలయం సమ్మక్క, సారలక్క పండగని జాతీయ పండుగగా గుర్తింపుని ఇస్తామనే హామీ బిజెపికి ఓట్లను విజయాన్ని సాధించి పెట్టలేకపోయినాయి. బిసి, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుండి ఆపార్టీకి వచ్చిన ఓట్లశాతం చాలా తక్కువగా ఉండటం వలన బిజెపి ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటకలో అధికారం కోల్పోవడం తెలంగాణలో ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవడం భారతీయ జనతాపార్టీని కలవరపెడుతుంది. దక్షిణాది రాజకీయాలను అర్థంచేసుకోవడంలో బిజెపి అధినాయకత్వం సక్సెస్ కాలేదనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. దక్షిణ భారతంలోని ఐదు రాష్ట్రాలలో ఉన్న 129 లోక్‌సభ స్థానాలలో ప్రస్తుతం ఉన్న 29లోక్‌సభ స్థానాలను నిలబెట్టుకోవడంతోపాటు అదనంగా మరిన్నిస్థానాలను గెలుచుకోవాలనే బిజెపి ఆశలు నెరవేరే అవకాశాలు కనిపించడంలేదు. బిజెపి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో గెలుపు ఆపార్టీ కేంద్రంలో హ్యాట్రిక్ విజయం సాధిస్తుందనే అభిప్రా యానికి బలం చేకూర్చుతుంది. కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో అధికారాన్ని కోల్పోవడం, మధ్యప్రదేశ్‌లో ఆశలు గల్లంతవటం ఆ పార్టీపైనే కాదు కాంగ్రెస్ పార్టీ ఈ మూడు రాష్ట్రాల ఎన్నికలలో వ్యవహరించిన తీరుతో ఇండియా భాగస్వామ్య పక్షాలలో కూడా అసంతృప్తికి కారణమైంది. ఇప్పటికే సమాజ్‌వాది పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నితీష్‌కుమార్ కూడా కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలితో అసంతృప్తిగాఉన్నారు. మరొకవైపు బిజెపి ఈ మూడు రాష్ట్రాలలో గెలిచి కేంద్రంలో మరొకసారి అధికారంలోకి రావడానికి తన అవకాశాలను సజీవంగా ఉంచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో తెలంగాణలో గెలపు కాంగ్రెస్‌కి ఓదార్పు విజయం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో గెలుపు బిజెపిబలాన్ని పెంచే విజయం. 2024 లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమి ఎన్డీయే కూటమిలలో ఎవరు పైచేయి సాధిస్తార నేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. భారతీయ జనతాపార్టీ కేంద్రంలో మరొకసారి విజయం సాధించడానికి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ఆ పార్టీ సాధించిన విజయం ఆ పార్టీ బలాన్ని పెంచుతుంది అనటంలో సందేహం లేదు. •

# తెలంగాణ ప్రభుత్వానికి కొత్త పథకం తెచ్చిన తంటా!

శిరందాసు నాగార్జున

తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఓ కొత్త పథకం పెద్ద తంటా తెచ్చిపెట్టింది. ప్రభుత్వ పథకాల వల్ల ఎక్కువ మంది లబ్ధిపొందుతారు. సాధారణంగా ఆ పథకం పరిధిలోకి రానివారు కొందరు ఈర్ష్యపడుతుంటారు. అంతేకానీ ఎవరూ నష్టపోరు. అయితే ఈ పథకం ఒక వర్గానికి తీవ్ర నష్టం కలిగించింది. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో భాగంగా 'మహాలక్ష్మి' పథకం ప్రకటించింది. ఇందులో తెలంగాణ మహాలక్ష్మి ఆర్థిక సహాయం పథకం, తెలంగాణ మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం, తెలంగాణ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం మూడు ఉన్నాయి. అందులో మొదటగా 'ఉచిత బస్సు ప్రయాణ పథకం'ని ఈ నెల 9న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మహిళలు అత్యంత ఆనందం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఈ పథకం ద్వారా బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్స్ అందరూ తెలంగాణ అంతటా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ పథకాన్ని 7,290 బస్సులకు వర్తింపచేస్తున్నారు. దీనికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఎక్కువ మంది బస్సులు మాత్రమే ఎక్కుతున్నారు. మెట్రో రైళ్లు, ఆటోలు ఎక్కేవారు బాగా తగ్గిపోయారు. దీంతో బస్సులన్నీ మహిళలతో కిక్కిరిసిపోతున్నాయి. ఉచిత బస్సు ప్రయాణం గురించి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ప్రతిరోజూ టిఎస్ఆర్‌టిసి బస్సుల్లో ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నారని చెప్పారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సుల ఆక్యుపెన్సీ పెరుగుతుందన్నారు. ఈ పథకం వల్ల మహిళా ప్రయాణికుల సంఖ్య యేడాదికి 40శాతం నుంచి 55 శాతానికి పెరుగుతుందని అంచనా. ఇంతవరకు బాగానే ఉంది. మహిళలందరూ ఎక్కడం వల్ల ఆటోలు ఎక్కే మహిళలు లేరు. రాష్ట్రంఅంతటా





ఇదే సమస్య. ఈ పథకం వల్ల తాము ఉపాధి పోయి వీధినపడుతున్నామని ఆటోడ్రైవర్లు ఆందోళనకు దిగారు. మహిళలందరూ ఆర్టీసీ బస్సులు ఎక్కితే, ఎన్నో ఏళ్లగా ఆటోలనే నమ్ముకున్న తాము బతికేదెలా అని వారు ప్రశ్నిస్తున్నారు. తాము కుటుంబాలతోసహా రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని వారు వాపోతున్నారు. ఈ పథకం మహిళలకు మంచిదైనా, తమకు కష్టాలు తెచ్చిపెట్టిందని గగ్గోలు పెడుతున్నారు. ఆటో డ్రైవర్లు రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షలకుపైగా ఉంటారని ఒక అంచనా. తమ ఇళ్ల అద్దెలు, పిల్లల చదువులకు ఫీజులు ఎలా కట్టాలని ప్రశ్నిస్తున్నారు. ఇంతకుముందు విద్యార్థుల బలిదానాలు జరిగాయని, ఇప్పుడు ఆటోడ్రైవర్ల బలిదానాలు జరగాలా? అనివారు ప్రశ్నిస్తున్నారు. ఆటో యూనియన్ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించారు. మహాలక్ష్మి పథకం రద్దుపై పునరాలోచన చేయాలి. లేకపోతే డ్రైవర్లపై ఉన్న అన్ని రకాల ట్యాక్స్‌లను రద్దు చేసి, తమకు ప్రతినెలా రూ.20వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఆటో రిక్షా కోసం రోజుకు రూ.400 అద్దె చెల్లించాలని, డీజిల్, పెట్రోల్ కోసం మరో రూ.400 ఖర్చు చేస్తున్నామని, ఇప్పుడు తమ సంపాదన పడిపోయిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం వల్ల ఎన్నడూ లేని మరో సమస్య వచ్చి పడింది. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని స్వాగతిస్తున్నామని, అయితే తమను అన్ని రకాలుగా ఆదుకోవాలని, ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు కొన్ని సీట్లు కేటాయించాలని పురుషులు డిమాండ్ చేస్తున్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళలతో బస్సులు నిండిపోతున్నాయి. కర్ణాటకలో మాదిరిగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర డ్రైవర్ల సంఘాల జెఏసీ కన్వీనర్ డిమాండ్ చేశారు. వాహన రంగ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. •

# విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

లకావత్ చిరంజీవి నాయక

విద్యార్థులకు జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది. జీవితంలో విద్యార్థి దశ మరవలేనిది. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలి. ప్రతి ఒక్కరూ నిరంతరం ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటారు. కావున ప్రతి ఒక్కరిని విద్యార్థి లాగే భావించాలి. కానీ నేడు పాఠశాలలో కళాశాలలో, విశ్వవిద్యాలయాల్లో చదివే వారిని విద్యార్థులు అని పిలుస్తు న్నారు. పూర్వకాలంలో బాలలకు ఐదేళ్లు నిండితేనే పాఠశా లలో వేసేవారు. ఇప్పుడు పట్టుమని రెండేళ్లు కూడా నిండ కుండానే బచ్‌పన్, కిండర్, గార్డెన్, ప్లే కాన్సెప్ట్ లాంటి బడు లలో వేస్తున్నారు. ఒకప్పుడు ఐదవ తరతగతి దాటితేనే ఆరవ తరగతి ఇంగ్లీష్ విద్య అందుబాటులోకి వచ్చేది. వారు చిన్న వయసులోనే తల్లిదండ్రుల ప్రేమకు దూరమవుతున్నా రు. బుడిబుడి అడుగులు కూడా వేయలేని వయసులో బడిబాట పట్టి పసివయసులోనే విద్యార్థిగా మారుతున్నా డు. పలక బలపం పట్టి అఆ ఇఈలు దిద్దే చేతులు పెన్ను పేపరు పట్టి ఎబిసిడిలు రాస్తున్నారు. బడిబాట పట్టి విద్యా ర్థులుగా మారుతున్నారు. అమ్మా.. ఆవు అంటూ పలికే నాలుకలు.. ఎఫర్ ఆపిల్.. బి ఫర్ బాల్ అనే దశకు ఎదుగుతున్నారు. పలక, బలపం మాయమై పెన్ను పేపరుతోనే చదువులు మొదలవుతున్నాయి. జర్మనీ నియంత హిట్లర్ సామ్రాజ్యం విస్తరణ కాంక్షతో పొరుగు దేశాల మీద దాడి చేసేవారు జకోస్లొవేకియాలోని ప్రాగ్ నగరంలోని ఉన్న విశ్వవిద్యాలయానికి నాజీ సేవల ప్రవేశాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. దీంతో నాజీలో అక్కడ మరణకాండని సృష్టించి పదిమంది విద్యార్థి నాయకులను పొట్టన పెట్టు కున్నారు. మరో 1,200మంది విద్యార్థులను కాన్సంట్రేషన్ క్యాంపునకు తరలించినారు. ఆ తర్వాత మూడేళ్లకు లండన్ లో సమావేశమైన అంతర్జాతీయ విద్యార్థుల సమైక్యమండలి నాటి వీరోచిత విద్యార్థుల పోరాటానికి, వారి బలిదానానికి గుర్తుగా ఏర్పాటుచేశారు. అప్పటి నుంచి సోవియట్, యూనియన్ దీనిని ప్రతి యేటా ఘనంగా నిర్వహిస్తుంది. విజ్ఞానం కోసం తపించే వారంతా నిజమైన విద్యార్థులని నేడు ప్రపంచమంతా అంగీకరిస్తుంది. విద్యకు వయసుతో సంబంధం లేదు. మన దేశంలో పురాతన శాసనాల గురించి ప్రాచీన గ్రంథాల గురించి చరిత్ర, ఆర్కియాలజీ అంశాలలో కృషి చేసి పేరెన్నిక గన్న చాలా మందికి డిగ్రీలు చేప్పటినప్పటికీ వారు ఆయా అంశాలలో నిష్ణాతులు నిత్యవిద్యార్థులు శ్రమిస్తూనే ఉంటారు. వయోజన విద్య, యువ విద్య, బాలల విద్య, ఇలా విద్యపేరిట అనేక పథకాలు అమలులో ఉన్నాయి. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ప్రతి విద్యార్థికి ఉండవలసి లక్షణాలు. పెద్దలను గౌరవించడం, సమాజం పట్ల అవగాహన కలిగి ఉండడం నేర్చుకోవాలని తపన ఉండాలి.



విద్యతోపాటు సాంస్కృతిక, కళారంగాలలో రాణించాలి. నేడు ట్విట్టర్‌లో ఉంటూ సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. దేశభక్తి సన్నగిల్లింది. విదేశీసంస్కృతి అలవాటయింది. పార్కులు, పబ్బులు అంటూ విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం, తల్లిదండ్రులను దూషించడం పరిపాటిగా మారింది. జల్సాలకు అలవాటు పడి పార్టీలు చేసుకోవడం, మద్యం సేవించడం తినడం, పేకాడడం, బెట్టింగ్ లాంటివి ఎక్కువవుతున్నాయి. నాయకత్వ లక్షణాలు లేకుండా పోతున్నాయి. దేశమంటే మట్టికాదు మనుషులు తోటివారిని ప్రేమగా, ఆప్యాయంగా, గౌరవంగా చూడాలి. ఒక లక్ష్యం ఏర్పరుచుకొని దానిని చేరుకోవడానికి నిరంతరం విద్యార్థులు కృషి చేయాలి. స్వామి వివేకానంద బోధనలను అధ్యయనం చేయాలి. మహనీయుల గాథలను చదవాలి. సేవ చేయడం అలవాటు చేయాలి. ప్రతి సెకను విలువైనదిగా భావించాలి. విజయం సాధించాలి. ఈ దేశ భవిష్యత్తు మీ మీదనే ఉందని గుర్తించాలి. విద్యార్థులు ఒకప్పుడు ఇంజనీరింగ్, మెడిసిన్ విద్యలు చదవాలంటే మహా నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. మారిన కాలానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రొఫెషనల్ విద్యలు అందుబాటులోకి రావడంతో విద్యార్థులు విద్యాభ్యాసంపై ఆసక్తి కనబరుస్తున్నారు. విజ్ఞానం సంపాదించడం, అది కూడా సక్రమ మార్గంలో ఉండడం, కృషి, పట్టుదల, క్రమశిక్షణ మున్నగునవి విద్యార్థికి ఉండాల్సిన లక్షణాలు. పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల అవగాహన విద్యార్థికి అదనపు లక్షణాలు. తాను సమాజానికి ఉపయోగపడతారు. విద్యార్థులు విద్యార్థి దశను వృధా చేయకుండా జీవితానికి పూలబాట వేసుకునేందుకు వినియోగించుకోవాలి. అదే విధంగా అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి. •

# ప్రజాస్వామ్యాన్ని బలి చేయొద్దు



## ఎంపీల సస్పెన్షన్‌పై సోనియాగాంధీ

## చట్టబద్ధమైన డిమాండ్ లేవనెత్తితే వేటు వేస్తున్నారని అభియోగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఊపిరి ఆడకుండా చేస్తోందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ విమర్శించారు. మునుపెన్నడూ పార్లమెంట్ నుంచి ఈ స్థాయిలో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయలేదనిన అన్నారు. అది కూడా సహేతుకమైన, చట్టబద్ధమైన డిమాండ్‌ను లేవనెత్తినందుకు వేటు వేశారని దుయ్యబట్టారు. పార్లమెంటులో సభ్యుల సస్పెన్షన్లను ఉద్దేశించి బుధవారం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటులో సోమవారం రికార్డు స్థాయిలో 78 మంది లోక్‌సభ సభ్యులు సస్పెండ్ కాగా మంగళవారం మరో 49 మందిపై వేటువేసిన విషయం విదితమే. గురువారం నుంచి ఇప్పటి వరకు మొత్తం 141 మంది సస్పెండయ్యారు. డిసెంబరు 13న పార్లమెంటులో జరిగిన అలజడి సంఘటన క్షమించరానిదని సోనియా గాంధీ అన్నారు. దీన్ని ఎవరూ సమర్థించలేరని తెలిపారు. అయితే దీనిపై స్పందించడానికి ప్రధానమంత్రి మోడీకి నాలుగు రోజుల సమయం పట్టిందని విమర్శించారు. అది కూడా ఇంత గంభీరమైన విషయంపై ఆయన తన అభిప్రాయాలను పార్లమెంటు వెలుపల వ్యక్తం చేశారని తెలిపారు. ఇది సభను అపహాస్యం చేయడమేనని విరుచుకుపడ్డారు. దేశ ప్రజల పట్ల ఆయన నిర్లక్ష్యపూరిత వైఖరికి ఇది నిదర్శమని విమర్శించారు. జమ్మూకశ్మీర్‌కు సంబంధించి కొన్ని కీలక బిల్లులకు ఈ పార్లమెంట్ సెషన్‌లో ఆమోదం లభించాయని సోనియా గాంధీ గుర్తుచేశారు. జవహర్‌లాల్ నెహ్రూ వంటి దేశభక్తులను కించపరిచేందుకు కొంత మంది చరిత్రను వక్రీకరించి, చారిత్రక వాస్తవాలను కప్పిపెడుతూ నిరంతర దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి యత్నాల్లో ప్రధానమంత్రి, హోంమంత్రి స్వయంగా ముందుంటున్నారని విరుచుకుపడ్డారు. కానీ తాము ఇలాంటి యత్నాల్లో ప్రధాన మంత్రి, హోంమంత్రి స్వయంగా ముందుంటున్నారని విరుచుకుపడ్డారు. కానీ తాము ఇలాంటి చర్యలకు బెదరబోమని, నిజం చెప్పేందుకు నిరంతర పట్టుదలతో కృషి చేస్తామన్నారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి నిరాశ కలిగించిందని చెప్పేసి ఊరుకోవడం సరికాదన్నారు. ఇప్పటికే పార్టీ పేలవ ప్రదర్శనపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఓ దశ సమీక్ష నిర్వహించారని తెలిపారు. ఓటమికి గత కారణాలేంటో విశ్లేషించారని వెల్లడించారు. తాము అనేక కఠినమైన సవాళ్లను ఎదుర్కొంటున్నామని తెలిపారు. అయినప్పటికీ ఆత్మవిశ్వాసంతో వాటన్నింటినీ అధిగమిస్తూ ముందుకెళ్తామని ధీమా వ్యక్తంచేశారు. దేశంలో 'ఏకపార్టీ పాలన' నెలకొల్పాలని ప్రధాని మోడీ, బిజెపి భావిస్తున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. అందుకే పార్లమెంటు నుంచి ఎంపీలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. పార్లమెంటులో భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి నుంచి ప్రకటన కోరినందుకు 141 మంది సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. మరోవైపు నిందితులు సభలోకి చొరబడడానికి కారణమైన బిజెపి ఎంపీని ఇప్పటి వరకు ప్రశ్నించలేదన్నారు. పటిష్ట భద్రత ఉన్నా, దుండగులు లోపలికి ఎలాప్రవేశించగలిగారని నిలదీశారు.



## లాండ్ ఫర్ జాబ్స్ కేసులో

# లాలూ, తేజస్వికి ఇడి సమన్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో బీహార్ మాజీ సిఎం, ఆర్జేడి చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు, ఆర్జేడీ మంత్రి తేజస్వి యాదవ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఈ నెల 22న తేజస్విని, 27న లాలూను తమ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది.

2004 నుంచి 2009 వరకు యూపిఎ ప్రభుత్వంలో లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో నిబంధనలు ఉల్లంఘించి, ఎలాంటిప్రకటనలు, పబ్లిక్‌నోటీసు లేకుండా అనుకూలమైన వారిని రైల్వేలో నియమించారని దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. ముంబై, జబల్‌పూర్, కోల్‌కతా, జైపూర్ లోని వివిధ రైల్వే జోన్స్‌లో కొంతమంది పాట్నా నివాసితులకు ఉద్యోగాలు ఇచ్చారని పేర్కొన్నాయి. క్విడ్ ప్రోకో కింద ఆ అభ్యర్థులు లాలూ కుటుంబానికి చాలా తక్కువ ధరకు భూమిని అమ్మినట్లు అభియోగాలు మోపాయి.

అయితే ఈ ఆరోపణలను లాలూ కుటుంబం ఖండించింది. కాగా, ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సిబిఐ రెండు నెలల కిందట రెండో చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే లాలూ యాదవ్, ఆయన భార్య, బీహార్ మాజీ సిఎం రబ్రీదేవి, కుమారుడు తేజస్వి ఢిల్లీకోర్టును ఆశ్రయించారు. అక్టోబర్‌లో వారికికోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ మంజూరైన రెండు నెలల తర్వాత లాలూ, తేజస్వికి తాజాగా ఇడి సమన్లు జారీ చేసింది.



## పార్లమెంట్‌లో నిరసన ఘటన.. ఉపరాష్ట్రపతికి మోడీ ఫోన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన నిరసన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎన్నికైనా ప్రజా ప్రతినిధుల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఇతరుల మర్యాదకు భంగం కలిగించేలా ఉండకూడదని హితవు పలికారు. అలాగే ఈ ఘటనపై ప్రధాని మోడీ కూడా తనకు ఫోన్ చేశారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వెల్లడించారు. దానిపై మోడీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని ట్విటర్ వేదికగా తెలియచేశారు. 'పార్లమెంట్ ప్రాంగణంలో చోటు చేసుకున్న నిరసన ఘటనపై ప్రధాని మోడీ నాకు ఫోన్ చేశారు. ఈ పవిత్ర ప్రదేశంలో ఎంపీలు వ్యవహరించిన తీరుపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 20యేళ్లుగా తానుకూడా అలాంటి అవమానాలే ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. కానీ పార్లమెంట్ వేదికగా రాజ్యాంగ పదవిలో ఉన్న వారి విషయంలో ఇలా జరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు.

ఈ ఘటన నా కర్తవ్య నిర్వహణను అడ్డుకోలేదని మోడీకి వెల్లడించాను ఇవన్నీ నా మార్గాన్ని మార్చలేవని, నేను రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశాను అని ధన్‌ఖడ్ ట్వీట్‌లో వెల్లడించారు. పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలనే డిమాండ్‌తో ఉభయసభలు దద్దరిల్లడంతో గురువారం నుంచి ఇప్పటి వరకు మొత్తం 141 మంది సభ్యులు సస్పెండ్ అయ్యారు. దీనిపై విపక్షాలు భగ్గుమన్నాయి. సస్పెన్షన్ల అనంతరం విపక్ష సభ్యులు పార్లమెంటు భవన మెట్లపై కూర్చొని నిరన తెలిపారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను అనుకరిస్తూ తృణమూల్ నేత కల్యాణ్ బెనర్జీ చేసిన హాస్య ప్రదర్శనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విడియో తీశారు. కొందరు నేతలు స్పీకర్‌ను అనుకరించారు. ఈఘటన తనను బాధకు గురి చేసిందని ధన్‌ఖడ్ తప్పుబట్టారు. మరోపక్క టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీపై కేసు నమోదైంది. న్యాయవాది అభిషేక్ గౌతమ్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు.

# ట్రంప్ పోటీలో లేకపోతే..



## కొలరాడో తీర్పుపై వివేక్

**వాషింగ్టన్, డిసెంబరు 20:** రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర ప్రైమరీ ఎన్నికల్లో పోటీ చేయకుండా తనపై అనర్హత వేటు వేస్తూ కొలరాడో సుప్రీంకోర్టు ఇచ్చిన తీరుపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇదంతా అధ్యక్షుడు జో బైడెన్ కుట్రేనని మండిపడ్డారు. మరోవైపు ఈ తీర్పుపై రిపబ్లికన్ నేత, అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న వివేక్ రామస్వామి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ట్రంప్ పోటీలో లేకపోతే, తాను కూడా వైదొలుగుతానని ప్రకటించారు. 2021 నాటి యుఎస్ కేపిటల్ భవనంపై దాడిని ట్రంప్ ప్రేరేపించిన కారణంగా కొలరాడోలో జరిగే రిపబ్లికన్ ప్రైమరీ ఎన్నికల్లో ఆయన పోటీ చేయకుండా ఆ రాష్ట్ర సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం విదితమే. దీనిపై భారత సంతతి నేత వివేక్ రామస్వామి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ట్రంప్‌ను పోటీపడేందుకు అనుమతించకపోతే నేను కూడా కొలరాడో ప్రైమరీ బ్యాలెట్ నుంచి వైదొలుగుతా. అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న ఇతర రిపబ్లికన్ నేతలు రాన్ డిశాంటిస్, క్రిస్ క్రిస్టీ, నిక్కీ హేలీ కూడా ఇదేవిధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నా. లేదంటే ఈ చట్టవిరుద్ధమైన నిర్ణయాన్ని వారు మౌనంగా సమర్థించిన వారవుతారు. ఇలాంటి తీర్పుల కారణంగా దేశం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది' అని రామస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఎన్నికల పోటీ చేయకుండా నన్ను నిలువరించేందుకు జో బైడెన్, ఆయన సమూహం చేస్తున్న ఇలాంటి విపరీత చర్యలు ఏ మాత్రం ఆశ్చర్యం కలిగించలేదు. అధ్యక్ష ఎన్నికల్లో ఎలాగైనా గెలిచేందుకు వారు అమెరికా రాజ్యాంగాన్ని తీవ్రస్థాయిలో ఉల్లంఘిస్తున్నారు.

జో బైడెన్ ప్రజాస్వామ్యానికి ముప్పు. మేం ఘోరంగా ఓడిస్తామని వారికి తెలుసు. అందుకే చట్టసంస్థలను ఆయుధాలుగా చేసుకుని ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకుంటున్నారు' అని ట్రంప్ మండిపడ్డారు. వచ్చే యేడాది మార్చిలో కొలరాడోలో జరిగే రిపబ్లికన్ ప్రైమరీ బ్యాలెట్‌లో ట్రంప్ పోటీచేయకుండా కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. దీంతో అమెరికా అధ్యక్ష పదవిని రెండోసారి చేపట్టాలని కలలుకంటున్న ట్రంప్‌కు ఈ తీర్పు గట్టి షాకిచ్చింది. అయితే దీనిపై తాము అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయనున్నట్లు ట్రంప్ అటార్నీ వెల్లడించింది. తీర్పును సవాల్ చేసేందుకు వచ్చే యేడాది జనవరి 4వ తేదీ వరకు ట్రంప్‌కు అవకాశం ఉంది.

# ఇటలీ ఆలోచనా ధోరణి భారత్ చట్టాలను అర్థం చేసుకోలేదు

## కేంద్ర మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** వలస పాలన నాటి క్రిమినల్ చట్టాల స్థానంలో తీసుకువచ్చిన మూడు బిల్లులు మానవ కోణంలో నేర న్యాయవ్యవస్థలో సమగ్ర మార్పులు తీసుకువస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. పెనాల్టీల విధింపుతో సరిపెట్టకుండా నూతన బిల్లులతో న్యాయం జరుగుతుందని చెప్పారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, సంహిత, భారతీయ సాక్ష్య బిల్లులపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చకు హోం మంత్రి బదులిస్తూ ఈ మూడు ప్రతిపాదిత చట్టాలు ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనాన్ని కలిగి ఉన్నాయని, దేశద్రోహాన్ని నేరంగా పరిగణిస్తూ రాజ్యానికి వ్యతిరేకంగా నేరాలు పేరుతో కొత్త సెక్షన్‌ను ప్రవేశపెడుతున్నాయని షా చెప్పారు. ఈ మూడు బిల్లుల ముసాయిదాపై సమగ్రంగా చర్చించిన అనంతరమే సభ అనుమతి కోసం ప్రవేశపెట్టామని అమిత్ షా పేర్కొన్నారు. ప్రస్తుత నేర చట్టాలు ఐపిసి, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ న్యాయం అందించేందుకు బదులు శిక్షించే ఉద్దేశంతో వలసవాద ధోరణికి అద్దం పడతాయని, ఈ మూడు ప్రతిపాదిత బిల్లులతో భారత ఆలోచనా ధోరణికి అద్దం పట్టేలా న్యాయ వ్యవస్థను నెలకొల్పేలా రూపొందాయని చెప్పారు. ఈ మూడు ప్రతిపాదిత నేర చట్టాలు ప్రజలను వలసవాద ఆలోచన, దాని సంకేతాల నుంచి బయటపడేస్తాయని హోంమంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు.

# యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేం: జెలెన్‌స్కీ



**కీవ్, డిసెంబరు 20:** రష్యాతో యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో చెప్పలేమని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. యుద్ధం కోసం ఐదు లక్షల మంది ఉక్రెయిన్ పౌరులను సైన్యంలోకి తీసుకోవాలన్న ప్రతిపాదనను తిరస్కరించినట్లు తెలిపారు. దీనికి ప్రజా మద్దతు ఉండదని సైన్యంతో చెప్పినట్లు వెల్లడించారు. రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమై రెండేళ్లు పూర్తి కావొస్తున్న సందర్భంగా ఆయన విదేశీ మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. 'రష్యాతో యుద్ధం వచ్చే యేడాది ముగుస్తుందా? అన్న ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేరు. ఉక్రెయిన్ ప్రజలు, సైనిక కమాండర్లు, మాకు మద్దతు తెలుపుతున్న పశ్చిమ దేశాల మిత్రులకు కూడా తెలియదు.

అయితే యుద్ధంలో మా లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు వేయబోం' అని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయంపై స్పందిస్తూ, వాషింగ్టన్‌పై పూర్తి విశ్వాసం ఉందని, తమకు ద్రోహం చేయదని భావిస్తున్నట్లు జెలెన్‌స్కీ చెప్పారు. వచ్చే యేడాది అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌కు చేస్తున్న సాయంపై డెమోక్రటిక్, రిపబ్లికన్ నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. అదే సమయంలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉక్రెయిన్‌పై ప్రతికూల ప్రభావం చూపుతాయని జెలెన్‌స్కీ అన్నారు. కొద్ది రోజుల క్రితం మాస్కో వేదికగా నిర్వహించిన వార్షిక మీడియా సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక విషయాన్ని వెల్లడించారు. రష్యాకు చెందిన దాదాపు 6.17 లక్షల మంది సైనికులు ప్రస్తుతం యుద్ధభూమిలో ఉన్నారన్నారు. వారిలో దాదాపు 2.24 లక్షల మందిని సుశిక్షిత సైనిన బలగాలతో కలిసి పోరాడేందుకు వీలుగా సమీకరించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు ప్రకటన చర్చనీయాంశమైంది.

# విపాసనకు కేజ్రీవాల్

## నేటి ఇడి విచారణకు ఆప్ అధినేత డుమ్మా?

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి గురువారం జరిగే ఇడి విచారణకు ఢిల్లీ సిఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ గైర్హాజర్ అవుతున్నట్లు సమాచారం. చలి కాలంలో కొన్నేళ్లుగా పది రోజుల పాటు విపాసన అనే ధ్యాన శిక్షణా కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఈ ఏడాది కూడా ఇదే కార్యక్రమంలో పాల్గొనేందుకు కేజ్రీవాల్ బుధవారం నాడు ఢిల్లీలోని తన నివాసం నుంచి బయలుదేరారు. గతంలో ఆయన విపాసన కోసం బెంగళూరు, జైపూర్ నగరాలలో జరిగిన విపాసన శిక్షణ కార్యక్రమాలకు హాజరు కాగా ఈ ఏడాది ఆయన ఎక్కడ వెళుతున్నారనేది ఆప్ నేతలు కూడా వెల్లడించలేదు. కే జ్రీవాల్ విపాసన కార్యక్రమానికి వెళ్లిన విషయాన్ని మాత్రమే ఆప్ నేతలు ధృవీకరించారు. అంతకు మించి తమకు ఎలాంటి సమాచారం లేదని వారు తెలిపారు. విపాస`న శిక్షణా కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగనుందని వారు చెప్పారు.

**ఇడి ఎలా స్పందిస్తుందో?**

కాగా ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఇడి విచారణకు కేజ్రీవాల్ ఇదివరకు ఒకసారి డుమ్మా కొట్టడం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ రెండవ తేదీన విచారణకు రావాలని ఇడి ఆదేశించగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తాను హాజరు కాలేనని ఆయన తెలపడంతో అందుకు ఇడి అంగీకరించి తదుపరి విచారణకు ఈ నెల 21వ తేదీగా ప్రకటించి ఆ రోజున తప్పకుండా రావాలని కోరింది. అయితే ఈడీ విచారణకు సరిగ్గా ఒక్కరోజు ముందు ఆయన విపాసన శిక్షణా కార్యక్రమానికి బయలు దేరారు. కాగా ఇదే కేసులో సిబిఐ ఒకసారి కేజ్రీవాల్‌ను విచారించడం విదితమే. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కేజ్రీవాల్‌ను తొమ్మిది గంటల పాటు సిబిఐ విచారించింది. ఇడివిచారణకు ఆయన గురువారంరాకుంటే ఆ విభాగం అధికారులు ఎలాస్పందిస్తారో? చూడాల్సివుంది. మరో వైపు ఇడిపై ఆప్ నేతలు ధ్వజమెత్తారు. తమ నేత కేజ్రీవాల్ అస్తమా వ్యాధితో బాధపడుతున్నందున ప్రతీ ఏడాది చలికాలంలో పదిరోజుల పాటు విపాసన శిక్షణా కార్యక్రమానికివెళుతుంటారని, ఇది ముందుగానే ఖరారైన కార్యక్రమంగా వారు వివరించారు. విపాసనసమయంలోనే అధికారులు విచారణకు పిలవడం కక్షపూరితమైనదిగావారు అభివర్ణించారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
'e' Procurement Tender Notice No.78/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:20.12.2023

Tender Notice No: : 78/2023-24/SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt:20.12.2023
Number of works -13,Value of works Rs. 1310.73 Lakhs
Tender Opening Dt. 20.12.2023, Closing Date 30.12.2023
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE-VIII Cell No. 8187897572

Note: For any other details required in respect of above Tender Notice, please contact E.E- VIII:@ www.apeprocurement.gov.in website.

JTO EE-VIII S.E (Works-IV)

Pharmaceuticals & Medical Devices Bureau of India (PMBI)
(Under Department of Pharmaceuticals, Govt. of India)
E-1, 8th Floor, Videocon Tower, Jhandewalan Extn., New Delhi-110055
Telephone: 011-49431800 | Website: janaushadhi.gov.in

విక్రయాలు మరియు మార్కెటింగ్‌కు వాక్-ఇన్-ఇంటర్వ్యూలు
ప్రకటన నం.09/2023

భారత ప్రభుత్వ రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వశాఖ, ఔషధ విభాగం యొక్క ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజనను అమలు చేసే ఏజెన్సీగా ఫార్మాస్యూటికల్స్ మరియు మెడికల్ డివైజెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (PMBI) విధులు నిర్వర్తిస్తోంది. ఆ పథకం యొక్క లక్ష్యం అందరికీ నాణ్యమైన జనరిక్ మందులను కొనుటకు వీలైన ధరలకు అందుబాటులో ఉండేటట్టు చేయడం. (PMBI) తన ఆపరేషన్‌లను విస్తరిస్తోంది మరియు సేల్స్ & మార్కెటింగ్ విభాగంలో తక్షణ అవశ్యకత దృష్ట్యా అటువంటి స్థానాలకు ఈ క్రింది విధంగా వాక్-ఇన్-ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయి.

| ఉద్యోగాల పేరు | మొత్తం ఉద్యోగాలు | పోస్టింగ్ యొక్క ప్రదేశాలు | ఇంటర్వ్యూల తేదీ మరియు సమయం | స్థలం (వాక్-ఇన్-ఇంటర్వ్యూల ప్రదేశం/చిరునామా) |
|---|---|---|---|---|
| అసిస్టెంట్ మేనేజర్/ సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ (సేల్స్ & మార్కెటింగ్) | 04 | కర్నాటక<br>ఒడిషా<br>ఆంధ్రప్రదేశ్<br>కేరళ | 29.12.2023 (శుక్రవారం) (ఉ.11.00 గం. నుండి మ.03.30 గం. వరకు) | M/s. మహావీర్ డ్రగ్స్ ప్లస్, #45, బేస్‌మెంట్, గ్రౌండ్ 1వ, 2వ, 3వ అంతస్తు, బిల్డింగ్ నం.3, నన్‌జాంబా అగ్రహార, 5వ మెయిన్‌రోడ్, ఛామ్‌రాజ్‌పేట, బెంగళూరు రూరల్ కర్నాటక-560018 |
| | | | 05.01.2024 (శుక్రవారం) (ఉ.11.00 గం. నుండి మ.03.30 గం. వరకు) | M/s. మణి ఫార్మాస్యూటికల్స్, ప్లాట్ నం.2B/443, సెక్టార్-8, డా. టోన్సి రోడ్, CDA, కటక్, ఒడిషా-753014 |

అర్హులైన అభ్యర్థులు వాక్-ఇన్-ఇంటర్వ్యూలకు పైన పేర్కొన్న తేదీలలో పేర్కొన్న స్థలాలలో హాజరు కావచ్చును. దరఖాస్తు ఫారం, జీతం వివరాలు మరియు సవివర నియమాలు & నిబంధనలకు మా వెబ్‌సైట్: janaushadhi.gov.in వద్ద దర్శించండి.

CEO, PMBI

## మార్నింగ్ టీ ఆలస్యమైందని

# భార్య తల నరికిన భర్త!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 20:** సరైన టైంకు మార్నింగ్ టీ తీసుకు రాలేదని భార్య తల నరికేశాడు భర్త. టీ తయారీ ఆలస్యం అవుతుందని భార్య చెప్పడంతో.. మెడభాగంపై తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో అటాక్ చేశాడు. ఢిల్లీసమీపంలో ఉన్న ఘజియా బాద్‌లో ఈ సంఘటన జరిగింది. 50 ఏళ్ల సుందరి అనే మహిళను చంపిన కేసులో ధర్మవీర్‌ను అరెస్టు చేశారు. టీ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ తర్వాత ధర్మవీర్ తనభార్యను చంపేసినట్లు పోలీసులు తెలిపారు. మరో రూమ్‌లో తమ నలుగురు పిల్లలు నిద్రిస్తున్న సమయంలోనే ఈ ఘటన జరిగింది. అరుపులు వినబడడంతో సమీపంలో ఉన్నవారు ఇంటికి వచ్చారు. అప్పటికే సుందరి రక్తపు మడుగులో ఉంది. పోస్టుమార్టమ్ కోసం ఆమె శరీరాన్ని పంపారు. టీ తయారీ విషయంలో గొడవ ప్రారంభం కాగానే వెనుక నుంచి సుందరి మెడపై తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో అటాక్‌చేశాడు. అటాక్ జరిగిన క్షణాల్లోనే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు ఏసీపీ ప్రకాశ్ రాయ్ తెలిపారు.

# సంస్కృతంలో ఎమ్మెల్యేల ప్రమాణం

## రాజస్థాన్ అసెంబ్లీలో అనూహ్య ఘటన



**జైపూర్, డిసెంబర్ 20:** రాజస్థాన్‌లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువుదీరింది. బుధవారం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. చాలా మందిది ఎమ్మెల్యేల ప్రమాణం చర్చనీయాంశంగా మారింది. సంస్కృతంలో ప్రమాణం చేసిన ఎమ్మెల్యేల్లో యూనస్‌ఖాన్, ఉదయ్‌లాల్ భదానా, గోపాల్ లాల్ శర్మ, జోగేశ్వర్ గార్గ్, కైలాష్ చంద్రమీనా, గర్గ్, గోపాల్ శర్మ, ఛగన్ సింగ్ రాజ్‌పురోహిత్, జుబేర్‌ఖాన్, రామ్‌ఘర్ జేతానంద్ వ్యాస్, జోరారామ్ కుమావత్ కూడా సంస్కృతంలో ప్రమాణం చేశారు.

రాజస్థాన్ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో అసెంబ్లీ కొలువుదీరింది. బుధవారం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. చాలా మంది ఎమ్మెల్యేల ప్రమాణం చర్చనీయంశంగా మారింది. వాటిలో ఒకటి దివానా నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన యూనస్‌ఖాన్. సభలో యూనస్‌ఖాన్ సంస్కృతంలో ప్రమాణం చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అతనితో పాటు అసెంబ్లీలో పలువురు ఎమ్మెల్యేలు సంస్కృతంలో ప్రమాణం చేయడం విశేషం. సంస్కృతంలో ప్రమాణం చేసిన ఎమ్మెల్యేల్లో యూనస్‌ఖాన్, ఉదయ్‌లాల్ భదానా, గోపాల్ లాల్ శర్మ, జోగేశ్వర్ గార్గ్, కైలాస్ చంద్ర మీనా, గర్గ్, గోపాల్ శర్మ, ఛగన్‌సింగ్ రాజ్‌పురోహిత్, జుబేర్‌ఖాన్, రామ్‌ఘర్ జేతానంద్ వ్యాస్, జోరారామ్ కుమావత్ కూడా సంస్కృతంలో ప్రమాణం చేశారు. యూనస్‌ఖాన్ మూడోసారి దివానా నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. దివానా నుంచి స్వతంత్ర అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన రెండో అభ్యర్థి యూనస్ ఖాన్.

అంతకుముందు 1993లో దివానా స్థానం నుంచి స్వతంత్య్ర అభ్యర్థిగా గెలుపొందారు. దివానా నియోజకవర్గం నుంచి మూడోసారి గెలిచి యూనస్‌ఖాన్ అసెంబ్లీకి చేరుకున్నారు. 2003లో యూనస్‌ఖాన్ ఇక్కడ నుండి మొదటిసారి భారతీయ జనతా పార్టీ టిక్కెట్‌పై గెలిచారు. దివానా స్థానం నుండి గెలిచిన మొదటి ముస్లిం అభ్యర్థి అయ్యాడు. ఆ తర్వాత 2013లో కూడా యూనస్‌ఖాన్ ఇక్కడి నుంచి గెలుపొందారు.

అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చివరి క్షణంలో బిజెపి యూనస్ ఖాన్‌ను పార్టీ అభ్యర్థిగా చేసింది. అయితే ఈసారి ఎన్నికల్లో అభ్యర్థిని మారుస్తూ మరొకరికి అవకాశం కల్పించింది బిజెపి. అయితే బిజెపి రెబెల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన యూనస్‌ఖాన్, స్వతంత్ర ఎమ్మెల్యేగా బంపర్ మెజార్టీ సాధించి, అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇక రాజస్థాన్ 16వ అసెంబ్లీ తొలి సెషన్ నేటి నుంచి అంటే డిసెంబర్ 20 నుంచి డిసెంబర్ 21 వరకు జరగనుంది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించారు. ఈ సెషన్‌లో డిసెంబర్ 20న ప్రొటెం స్పీకర్ కాళీచరణ్ సరాఫ్ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు. రెండో రోజు డిసెంబర్ 21న మిగిలిన ఎమ్మెల్యేల ప్రమాన స్వీకారం, రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక జరగనుంది. రాజస్థాన్‌లోని ఈ అసెంబ్లీలో కూడా అనేక కొత్త మార్పులు కనిపించనున్నాయి.

# 23న శేష వాహనం: 27న ఆరుద్ర ఏర్పాట్లలో అధికారులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసంలో నిర్వహించే ప్రత్యేక సేవలు, ఉత్సవాలకు సంబంధించి ఆలయాధికారి కె.యస్ రామారావు ప్రకటించారు. బుధవారం ఓ ప్రకటనలో ఈ నెల 23న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆరోజు ఉదయం నుంచి ఆలయంలో భక్తులకు ప్రత్యేక దర్శనాలు సేవలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆ రోజు స్వామి వారికి బంగారు శేష వాహన సేవలను నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం ప్రతి రోజూ అమ్మవారిని గొబ్బెమ్మగా గ్రామోత్సవం నిర్వహిస్తూ ఆధ్యాత్మికత ను వెల్లివిరింపజేస్తున్నామన్నారు. ఇక ఈ నెల 27న స్వామి వారి జన్మనక్షత్రం 'ఆరుద్ర'ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వామి జన్మనక్షత్రం రోజు వేడినీళ్ళ అభిషేకం నిర్వహిస్తామన్నారు. వేకువ జామున స్వామి మూలవిరాట్టు ముందు ఉద్దిపిండి లింగం తయారు చేసి దానికి నేతితో అభిషేకం నిర్వహిస్తామని వివరించారు. ఈ దర్శనం మహాశివరాత్రి పర్వదిన దర్శనంతో సమానమని ఆలయార్చకులు, వేదపండితులు చెబుతున్నారు. ఏడాదిలో ఒకే రోజు స్వామి వారికి వేడినీళ్ళ అభిషేకం నిర్వహిస్తామని వివరించారు. ఆలయంలో ధార్మిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఇఓ రామారావు వివరించారు. గ్రామోత్సవానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆ రోజు స్వామి అమ్మవార్లను బంగారు శేష వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. కాగా ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటుకు ఆదేశించామని తెలిపారు. ఈ రోజు కార్యక్రమాలను ఇఓ కె.యస్.రామారావు తెలిపారు. ఉదయం 3గంటలకు పురవీధుల్లో జేగంట, 3.30గంటలకు మంగళ వాయిద్యాలు, 3.45 గంటలకు తిరుమంజనం 4గంటలకు గోపూజ, పళియారపూజ, తేవారం 4.30గంటలకు ప్రధక కాల అభిషేకం(భక్తులకు సేవల్లేదు)6.30గంటలకు లింగోద్భవ కాలాభిషేకం(స్వామి వారికి మాత్రమే) పిండి లింగ దర్శనం 7గంటలకు నటరాజ అభిషేకం, ఉత్సవం, 9గంటలకు గొబ్బెమ్మ ఊరేగింపు,10గంటలకు ద్వితీయ కాల ఉష్ణోదక అభిషేకం, మధ్యాహ్నం 2గంటలకు ఉచ్చికాల అభిషేకం, సాయంత్రం 5గంటలకు ప్రదోష కాల అభిషేకం, 8గంటలకు అరికట్ట ఉత్సవం, రాత్రి 9.30గంటలకు గ్రామోత్సవం నిర్వహించబడుతుందని వివరించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు 30శాతం ఐఆర్ ఇవ్వాలి

## - ఎన్జీవోస్ నేత బండి శ్రీనివాస్



**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగులు,పెన్షన్‌దారులకు 12వ పీఆర్సీ నివేదిక వచ్చే వరకు మధ్యంతర భృతి(ఐఆర్) 30శాతం ఇవ్వాలని ఏపీ ఎన్జీవోస్ సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు,శివారెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.వారు మీడియాతో మాట్లాడుతూ 12వ పీఆర్సీ కాలపరిమితి ఈ ఏడాది జూలై నుంచి ప్రారంభమైందన్నారు.ఆ కమిటీ చైర్మన్‌ను నియమించినా ఇంతవరకు ఎటువంటి కదలిక లేదన్నారు.ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోకుండా జూలై నుంచి 30శాతం ఐఆర్‌ను చెల్లించాలన్నారు.గతంలో పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించేవారన్నారు,పదవి విరమణ అనంతరం చెల్లించేలా ఎప్పుడు ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు.జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీపీఎస్.ఏపీజీఎల్ఐ,ఈఎల్ బిల్లులు,పదవి విరమణ చేసిన వారికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు మొదట సెప్టెంబరులో చెల్లిస్తామన్నారు.ఆ తరువాత నవంబరులో ఇస్తా_మన్నారు.ఏదీ జరుగలేదన్నారు.ఇప్పుడు 2023 సంవత్సరం ముగుస్తున్నా,బకాయిలు చెల్లించకపోవడంపై ఉద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు.తమ డిమాండ్లపై నిన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించామన్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక,పెన్షనరులు,కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరామన్నారు.ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో సానుకూలరీతిలో వ్యవహరించాలన్నారు.ఉద్యోగుల్లో అత్యధిక భాగం సామాన్య,మధ్యతరగతి వర్గాల వారేనన్నారు.సామాజిక పరిస్థితుల రీత్యా ఉద్యోగులు అత్యధికంగా ఆర్థిక ఇబ్బందులను,బ్యాంకుల రుణబాధలతో ఉన్నారన్నారు.తమ సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతన్నారు.ప్రభుత్వం ఆ దిశలో స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.

# భావిభారత పౌరులు మీరే.. భవిష్యత్తు అంతా మీదే!

## - విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని మోడీ

## - ఆదిత్యలో జరుగుతున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ -2023



**గండేపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** భావిభారత పౌరులు మీరే.. భవిష్యత్తు అంతా మీదేనని స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2023లో దేశవ్యాప్తంగా పాల్గొన్న విద్యార్థుల నుద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ -2023 గ్రాండ్ ఫినాలే పోటీలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలకు పదును పెడుతున్నారు. 19వ తేదీ ఉదయం మొదలైన కార్యక్రమాలు నిర్విరామంగా సాగుతూనే ఉంది. రాత్రి 9-30 గంటలకు భారత ప్రధాని మోడీ జీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భావిభారత నిర్మాతలు మీరే అని భవిష్యత్తు అంతా మీదే అని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నేడు 20వ తేదీ రాత్రి 9-30 వరకు సాగనున్నాయి. రాత్రి 1-00 కు విద్యార్థులు ఆటవిడుపు కోసం సరదాగా ఆడి పాడి అలరించారు. తమలో విజ్ఞానదాయక నైపుణ్యమే కాదు సాంస్కృతిక ప్రావీణ్యం కూడా ఉంది అని నిరూపిస్తూ విద్యార్థులు చేసిన డాన్స్‌లు, గాన కచేరీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చలిని సైతం లెక్క చేయకు నిద్రను దరిచేరనీయకుండా విద్యార్థులు ఈ విధంగా ఆటపాటలతో సరదాగా గడుపుతూ తమ ఆవిష్కరణలను కొనసాగించారు. ఉదయం 5-00 గంటలకు డీన్ జె.డి వెంకటేష్ ఆధ్వర్యంలో యోగా సాధన చేశారు. నేటి రాత్రి బెస్ట్‌గా నిలిచిన 5 టీమ్‌లను బహుమతులతో సత్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.సి.టి.ఇ ప్రతినిధులు యుక్తి అంకుర సంస్థ వ్యవస్థాపకుడు ప్రణవ్ దీక్షిత్, ఐ 4 సి కంపెనీ మేనేజర్ సౌరభ్ ఉబాలే, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డీన్ డాక్టర్ ఎస్ రమాశ్రీ, కోఆర్డినేటర్ ఏ.లక్ష్మణరావు, విభాగాధిపతులు వివిధ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# కొత్త కోవిడ్ వేరియంట్ కేసులు ఒక్కటి కూడా నమోదు కాలేదు

## - వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి కృష్ణబాబు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** కరోనా వైరస్ పాండమిక్ లో ఆఖరిగా ఒమిక్రాన్ తమ్ముడిలా ఒక పర్యాయం వేరియంట్ వచ్చిందని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే తెలికగా ఎదుర్కోవచ్చని ఏపీ వైద్యఆరోగ్య కార్యదర్శి ముద్దా తిరుమల కృష్ణబాబు స్పష్టం చేసారు.ఏపీలో నూతన కోవిడ్ వేరియంట్ కేసులు ఒక్కటి కుడా నమోదు కాలేదని తెలిపారు. కృష్ణబాబుజేయన్.1(బిఏ 2.86.1.1)పై మీడియాకు కీలక సమాచారాన్ని అందించారు. బిఏ 2.86 దానికి కొన్ని మార్పులు కలిగి ఇప్పుడు జేయన్.1(బిఏ 2.86.1.1) అనేది పుట్టుకొచ్చింది. మొదట లక్సెంబర్గ్ లో కనిపించి తర్వాత యూరప్ అమెరికా మిగతా కంట్రీలో విస్తరించింది. మన దేశంలో కేరళలో ఒ కేసు గుర్తించబడింది. దీని పునరుత్పత్తి సామర్థ్యం ఎక్కువ. ఎక్కువగా స్ప్రెడ్ అవుతుంది అనేది ఇప్పుడే అంచనాలకు ఎవరూ రాలేరు.

ఇది గతంలో కోవిడ్ ఇన్ఫెక్షన్లు ఉన్న వ్యక్తులకు మరియు టీకాలు వేసిన వ్యక్తులకు కూడా వ్యాధి సోకేలా చేస్తుంది.ఇది ఇంతకుముందు కరోనా మాదిరి ప్రభావం చూపిస్తుందని కానీ లేదా ఎక్కువ మందికి వస్తుందని కాని ఎటువంటి ఆధారాలు లేవు. వ్యాధి తీవ్రత చాలా తక్కువగా ఉంటుంది. జ్వరం లేదా చలి దగ్గు,
తలనొప్పులు, శ్వాస ఆడకపోవుట, సర్ది లేదా ముక్కు కారటం, గొంతు మంట, అలసట మరియు రుచి లేదా వాసన కోల్పోవడం తిమ్మిరి మరియు అతిసారం లక్షణాలు రావచ్చు.

# గురువుకు గుడి కట్టిన ధర్మక్షేత్రం శ్రీగురుధామ్

## - ధర్మాచరణే ప్రామాణికంగా సామాజిక సేవలు



గుడిలో సద్గురు శ్రీశివానందునితో ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 20, ప్రభాతవార్త :** గురువుకు గుడికట్టి నిత్య అభిషేకాలు-పూజలతో సనాతన ధర్మమార్గాన్ని ప్రతిబింబింపజేస్తున్న ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడులోని శ్రీగురుధామ్ ఆధ్యాత్మిక జిజ్ఞాసకులకు జ్ఞానార్తిని పరిపుష్టంచేస్తోంది. ఈగురుధామ్‌లో మహామహోపాధ్యాయ, శ్రీశైవపీఠాధిపతులు, సద్గురు శ్రీకందుకూరి శివానందమూర్తి కాంశ్య విగ్రహాన్ని 1996లోనే ప్రతిష్టించి నిత్య ధూపదీపనైవేద్యాలతో అర్చించుకునే పవిత్ర భారతీయ సంస్కృతి పరిమళిస్తోంది. ప్రతి ఏడాది డిసెంబర్ 21 తేదీన సద్గురు జన్మదినోత్సవాన్ని సంప్రదాయసిద్ధంగా, సేవా కార్యక్రమాలతో ఎవరి నుండి పైసా ఆశించకుండా భక్తులు నిర్వహిస్తారు. గురుధామ్ వ్యవస్థాపకులు, దాదాపు మూడు దశాబ్దాల క్రితమే యూరప్ విశ్వవిద్యాలయాల్లో భారతీయ జ్యోతీష్యాస్త్ర ప్రతినిధిగా, ప్రొఫెసర్‌గా తత్వశాస్త్రం, జ్యోతీష్యంలపై పలు ఉపన్యాసాలు ఇచ్చిన ప్రముఖ తాత్వికులు, డాక్టర్ అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ తన గురువు శివానందమూర్తి విగ్రహానికి గుడికట్టటమే కాకుండా ఆసద్గురు బోధించిన సన్మార్గాన్ని 28 ఏండ్లుగా ప్రచారంచేస్తూ ఈప్రాంతంలోని ఆధ్యాత్మిక జిజ్ఞాసకులకు, జ్ఞానార్తులకు శ్రీగురుధామ్‌ను అత్యుత్తమ క్షేత్రంగా తీర్చిదిద్దారు. కళ్ళు మూస్తే దైవాన్ని స్మరించు, కళ్ళు తెరిస్తే సమాజాన్ని సేవించు అనే సద్గురు సూక్తిని త్రికరణ శుద్ధిగా అమలుపర్చే గురుధామ్ భక్తబృందం ఈప్రాంతంలో నిర్వహించే సామాజిక సేవా కార్యక్రమాలు అసామాన్యమైనవే. సద్గురు బోధలను శిరోధార్యంగా స్వీకరిస్తూ ధర్మాచరణలోవున్న గురుకుటుంబాలు సామాజిక సేవల్లో భాగస్వాములవుతున్నారు. హిందు ధర్మంలోని అన్నిపండుగలను గురుధామ్ భక్తులు సమిష్టిగా నిర్వహిస్తారు.

# వ్యవసాయం అనుబంధ రంగాలలో సహకారం కోసం క్వాలిటీ కౌన్సిల్‌తో ఒప్పందం

## - వ్యవసాయ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

**విజయవాడ, డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయం అనుబంధ రంగాలలో సహకారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడినడ అన్నారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ గున్వత్తా సంకల్ప్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్‌న్ రెడినడ మాట్లాడుతూ క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియాలో చేతుతు కలపడం ఎంతో సంతోషంగా ఉందని, దీని ద్వారా వ్యవసాయం అనుబంధ రంగాలలో నాణ్యమైన ఉత్పత్తులు సాధించడానికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండాయా నిర్వహిసునతన్న ఈ వర్క్‌షాప్ రైతులకు వ్యవసాయ అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రైతులతో సహా వ్యవసాయ దాని అనుబంధ రంగాలతో సంబంధమున్న బాగస్వామ్యులందరకూ క్షేత్రస్థాయిలో నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అనేక వినూత్నమైన సథకాలను అమలు చేయుట ద్వారా ప్రతి రైతునూ ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నవరత్నాలు కార్యక్రమం క్రింద పేదలు ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి అనేక పథకాలు అమలు చేయుటతో పాటు వ్యవసాయరంగంలో మంచి వ్యవసాయ పద్ధతులు రైతులు అభ్యసించడానికి తద్వారా వారి ఆదాయ స్థాయిలు మెరుగు పరచడానికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తున్నదని మంత్రి అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు సరఫరా అందిస్తున్నామని, వైఎస్ఆర్ రైతు భరోసా / పిఎం కిసాన్ పథకం క్రింద కౌలు రైతులతో సహా రైతులందరికీ సంవత్సరానికి రూ.13,500/-లు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని మంత్రి అన్నారు. ఉచిత పంటల భీమా పథకం వడ్డీలేని పంట రుణాలను అందిసునతన్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయరంగం పై ప్రత్యేక శ్రద్ధ వహించారని, దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ అనుబంద రంగాలలో సేవా / పంపిణీ వ్యవస్థలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 10,778 రైతు భరోసా కేంద్రాలు ద్వారా ప్రతి గ్రామంలోనూ రైతులకు ప్రభుత్వ పరంగా అన్ని సేవలు అందిస్తున్నామన్నారు. సీడ్ - టూ - సేల్ అనే కాన్సెప్ట్ లో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సరఫరా, వ్యవసాయ నాణ్యతా పరీక్షలు,రైతు క్షేత్ర పాఠశాలలు, రైతులకు సలహాలు అందించటం, వ్యవసాయ యంత్రాల సరఫరా, ఇ-క్రాప్ బుకింగ్, పశు సంవర్ధక సేవలు, ఆక్వా సెక్టార్ సేవలు, బ్యాంకింగ్ సేవలను రైతులకు అందిస్తున్నామన్నారు.


# అనంతలో 46,55,723 రూపాయల నగదు చోరీ ఘటన

## స్నేహితులతో కలిసి చోరీ గుట్టు రట్టు చేసిన పోలీసులు

## - అనంతపురం డిఎస్పీ, ఒన్‌టౌన్ సిఐ, సిసిఎస్ సిఐ,



**అనంతపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలో వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి నగదును భద్రంగా తీసుకెళ్లి ఏటిఎంలో లోడ్ చేయాల్సిన సిబ్బంది కొందరు తన స్నేహితులతో కలిసి చోరీ నాటకానికి ఒడిగట్టిన సంఘటన మంగళవారం జరిగింది. అది చిన్న మొత్తం కాదండోయ్ 46 లక్షలుపై మాటే. ఆ చోరీ నాటక ఒడిగట్టిన సంఘటన 12 గంటల్లోనే కేసు చేదించి అనంతపురంపోలీసులు సంచలనము సృష్టించారు. కేసు వివరాలను అనంతపురం జిల్లా ఎస్పీ బుధవారం తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం నగరంలోని సిఎంఎస్ ఇన్ఫోసిస్టమ్ ఎల్‌టిడి కంపెనీ కస్టోడియన్/ఏజెంట్‌గా పని చేస్తున్న పోతుల రాజును నిర్బంధించి కళ్లలో కారం కొట్టి, కాళ్లు చేతులు కట్టేసి రూ.46,55,723 నగదు ఎత్తుకెళ్లారని సదరు కంపెనీ ప్రతినిధి శ్రీనివాసులు అనంతపురం వన్టౌన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అనంతపురం డిఎస్పీ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బృందం దర్యాప్తు ప్రారంభించింది. ప్రస్తుతం అరెస్టయిన నింధితుల్లో సాకే పోతులరాజు అనంతపురంలోని సిఎంఎస్ ఇన్ఫో సిస్టెం ఎల్‌డిడి కంపెనీలో మూడు సంవత్సరాల నుంచి కస్టోడియన్/ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. సదరు కంపెనీ కాంటాక్ట్ ప్రకారం అనంతపురం నగరంలోని చోళ మండలం ఫైనాన్స్, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఆదిత్య బిర్లా ఫైనాన్స్, ఎల్ఐసి, తదితర బ్యాంకింగ్, ఫైనాన్స్ కంపెనీల నుంచి కలెక్షన్ అయిన నగదును వారి వద్ద నుంచి తీసుకొని వారి అకౌంట్ వున్న బ్యాంక్‌లలో జమచేసి వారికి రిసిప్ట్ ఇస్తుంటారు. అంతేకాకుండా వివిధ బ్యాంకులైన కరూర్ వైశ్యా బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, ఎక్సిస్, ఐసిఐసిఐ, ఐడిబిఐ మొదలగు బ్యాంకుల నుంచి కూడా నగదును తీసుకొని సదరు బ్యాంకు ఎటిఎంలలో క్యాష్ లోడింగ్ చేస్తుంటారు. ఈ క్రమంలో పోతులరాజు వద్ద పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు గుర్తించిన తన స్నేహితులు అయ్యవారిపల్లి ఖలీల్ బాషా, సయ్యద్ జబివుల్లా ఇద్దరి డబ్బులపై ఆశ ఎక్కువై, ఎలాగైనా పోతుల రాజు బ్యాంకుల/ఫైనాన్స్ కంపెనీల వద్ద తెచ్చే నగదును కాజేయాలని నిర్ణయించుకున్నారు. తన మిత్రుడు అయిన పోతుల రాజుతో పెద్ద మొత్తంలో నగదు తెస్తున్నప్పుడు మాకు చెప్పమని, ఆ సమయంలో మేము వచ్చి నీ కళ్లలో కారము పొడి చల్లి, నీ మూతికి ప్లాస్టర్ వేసి, నీ చేతులు కట్టేసినట్లు సృష్టించి నీ వద్ద నుంచి మేము నగదు దొంగలించుకొని పోతామని, మీ ఆఫీసు వారికి ఇదే విషయము చెప్పు వారికి ఎలాగో ఇన్సూరెన్స్ వస్తుంది కాబట్టి వారు ఏమి పట్టించుకోరు అని చెప్పి ఒప్పించారు. పథకంప్రకారం 2023 సంవత్సరం డిసెంబర్ 19వ తేదిన పోతులరాజు వారి కంపెనీ ఆదేశాల మేరకు ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో స్థానిక సుభాష్‌రోడ్‌లో గల ఎల్ఐసి ఆఫీసు వద్దకు వెళ్లి రూ.46,55,723 నగదు తీసుకొని ఎల్ఐసి వారి అకౌంట్‌లో జమచేయుటకు ఐడిబిఐ బ్యాంకుకు వెళుతూ తన స్నేహితులకు సమాచారము చేరవేశాడు. అందులో నుంచి 23లక్షల నగదును స్థానిక బోయగేరికి వెళ్లి తన స్నేహితుడు అయిన బొల్లమ్ వెంకట రామారావుకు అప్పగించారు. అందులో రూ.3 లక్షలు ఫ్రీగా తీసుకొని రూ.20 లక్షలు మాత్రమే తర్వాత వెనక్కి ఇవ్వమని పోతుల రాజు చెప్పారు. అనంతర.. పథకంలో భాగంగా అయ్యవారిపల్లి ఖలీల్ బాషా, సయ్యద్ జబీఉల్లా ఇద్దరు ఐడిబిఐ బ్యాంకు వద్దకు వెళ్లారు.



# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో తిరిగే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వేళల మార్పు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 20 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో కాచిగూడ-యశ్వంతపూర్-కాచిగూడల మధ్య తిరుగుతున్న నెంబర్ 20703/04 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల వేళలను ఈ నెల 21 గురువారం నుంచి మార్పులు చేస్తూ (సవరిస్తూ) రైల్వే శాఖ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. తాజాగా సవరించిన వేళల వివరాలు ఇలా ఉన్నాయి. కాచిగూడ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 20703 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు గురువారం నుంచి ఉదయం 05:45 గంటలకు కాచిగూడలో బయల్దేరి, మహబూబ్ నగర్ 06-54/55, కర్నూలు సిటీ 8:29/30, అనంతపురం 10:29/32, ధర్మవరం 11:14/15, యశ్వంతపూర్‌కు మధ్యాహ్నం 2:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 20704 వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు మధ్యాహ్నం 2:45 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, దర్మవరం సాయంత్రం 4:39/40, అనంతపురం 05:03/06, కర్నూలు సిటీ 07:19/20, మహబూబ్‌నగర్ 09:04/05, కాచిగూడకు రాత్రి 11:00లకు చేరుకుంటుంది.

# తిరుమల సమాచారం

## గోవిందుని సేవలో లక్ష్మీంద్రతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక బెంగుళూరు కుందాపురవ్యాసరాజమఠం పీఠాధిపతి లక్ష్మీంద్రతీర్థస్వామి శిష్యులతో కలసి కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నడకమార్గంలో మళ్లీ చిరుత సంచారం

### - భక్తులను అప్రమత్తం చేసిన టిటిడి



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు చేరుకునే అలిపిరి కాలిబాట మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలోని అటవీప్రాంతంలో మళ్ళీ చిరుత పులి సంచారం గుర్తించారు. గతరెండునెలలుగా చిరుత,ఎలుగుబంటి కదలికలు లేవు. చిరుతల భయం వీడి భక్తులు ధైర్యంగా నడకమార్గంలో వస్తున్నారు. ఈ క్రూరమృగాల సంచారంపై ట్రాప్ కెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్న విషయం విదితమే. తాజాగా సోమవారం రాత్రి ఓ చిరుత కాలిబాటమార్గానికి సమీపంలో సంచరించినట్లు కనుగొన్నారు. ఇప్పటికే నడకమార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పూర్తి రక్షణవలయంలో కొండకు పంపుతున్నారు.గతంలో కాలినడక మార్గానికి సమీపంలో తిరుగాడిన ఐదుచిరుతలను సిసికెమెరాల ట్రాప్ చేస్తూ బోనుల్లో బంధించిన విషయం తెలిసిందే. మళ్ళీ కనిపించిన చిరుతను బంధించడానికి అటవీశాఖ కూడా ప్రయత్నాలు చేపట్టింది.

## ప్రజలకు శుభాలుకలగాలి - నటి భువనేశ్వరి



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు సినీనటి భువనేశ్వరి తెలిపారు. కుటుంబంతో కలసి బుధవారం ఉదయం ఆమె తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

## జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని పాదయాత్ర

### - ప్రతి ఇంటా సంక్షేమంతో సంతోషం:ఎమ్మెల్సీ రఘురాజు



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు 2024లో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ఆకాంక్షిస్తూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు విజయనగరం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగన్నరేళ్ళలో సిఎం జగన్ పాలనలో ప్రతి ఇంటా సంక్షేమంతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. నవరత్న పథకాలు గాక అదనంగా మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేసిన నేత వైఎస్ జగన్ అన్నారు.జనం కోసం జగన్ మళ్ళీ సిఎం కావాలని కోరుతూ విజయనగరం జిల్లా బొడ్డవల గ్రామం నుండి 43రోజులు 21మంది 820 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టామన్నారు. భగవంతుని దయతో...రాష్ట్రప్రజల మంచితనంతో పాదయాత్ర ఎక్కడా ఇబ్బంది లేకుండా తిరుమలకు సాగిందన్నారు. మళ్ళీ జగన్ సిఎం కావాలని కోరుతూ ఈ పాదయాత్ర చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం అందరూ కలసి శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నామన్నారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే వ్యవస్థకు రాష్ట్ర ఇంధన శక్తి పొదుపు అవార్డులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 20 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇంధన శక్తి పొదుపు, సంరక్షణలను ప్రోత్సహించే నిమిత్తం ఇచ్చే అవార్డులను దక్షిణ మధ్య రైల్వే జోన్ అధిక సంఖ్యలో కైవసం చేసుకుంది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన మంత్రిత్వశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శక్తి సంరక్షణ అవార్డు-2023(ఏపిఎస్ఈసీ అవార్డులు)లో దక్షిణ మధ్య రైల్వే రెండు అవార్డులను దక్కించుకుంది. ఈ అవార్డులను కూడా బుధవారం విజయవాడలోని వివంత హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రధానం చేశారు. ప్రభుత్వ భవనాల విభాగంలో ఏపిఎస్ఈసి అవార్డుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. భవనాల విభాగంలో గుంతకల్ డివిజన్ రైల్వే మేనేజర్ కార్యాలయ భవనానికి గోల్డ్ అవార్డు భవనాల విభాగంలో గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయ భవనానికి సిల్వర్ అవార్డు ఈ అవార్డులను సంబంధిత డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్లు డివిజనల్ ఎలక్ట్రికల్ అధికారులు అందుకున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో క్రమబద్ధమైన ప్రణాళికా ద్వారా ఇంధనాన్ని సమర్థవంతమైన వినియోగించడంతోపాటు విద్యుత్ పరిరక్షణ, పరిశోధన, ఇంధన సామర్థ్యాన్ని ప్రోత్సహించడం వంటి చర్యల ఫలితంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని రైల్వే శాఖకు చెందిన భవనాలు/ స్టేషన్లకు ఈ అవార్డులు అందించబడ్డాయి. ఆ నిర్దిష్ట వర్గంలో ఇంధన సంరక్షణ, నిర్వహణ రంగంలో అత్యుత్తమ విజయాలు, సహకారం ఆధారంగా ఎంపిక చేస్తారు. ఈ అవార్డులు పరిమాణాత్మక విజయాల ఆధారంగా మాత్రమే కాకుండా, వినూత్న పద్ధతులు, సాంకేతికతలను అవలంభించడం వంటి అనేక ఇతర అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఇంధన పరిరక్షణ అవార్డులను సాధించడంలో భాగంగా తమవంతు
సహకారం అందించిన దక్షిణ మధ్య రైల్వే విద్యుత్ విభాగాలకు చెందిన గుంతకల్లు డివిజన్ విద్యుత్ నిర్వహణ విభాగం సీనియర్ డిఇఇ గంగరాజు, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ హరికృష్ణతోపాటు, హైదరాబాద్, సికింద్రాబాద్, లాలాగూడ రైల్వే వర్క్‌షాప్‌లకు చెందిన విద్యుత్ విభాగం అధికార యంత్రాంగం, అందుకోవడం పట్ల జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రశంసించారు.





యువగళం ముగింపు సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ

# టిడిపి, జనసేన పొత్తు చరిత్రాత్మకం

≫ దని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను జగన్ నిలబెట్టుకోలేదన్నారు. ఇప్పుడు వైసీపీ అరాచక పాలనపై పోరాడుతున్న నాయకులు, ప్రజలపై కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక మహత్తర లక్ష్యంకోసం చేపట్టిన పాదయాత్రకు ఇబ్బందులు సృష్టించే ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదన్నారు. యువతకు టిడిపి, జనసేన అండగా నిలుస్తాయని, వారికి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చెందుతున్న విశాఖను, ఈప్రభుత్వం పాలనలో గంజాయి రాజధానిగా మార్చిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఏపీకి మూడు రాజధానులు పెట్టి, అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను త్వరలోనే సిద్ధంచేస్తామని ఆయన ప్రకటించారు. అమరావతి, తిరుపతిలో జరిగే రెండు సమావేశాల్లో ఏదో ఒకదానిలో పవన్ కళ్యాణ్, ఇతర టిడిపి నేతల సమక్షంలో ప్రకటిస్తామని చెప్పారు. మహాశక్తి పథకం కింద 18 ఏళ్ల నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 అందజేస్తామని ఆయన వెల్లడించారు. తల్లికి వందనం ద్వారా మహిళలకు ఏడాదికి 15వేలు, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రభుత్వ, ప్రయివేటు, స్వయంఉపాధి ద్వారా ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. యువగళం నిధి కింద నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. అన్నదాత పథకం ద్వారా ప్రతిరైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు, బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఆయన ప్రకటించారు.

## తాడేపల్లి ప్యాలెస్ గోడలు బద్దలు కొడతాం: లోకేష్

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేసే అది పోరాటం. రాక్షస రాజ్యంలో పాదయాత్ర చేయడం ఒక విప్లవమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. బుధవారం భోగాపురం మండలం పోలిపల్లిలో జరిగిన యువగళం ముగింపు సభ జరిగింది. ఈ భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఇదే యువగళం ముగింపు సభకాదు.. ఆరంభం మాత్రమే అన్నారు. యుద్ధం మొదలైందన్నారు. తాను మొదటి రోజే చెప్పా, సాగనిస్తే పాదయాత్ర ...అడ్డుకుంటే దండయాత్రని హెచ్చరించారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ గోడలు బద్దలు కొడతామని ఆయన హెచ్చరించారు. యువగళం పాదయాత్ర తాను కుప్పంలో ప్రారంభించాను, 226 రోజులు, 97 నియోజకవర్గాలు, 2100 గ్రామాలు, 3132 కిలోమీటర్ల పాదయాత్ర చేశానన్నారు. యువగళం పాదయాత్ర ఆపేందుకు జీవో నెంబరు 1 ఈ ప్రభుత్వం తీసుకువచ్చినా, ఆ జీవోను మడిచి ఎక్కడ పెట్టుకుంటావో పెట్టుకో తగ్గేదేలేదని అన్నానని చెప్పారు. నా మైక్, వాహనం లాక్కున్నా, అన్న ఎన్టీఆర్ ఇచ్చిన గొంతు ఇది, ఆపేవాడు ఇంకా పుట్టలేదన్నారు. పోలీసులు, పార్టీ గూండాల్ని పంపిన యువగళం ఆపలేదు, పసుపుసైన్యాన్ని చూసి పారిపోయారన్నారు. బాంబులకే భయపడని బ్లడ్ మనది, బెదిరింపులకు భయపడతామన్నారు. చంద్రబాబు, పవన్ను చూస్తే జగన్కు భయమన్నారు. నన్ను చూసినా జగన్కి భయమేన్నారు. అందుకే చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు బంధించారని ఆయన విరుచుకుపడ్డారు. 53 రోజులు నిజాన్ని బంధించారు కానీ ఆఖరికి నిజమే గెలిచిందన్నారు. విజనరీ అంటే చంద్రబాబు, ప్రిజనరీ అంటే జగన్ది ఆయన దుయ్యబట్టారు. జగన్ ఈ మధ్య పేదలకు- పెత్తందార్లకు మధ్య యుద్ధం అంటున్నారు. లక్ష కోట్లు దోచిన వారు, లక్ష రూపాయల చెప్పులు వేసుకునే వారు, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగేవారు పేదవారా ? ఆయన ప్రశ్నించారు. జరగబోయేది జగన్ అహంకారానికి , ప్రజల ఆత్మగౌరవానికి మధ్య యుద్ధమన్నారు. జగన్ ఒక అప్పుల అప్పారావుని ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. ఎన్నికలకు ముందు ఒక ఛాన్స్ అని ముద్దులు పెట్టి, అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని ఆయన దుయ్యబట్టారు.

# పేద వర్గాలకు ఉన్నత విద్య

≫ దేవుడి దయతో ఈ రోజు విదేశీవిద్యాదీవెనకు తోడుగా మరో మంచి కార్యక్రమంగా జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాన్ని అమలులోకి తెచ్చామన్నారు. మంచి కాలేజీల్లో సీట్లు వచ్చి కూడా అంతంత డబ్బులు అక్కడికి వెళ్లి కట్టలేంటే కట్టలేని పరిస్థితుల్లో ఉంటూ, ఆ స్తోమత లేని రాష్ట్ర విద్యార్థులకు విదేశాల్లో చదువులకు ఒక వరంలా జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం అన్ని రకాలుగా తోడ్పాటు నిస్తుందన్నారు. వారికి ఒక భరోసా ఇస్తుందన్నారు. గడిచిన 10నెల కాలంలో కేవలం జగన్న విద్యాదీవెన కింద 408 మంది విద్యార్థులకు అందించిన ఆర్థిక సాయం రూ.107.08 కోట్లు అన్నారు. జగన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణవర్గాలకు చెందిన పేద అభ్యర్థులకు అందిస్తున్నామన్నారు. మన దేశంలో ఎక్కడైనా ఉత్తీర్ణత సాధించినవ్వండి, వాళ్లు ఐఏఎస్లుగా మన రాష్ట్రంలోనే పోస్టింగ్ కావాలనుకుంటున్నారు. ఇక్కడ కూడా ఒక స్ఫూర్తిని అందించే కథలు రావాలన్నదే ప్రభుత్వ తపన అన్నారు. ఆ తాపత్రయంలో భాగంగా జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. కార్నిగిమెలన్ యూనివర్శిటీలో రూప అనే చెల్లెమ్మకు రూ.89లక్షలు కంప్యూటర్ సైన్స్, సాంబశివ అనే తమ్ముడికి న్యూయార్క్లో కంప్యూటర్ సైన్స్కు రూ.89లక్షలు, కొలంబియా విశ్వవిద్యాలయంలో ప్రకీర్తి ఇంజనీరింగ్ చదువుతున్నారు, రూ.75.87 లక్షలు ఫీజు అవుతుందన్నారు. ఇటువంటి వారు ఫీజు కట్టలేని పరిస్థితుల్లో 51వరకు ఉన్నారన్నారు. ఆటువంటి వారికి ప్రభుత్వ విదేశీ విద్యాదీవెన ద్వారా అండగా ఉంటుంద న్నారు. ప్రభుత్వ సాయం చేస్తున్న విద్యార్థుల్లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారు 45శాతం ఉండే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పిల్లలు 55శాతం మంది ఉన్నారు. సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్ష పాసైన వారికి రూ.1లక్ష, మెయిన్స్ ఉత్తీర్ణులయితే అదనంగా రూ.50వేలు అందిస్తున్నామన్నారు. దీని వలన తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన శిక్షణ, వారు సొంతంగా తర్ఫీదు కావడానికి ఆర్థికంగా తోడ్పాటు లభిస్తోందన్నారు. విదేశీ విద్యాదీవెనపథకాన్ని అత్యంత పారదర్శకంగా ఎక్కడా వివక్ష, లంచాలకు తావులేకుండా అమలు చేస్తున్నామన్నారు. క్యూఎస్ లేదా టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్లో ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలిచిన టాప్-50 విద్యాసంస్థల్లో సీటు వచ్చిన ఎవరైనా దరఖాస్తు పెట్టుకోవచ్చున్నారు. సాచ్యురేషన్ పద్ధతిలో ఎవరు దరఖాస్తు పెట్టుకున్నా, అర్హత ఉంటే వాళ్లకు సపోర్టు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలకు రూ.1.25 కోట్లు వరకు, ఇతరులకైతే రూ.1 కోటి వరకు చెల్లిస్తున్నామన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే పిల్లలకు, వారి విమాన చార్జీలు, వీసా చార్జీలు దగ్గర నుంచి మొదలు పెట్టి ప్రతి అడుగులోనూ వారిని చేయిపట్టుకుని నడిపిస్తు న్నామన్నారు.

చికాగో విశ్వవిద్యాలయం బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్లో ఎంబీఏ రూ.1.32కోట్లు, యూనివర్శిటీ ఆఫ్ మాంచెస్టర్లో ఎంఎస్ కింద రూ.1.02 కోట్లు, కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్ రూ.1.11 కోట్లు, న్యూయార్క్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ రూ.1.09 కోట్లు, ఇన్సీడ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫ్రాన్స్లో ఎంబీఏ రూ.88లక్షలు, యూసీ బర్కిలీలో ఎంఎస్ రూ.61లక్షల నుంచి రూ.2.06 కోట్లు వరకు ఫీజులు ఉన్నాయన్నారు. ఈ టాప్ 50 కాలేజీల్లో చదవాలంటే. ఫీజులు ఏ రకంగా ఉన్నాయన్నారు. ఎవరికైనా సీటు వచ్చినా సామాన్యుడు, పేదవాడు చదువుకునే పరిస్థితి ఉందా అనే అంశాన్ని ఈ ఉదాహరణ చెప్తాన్నారు. ప్రపంచ ప్రఖ్యాత కాలేజీలలో మన పిల్లలకు ఎవరికైనా సీట్లు వచ్చినా, సామాన్యుడికి, పేదరికంలో ఉండేవాళ్లకు ఇంత ఫీజులు కట్టి ఇలాంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో చదవడం సాధ్యమేనా? అన్నది మొట్టమొదట నేను ఈ పథకం గురించి ఆలోచించినప్పుడు నాకు తట్టిన మొదటి ఆలోచన ఇది అన్నారు. ఇటువంటి కాలేజీల్లో మన పిల్లలు చదివి బయటకు వస్తేనే. రేపు పొద్దున ప్రపంచాన్ని శాసించే విధంగా టాప్ మోస్ట్ కంపెనీలలో సీఈవోలుగా ఉద్యోగాలు చేసే స్థాయి వస్తుందన్నారు.

## తలావజ్జలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

### 'రామేశ్వరం కాకులు' కథా సంపుటికి పురస్కారం



**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త :** కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులను బుధవారం ప్రకటించారు. మొత్తం 24 భాషల సాహితీకారులను అవార్డులకు ఎంపిక చేసినట్లు అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు ప్రకటించారు. తెలుగు నుంచి రామేశ్వరం కాకులు... మరికొన్ని కథలు పుస్తకానికి ఈ అవార్డు వరించింది. లఘు కథల పుస్తకాన్ని తల్లవజ్జల పతంజలి శాస్త్రి రచించారు. కాగా, దేశవ్యాప్తంగా 24 భాషలకు సంబంధించి ఉత్తమమైనవిగా గుర్తించిన పుస్తకాలకు ఈ అవార్డులను ప్రకటించారు.



బుధవారం పివి సింధుకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మ సేవలో పివి సింధు

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 20, ప్రభాతవార్త :** దుర్గమ్మను బుధవారం పలు ఒలంపిక్, ప్రపంచ స్థాయి పతకాల విజేత భారత బాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు దర్శించుకున్నారు. ఆమెకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ కెఎస్ రామారావు అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# బాక్సర్ హుసాముద్దీన్‌కు అర్జున అవార్డు

≫ మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును భారత బ్యాడ్మింటన్ ద్వయం చిరాగ్ చంద్రశేఖర్‌శెట్టి-రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్‌లకు దక్కింది. అలాగే తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్‌కు అర్జున అవార్డు లభించింది. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీతో పాటు, మరో 24 మంది అర్జున అవార్డుకు ఎంపికయ్యారు.

కాగా క్రీడలు, ఆటల్లో అత్యుత్తమ ప్రదర్శన కావించిన ఆటగాళ్లన్లు ఎంపిక చేస్తారు. అలాగే ఒక క్రీడాకారుడు అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శనను కలిగి ఉండటమే కాకుండా, అవార్డును సిఫార్సు చేసిన సంవత్సరానికి ప్రతిభ కనపరచి ఉండాలి. ఇదే సమయంలో నాయకత్వ లక్షణాలను కూడా కలిగి ఉండాలి. అలాగే ద్రోణాచార్య అవార్డులకు సంబంధించి క్రీడాకారులు లేదా జట్లకు విజయవంతంగా శిక్షణ ఇచ్చి, అంతర్జాతీయ పోటీల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా చేసిన కోచ్‌లకు ఈ అవార్డును ఇస్తుంది.

**అర్జున అవార్డులకు ఎంపికైనా ఆటగాళ్లు వీరే..**

అర్జున అవార్డు గ్రహీతల్లో అర్చరీ నుండి ఓజాస్ ప్రవీణ్, అదితి గోపీచంద్ స్వామి, అథ్లెటిక్స్ నుండి శ్రీశంకర్, పారుల్ చౌదరి, బాక్సింగ్ నుండి మహ్మద్ హుసాముద్దీన్, చెస్ క్రీడాకారిణి వైశాలి, ఈక్వెస్ట్రియన్ ప్లేయర్ దివ్యకృతి సింగ్, గోల్ఫ్ నుండి దీక్షా దగర్‌లు ఉన్నారు. ఇక హాకీ క్రీడాకారులు కృష్ణ బహదూర్, సుశీలా చానులు, కబడ్డీ ప్లేయర్లు పవన్‌కుమార్, రీతూ నేగీ, ఖోఖో క్రీడాకారుడు నస్రీన్ కూడా అర్జున అవార్డులను పొందారు. లాన్ బౌల్స్ నుండి పింకి, షూటింగ్ క్రీడాకారులు ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, ఈశా సింగ్, స్క్వాష్ నుండి హరిందర్ పాల్ సింగ్ సంధూ, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి అహ్యాక ముఖర్జీ, రెజ్లింగ్ యోధులు అంతిమ్ పంగల్, నరోమ్ రోషిబినాదేవి, పారా అర్చరీ నుండి శీతల్ దేవి, అంధుల క్రికెట్ నుండి ఇల్లూరి అజయ్ కుమార్‌రెడ్డి, పారా కనోయింగ్‌కు సంబంధించి ప్రాచి యాదవ్‌లకు అర్జున అవార్డులు దక్కాయి.

**ద్రోణాచార్య అవార్డులు..**

దేశ వ్యాప్తంగా ద్రోణాచార్య అవార్డులకు ఎంపికైనా వారిలో రెజ్లింగ్‌లో లలిత్ కుమార్, చెస్‌లో ఆర్‌బి రమేశ్, పారా అథ్లెటిక్స్‌లో మహవీర్ ప్రసాద్ సైని, హాకీలో శివేంద్ర సింగ్, మల్లఖంబ్‌లో గణేష్ ప్రభాకర్‌తో పాటు, ద్రోణాచార్య అవార్డలలో అందచేసే లైఫ్ టైమ్ కేటగిరీ అవార్డులలో గోల్ఫ్ కోచ్ జస్కిత్ సింగ్ గ్రెవాల్, కబడ్డీ కోచ్ భాస్కరన్, టేబుల్ టెన్నిస్ కోచ్ జయంత కుమార్ పుషిలాల్ ఉన్నారు.

**ధ్యాన్‌చంద్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డులు..**

కాగా ధ్యాన్‌చంద్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డులు పొందిన వారిలో బ్యాడ్మింటన్ నుండి మంజూష కన్వర్, హాకీ నుండి వినీత్‌కుమార్ శర్మ, కబడ్డి నుండి కవితా సెల్వరాజ్‌లు ఉన్నారు.

# 26 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'


≫ధించి స్ఫూర్తిదాయకమైన మస్కట్‌ను మన శాప్ రూపొందించిందన్నారు. ఎంపిక చేసిన క్రీడలే కాకుండా ఇతర ఆటల్లో ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్నారు. ఆడుదాం, ఆంధ్రాలో క్రీడాకారులు తమ పేర్లు విధిగా నమోదు చేసుకోవాలన్నారు. మనం పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి పాఠశాలల్లో క్రీడా స్ఫూర్తిని కలిగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆడుదాం. ఆంధ్రాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. మన రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులంతా ఈ కార్యక్రమం గురించి మరింత ప్రచారం సాగించాలన్నారు. మట్టిలో మాణిక్యాలు వంటి క్రీడాకారులను వెలుగులోకి తీసుకుని వచ్చే ప్రయత్నంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పర్యాటక, సాంస్కృతిక, క్రీడాశాఖ మంత్రి ఆర్ కే రోజా సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, శాప్ చైర్మన్ మైరెడ్డి సిద్దార్థరెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, క్రీడాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రద్యుమ్న, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పి. కోటేశ్వరరావు, శాప్ వీసీ అండ్ ఎండీ హెచ్ ఎం ధ్యానచంద్, అంతర్జాతీయ క్రీడాకారులు అంబటీ రాయుడు, పీ వీ సింధుకిడాంబి శ్రీకాంత్, సాకేత్ మైనేని, వి జ్యోతి సురేఖ, ఎస్‌కె జఫ్రీన్‌లతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

# రైతుల మహాధర్నా

≫మాట్లాడుతూ.. తుంగభద్ర జలాశయంలో నీళ్లు ఉన్నా పంటలకు నీళ్లు ఇవ్వడం లేదని, అధికారులు మేల్కొని కాలువకు నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఇసుక దోపిడి చేయడం కోసం నీళ్లు వదులుతారు కానీ పంటలకు నీళ్లు ఇవ్వడం లేదని తాడిపత్రి వైఎస్సార్సీ ఎమ్మెల్యేను విమర్శించారు. నార్త్ కెనాల్ కింద పెద్దవడుగూరు, పామిడి, యాడికి ప్రాంతానికి నీరొస్తాయన్నారు. ఈ ప్రాంతానికి రావాల్సిన నీటిని ఇతర ప్రాంతాలకు మళ్లించారని జెసి అస్మిత్‌రెడ్డి ఆరోపించారు. సాగు నీరు రాక పత్తి రైతులను నష్టపోయారని, ఇప్పుడు మిర్చి రైతులు కూడా నష్టపోతున్న విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలన్నారు. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. మా ప్రాంత ప్రజా ప్రతినిధి జనవరి 10 వరకు సాగునీరు వస్తాయని ముందుగా చెప్పడం వల్లే రైతులు పంటలు వేసుకున్నారని, అప్పులు తెచ్చి పంటలువేశారన్నారు. ఇప్పుడు సాగునీరు రాకపోవడంవల్ల మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని పంట నష్ట పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# వైకుంఠ ఏకాదశికి భారీ ఏర్పాట్లు

≫ 22వతేదీ మధ్యాహ్నం 2గంటల నుండి 4,23,500 టోకెన్లు జారీచేస్తారు. తిరుమల స్థానికులకు 5వేల టోకెన్లు మంజూరుచేస్తారు. 23వతేదీ నుంచి జనవరి 1వతేదీ వరకు తిరుమలేశుని ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు, వృద్ధులు, ఎన్ఆర్ఐలు దర్శనాలను రద్దుచేశారు. దర్శన టోకెన్లు లేని భక్తులు తిరుమలకు చేరుకోవచ్చు. తలనీలాలు సమర్పించి ఇతర సందర్శనీయ ప్రాంతాలను దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన భక్తులు దర్శన సమాయానికి ఆ రోజు మాత్రమే ఆలయంలోనికి చేరుకోవాల్సి ఉంటుంది.



బుధవారం మండవల్లి మండలంలో పల్టీ కొట్టిన ఆర్టీసీ బస్సు

# ఆర్టీసీ బస్సు బోల్తా.. ఇద్దరు మృతి

**ఏలూరు జిల్లా మండవల్లి డిసెంబరు 20 (ప్రభాతవార్త):** ఏలూరు డిపో నుండి కైకలూరు వస్తున్న ఆర్టీసీ బస్సు బుధవారం ఏలూరు జిల్లా మండవల్లి మండలంలోని కాకతీయనగర్‌లో అదుపు తప్పి బోధిలోనికి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించారు.

పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఏలూరు డిపో నుండి కైకలూరు వస్తున్న ఆర్టీసీ బస్సు మండవల్లి మండలంలోని కాకతీయ నగర్ వద్ద ఎదురుగా వస్తున్న మోటర్ సైకిల్‌ని తప్పించబోయి మరోక మోటర్ సైకిల్ ని డీ కొట్టి అదుపు తప్పి పల్టి కొట్టిందన్నారు. బస్సులో 65 మంది ప్రయాణికులు ఉండగా బైరవపట్నం గ్రామానికి చెందిన చింతా శ్రీదేవి ద్విచక్ర వాహన దారుడు ఇరువురు మృతి చెందినట్లు పూర్కొన్నారు.

క్షతగాత్రులను 108 ఆటోల ద్వారా కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఘటనా స్థలానికి కైకలూరు సిఐ కృష్ణకుమార్, మండవల్లి ఎస్సై రామకృష్ణలు హుటాహుటిన చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:20/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 562707
2nd Prize Rs.7000/- 23294
3rd Prize Rs.3500/-
03512 12774 25331 38772 40539
49457 53934 69607 74457 75383
4th Prize Rs.200/-
2642 2690 3411 4815 5940 6981 7799
8388 8803 9028
5th Prize Rs.100/-
1336 4222 4794 5019 5346 8309 9217
9447 9862 9910
6th Prize Rs.50/-
0294 1439 3138 4504 6166 7715 9515
0310 1455 3211 4572 6177 7925 9541
0311 1922 3229 4652 6256 8164 9617
0392 1942 3302 4742 6286 8255 9649
0395 2072 3380 4750 6303 8282 9686
0654 2136 3481 4810 6774 8303 9793
0744 2147 3536 4846 6879 8724 9804
0807 2153 3722 4893 6889 8807 9868
1012 2366 3949 5098 7175 9010 9884
1106 2801 4098 5371 7268 9177 9977
1123 2899 4259 5749 7314 9196
1140 2963 4304 5817 7493 9365
1159 2994 4317 5865 7533 9403
1339 3031 4337 5898 7542 9481
1376 3130 4484 6142 7652 9485

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 231822
2nd Prize Rs.7000/- 43968
3rd Prize Rs.3500/-
18531 36740 45743 46220 48966
71658 87086 90636 93678 96026
4th Prize Rs.200/-
0186 0823 1103 1189 3258 3330 3422
5448 6818 6877
5th Prize Rs.100/-
0153 1069 2114 3207 3261 3701 3939
5666 5696 8117
6th Prize Rs.50/-
0120 1357 3765 4856 5825 7331 8583
0196 1366 3781 4871 5850 7332 8877
0313 1567 3805 4931 5852 7398 9254
0329 1569 3851 4979 5898 7425 9255
0371 2098 3864 5209 6202 7481 9329
0653 2320 3963 5272 6328 7579 9429
0706 2431 4090 5293 6396 7753 9606
0925 2458 4183 5320 6406 7890 9681
1017 2583 4204 5382 6526 7929 9689
1029 2940 4273 5537 6599 8145 9916
1106 3081 4330 5571 6615 8215
1145 3384 4466 5652 6665 8363
1181 3412 4493 5680 6775 8373
1204 3628 4794 5780 6954 8468
1279 3647 4806 5810 7071 8469

### ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:20/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 778571
2nd Prize Rs.7000/- 50994
3rd Prize Rs.3500/-
13146 15658 33449 33804 41331
47487 54471 60057 61836 85365
4th Prize Rs.200/-
0206 1140 3288 3797 5123 6562 6892
7139 9197 9891
5th Prize Rs.100/-
0063 0943 1511 4106 6466 6525 6834
6893 7195 9979
6th Prize Rs.50/-
0140 1892 3879 4718 6345 7436 9327
0308 1992 3907 4832 6430 7447 9358
0908 2024 3970 4906 6476 7474 9392
0947 2462 3981 4910 6484 7569 9394
1216 2527 3998 5165 6563 7655 9498
1428 2631 4031 5200 6687 7792 9511
1437 2809 4043 5267 6783 8370 9575
1488 2937 4160 5381 6817 8399 9666
1512 2961 4318 5395 6832 8616 9731
1549 3023 4349 5492 6969 8685 9884
1578 3403 4382 5754 7077 8929
1694 3501 4396 5916 7143 8977
1714 3588 4424 6061 7296 9227
1770 3677 4506 6222 7365 9257
1810 3736 4629 6289 7391 9292

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 651159
2nd Prize Rs.7000/- 53022
3rd Prize Rs.3500/-
00922 23316 25944 36725 41908
48689 65821 68167 78019 99191
4th Prize Rs.200/-
0061 0486 1281 3067 4926 5796 6946
8804 9451 9547
5th Prize Rs.100/-
1148 1214 1590 5926 6699 6868 7140
7415 8853 9825
6th Prize Rs.50/-
0005 1118 2509 3864 6309 7633 8836
0221 1143 2823 4103 6368 7641 9043
0225 1256 2828 4110 6526 7706 9076
0348 1324 2830 4527 6581 7842 9278
0401 1417 2882 4555 6687 7933 9611
0430 1420 2909 4572 6706 7935 9621
0525 1617 2960 4648 6811 8227 9788
0625 1783 2963 4963 6840 8238 9797
0628 1825 2983 5035 7093 8381 9894
0703 1943 3128 5468 7130 8393 9901
0878 1977 3178 5512 7149 8438
0952 2068 3354 5634 7160 8482
0977 2367 3415 5658 7412 8503
0979 2403 3690 5831 7454 8631
1015 2437 3752 6071 7485 8703

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:20/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 199180
2nd Prize Rs.7000/- 00707
3rd Prize Rs.3500/-
08943 11049 20833 35017 58840
64171 64749 69831 75371 90678
4th Prize Rs.200/-
1952 4150 4501 5329 5987 6403 7067
7282 7573 8277
5th Prize Rs.100/-
1685 1772 2131 2281 2862 3624 6496
8566 9381 9510
6th Prize Rs.50/-
0087 1374 3059 4349 6107 7679 9244
0269 1599 3097 4647 6124 7695 9329
0325 1737 3104 4661 6281 7714 9431
0461 1760 3331 4717 6400 7741 9449
0577 1790 3537 4733 6609 7835 9632
0740 2077 3663 4769 6627 8170 9703
0801 2100 3815 4946 6667 8187 9718
0806 2207 3860 4947 6771 8348 9806
0872 2528 3879 5178 6864 8442 9838
0908 2567 3881 5182 6945 8573 9861
0921 2597 3886 5439 7168 8582
0979 2665 3958 5469 7337 8599
1042 3014 3985 5485 7462 8711
1164 3019 4018 5583 7571 8853
1241 3031 4323 6017 7609 8886

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 719868
2nd Prize Rs.7000/- 62772
3rd Prize Rs.3500/-
16682 19483 36308 39670 41802
49434 82426 92231 97940 99797
4th Prize Rs.200/-
0513 1362 1796 1958 4000 4832 6324
7446 8335 9564
5th Prize Rs.100/-
0547 2855 3255 3376 6256 6281 6872
6971 7766 8622
6th Prize Rs.50/-
0058 1834 3306 4557 6582 8010 9402
0230 1954 3472 4769 6591 8173 9405
0587 1957 3552 4821 6721 8229 9526
0654 2033 3553 4830 6731 8551 9571
0756 2202 3658 5102 6761 8559 9642
0823 2234 3760 5111 7100 8601 9674
0832 2300 3777 5273 7104 8639 9860
0917 2453 3863 5278 7238 8710 9867
0979 2606 3918 5366 7344 8711 9937
1178 2619 3925 5448 7416 8828 9988
1192 2752 3980 5461 7450 8874
1289 3019 4026 5582 7517 8882
1315 3112 4274 5912 7740 9116
1577 3181 4451 6054 7797 9297
1677 3253 4481 6451 7926 9314

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:20/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 629205
2nd Prize Rs.7000/- 27576
3rd Prize Rs.3500/-
02242 20532 22180 38906 43908
53976 55623 65299 71107 80754
4th Prize Rs.200/-
0313 1542 2975 3006 3439 5470 5716
7478 8811 9918
5th Prize Rs.100/-
0562 2011 3218 3436 4119 4459 7859
8294 8763 9734
6th Prize Rs.50/-
0170 1554 2852 3761 5703 7571 9137
0433 1566 2940 3768 5760 7587 9160
0474 1687 2968 3859 5806 7627 9288
0725 1740 2997 3925 5822 7682 9404
0781 1835 3102 4342 5828 7727 9445
0787 1898 3189 4354 6097 7904 9448
0804 2065 3194 4510 6513 8188 9467
0855 2136 3240 4522 6530 8197 9687
0922 2171 3283 4585 6749 8212 9753
1047 2237 3306 4865 6777 8393 9926
1096 2385 3391 4958 6934 8579
1118 2554 3475 5245 7319 8767
1140 2564 3520 5250 7384 8937
1435 2672 3650 5487 7475 8941
1526 2768 3667 5570 7520 8978

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 546808
2nd Prize Rs.7000/- 68088
3rd Prize Rs.3500/-
02561 12796 19127 30831 43900
53135 56699 69063 76016 82652
4th Prize Rs.200/-
1140 2441 2953 3093 3165 4069 4187
6404 7528 9037
5th Prize Rs.100/-
1432 4963 6235 6236 6855 6977 7223
8565 8912 9076
6th Prize Rs.50/-
0013 1121 2714 4200 5945 7487 8907
0075 1185 2786 4368 5957 7858 8978
0094 1236 2804 4584 5981 8111 9079
0133 1557 2888 4710 6152 8282 9250
0295 1583 3001 4753 6260 8380 9259
0345 1619 3153 4831 6307 8457 9535
0445 1657 3301 4951 6453 8601 9577
0457 1712 3330 5009 6476 8702 9751
0752 1721 3700 5282 6528 8720 9928
0810 2320 3749 5315 6823 8760 9949
0818 2510 3799 5405 6905 8816
0851 2515 3918 5572 7181 8844
0959 2532 3981 5787 7216 8849
1104 2553 4084 5798 7245 8864
1106 2637 4141 5820 7460 8878

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:20/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 522863
2nd Prize Rs.7000/- 49664
3rd Prize Rs.3500/-
08182 15107 27201 44863 54737
62625 71233 80886 85783 87908
4th Prize Rs.200/-
0516 2250 4543 4709 5520 6113 6398
6893 7037 8482
5th Prize Rs.100/-
0503 1959 2267 2794 4448 6250 6980
7865 8507 8765
6th Prize Rs.50/-
0014 1111 2603 3815 4892 7109 8805
0071 1175 2627 3917 4956 7128 8853
0075 1196 2762 3976 5170 7179 9167
0306 1437 2834 4081 5265 7210 9223
0338 1492 2868 4219 5314 7280 9334
0342 1525 2902 4296 5317 7514 9420
0370 1626 2966 4326 5423 7769 9564
0447 1638 3208 4354 5534 7791 9806
0459 1666 3317 4409 5587 7828 9883
0512 1972 3347 4426 5939 7974 9959
0569 2040 3452 4433 6225 7997
0709 2119 3524 4607 6472 8080
0759 2261 3529 4640 6885 8396
1022 2451 3534 4735 6960 8498
1032 2510 3781 4807 7093 8537

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 734991
2nd Prize Rs.7000/- 56136
3rd Prize Rs.3500/-
02176 10716 33036 42328 49427
52745 57564 67316 86735 91699
4th Prize Rs.200/-
1940 2420 3364 3893 4624 5302 7331
8215 8646 8813
5th Prize Rs.100/-
0027 0475 1542 1722 1734 2042 3241
5364 6994 7607
6th Prize Rs.50/-
0044 1502 2421 4402 5968 7461 8863
0260 1504 2467 4405 6097 7625 8964
0286 1580 2483 4459 6248 7875 9002
0316 1594 2803 4646 6317 7886 9194
0360 1638 2824 4763 6462 7986 9198
0477 1739 2982 4795 6495 8007 9422
0507 1802 2996 4980 6535 8206 9563
0578 1865 3093 4992 6554 8243 9739
0685 1903 3234 5043 6892 8261 9783
1034 2160 3272 5588 6980 8301 9994
1208 2161 3604 5713 7133 8466
1235 2174 4092 5811 7273 8623
1327 2210 4263 5871 7357 8625
1342 2286 4265 5872 7425 8696
1402 2399 4362 5901 7426 8851

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:20/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 735946
2nd Prize Rs.7000/- 68148
3rd Prize Rs.3500/-
13265 13667 24283 35321 46690
57234 68633 79852 81876 92545
4th Prize Rs.200/-
1075 1620 3234 4463 4518 4734 5926
7268 7804 9176
5th Prize Rs.100/-
0342 0918 1018 1112 2475 6393 7230
7520 7678 9198
6th Prize Rs.50/-
0018 1193 3071 4555 6134 7269 8843
0172 1300 3228 4680 6270 7493 9027
0187 1491 3229 4686 6281 7581 9104
0326 1711 3267 4827 6373 7590 9213
0411 1729 3310 4841 6660 7811 9330
0576 1832 3356 4850 6685 7904 9616
0687 2215 3370 4878 6700 7934 9652
0719 2424 3521 4985 6734 8008 9787
0759 2513 3562 5045 6806 8101 9926
0830 2569 3614 5144 6846 8274 9933
0857 2582 4038 5292 7022 8303
0900 2634 4284 5529 7054 8432
0908 2888 4412 5535 7071 8774
0957 2971 4461 5561 7095 8810
1048 3024 4523 5816 7181 8842

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 523310
2nd Prize Rs.7000/- 78208
3rd Prize Rs.3500/-
12632 23662 34848 45324 45949
56293 67741 78655 89540 91211
4th Prize Rs.200/-
0151 0950 2343 3015 4653 5229 5633
7517 8782 9419
5th Prize Rs.100/-
1421 2239 2792 2826 3764 5090 7064
8088 8602 9296
6th Prize Rs.50/-
0462 1893 3171 5000 6723 7927 9154
0506 1918 3248 5098 6952 7940 9248
0523 1933 3384 5109 6961 7963 9359
0605 2067 3629 5214 7083 8006 9401
0633 2154 3661 5245 7085 8023 9530
0750 2171 3670 5403 7092 8176 9546
0834 2195 3773 5443 7140 8329 9705
0889 2458 3809 5484 7157 8365 9717
0983 2557 3857 5888 7239 8367 9847
1053 2672 3859 6006 7313 8533 9882
1313 2805 3908 6331 7433 8692
1318 3079 3940 6483 7491 8717
1507 3097 4927 6564 7553 8772
1534 3109 4949 6604 7745 8823
1596 3133 4975 6675 7809 8947

## వారం - వర్జ్యం

తేది : 21-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
నవమి ఉ.9.37, రేవతి రా.10.08,
వ.ఉ.10.33-12.06, దు.ఉ.10.14-10.58,
2) మ.2.40-3.25
శుభసమయం లేదు, మూల కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కళా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. స్వల్ప ధనలాభ సూచన.

**వృషభం :** పరపతికలిగిన వారితో పరిచయాలు ఉపకరిస్తాయి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**మిథునం :** ఆదాయ వ్యయాలలో సమతుల్యత లోపించకుండా జాగ్రత్త వహించండి. ధనలాభం.

**కర్కాటకం :** టీం వర్క్ను టీం స్పిరిట్‌తో పూర్తి చేస్తారు. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం.

**సింహం :** అవసరాలకు తగినంతగా ధనాన్ని సమకూర్చుకోగలుగుతారు.

**కన్య :** జీవితభాగస్వామితో స్వల్పమైన వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. వాహన యోగం.

**తుల :** ప్రయాణాలు, చర్చలు మొదలైన అంశాలతో కాలయాపన చేస్తారు. ఏకాంతాన్ని కోరుకుంటారు.

**వృశ్చికం :** క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని అలవరచుకోవడానికి శ్రీకారం చుడతారు.

**ధనుస్సు :** పనులను విజయపథంలో నడిపించడానికి పట్టుదలను కలిగి ఉంటారు.

**మకరం :** ప్రత్యర్థి వర్గంపై విజయాన్ని సాధిస్తారు. సౌమ్యమైన ప్రవర్తన కలిగి ఉంటారు.

**కుంభం :** పాత ఋణాలను కొంతవరకుత తీరుస్తారు. చిరుతిండ్లను ఇష్టపడతారు.

**మీనం :** ఆచితూచి వ్యవహరిస్తారు. అయినప్పటికీ మానసికంగా శారీరకంగా వత్తిడికి లోనవుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఈ పండక్కి 'ఈగల్' అలరిస్తుంది: రవితేజ

మాస్ మహారాజా రవితేజ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ ఈగల్.. ప్రమోషన్స్ జోరుగా సాగు తున్నాయి.. టీజర్,ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఈరెండూ రవితేజను మునుపెన్నడూ లేని మాస్, యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో చూపించాయి.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. టాలీవుడ్ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించింది.. ఈసినిమా ట్రైలర్‌ను బుధవారం లాంచ్ చేశారు.. పోలీసులు, గ్యాంగ్‌స్టర్లు, నక్సలైట్లకు కూడ మోస్ట్ వాంటెడ్ అయిన వ్యక్తిగ గురించితెలుసుకోవాలనే ఆసక్తితో ఉన్న అనుపమ పరమేశ్వరన్, నవదీప్‌తో సీరియస్‌గా మాట్లాడతున్న సన్నివేశంతో ట్రైలర్ ప్రారంభమైంది.. రవితేజ రెండు విభిన్న గెటప్‌ల్లో వైవిధ్యం చూపించారు.. రవితేజ మాట్లాడుతూ, ఈగల్‌కు అద్భుతమైన సౌండ్ దావ్‌జాంద్ ఇచ్చాడని, కచ్చితంగా ప్రేక్షకులు కొత్త అనుభూతిని ఫీలవుతారని తెలిపారు. కార్తీక్ రూపంలో మరో మంచి దర్శకుడు రాబోతున్నాడని అనానరు. సినిమా చాలా బాగుందని, తనకి మంచిపేరు వస్తుందన్నారు... హీరోయిన్లు కావ్య, అనుపమ చక్కగా నటించారన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాహోం ప్రొడక్షన్ లాంటిదన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ గారితో మరోక చిత్రం స్టార్ట్ చేయబోతున్నామని తెలిపారు.. దీంతో కలిసి హ్యాట్రిక్ అయిపోవాలని కోరుకుంటున్నానని అన్నారు. నవదీప్, అవసరాల చక్కగా నటించారని అన్నారు. అజయ్‌ఘోష్ గారి పాత్రలో ఇందులో మరో హైలెట్ అన్నారు. తాను తెగ ఎంజాయ్ చేశానన్నారు.. థియేటర్లలో కలుద్దామని, జనవరి 13న కుమ్మద్దాం అని అన్నారు. నిర్మాత విశ్వప్రసాద్ మాట్లాడుతూ, గత ఏడాది రవితేజతో ధమాకా అనే బ్లాక్‌బస్టర్ తీశామన్నారు. ఈగల్‌లో మీకు కావాల్సిన యాక్షన్, ఎమోషన్, విజువల్స్ అన్నీ ఉంటాయన్నారు. జనవరి 13న అందరూ థియేటర్లలో చూడాలని కోరుతున్నామన్నారు.. కార్యక్రమంలో అనుపమ పరమేశ్వర్, దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని, కావ్యా థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల తదితరులు మాట్లాడారు. ఈగల్ మూవీ వచ్చేఏడాది జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.



# ఉడిపిలో 'తండేల్' రెగ్యులర్ షూటింగ్

యువసామ్రాట్ నాగచైతన్య, సక్సెస్‌ఫుల్ దర్శకుడు చందూ మొండేటి, ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న హైబడ్జెట్ చిత్రం తండేల్... కొద్ది రోజుల క్రితం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. బుధవారం ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ఉడిపిలో ప్రారంభమైంది.. యాక్టర్స్ అందరూ పాల్గొంటున్న ఈ కీలకషెడ్యూల్‌లో చిత్ర యూనిట్ టాకీ, యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరిస్తోంది.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ కర్ణాటకలోని మల్పే



పోర్ట్ (ఉడిపి)లో జరుగుతోంది.. నాగచైతన్యతోపాటు ఫైటర్స్‌పై యాక్షన్ సీక్వెన్స్ తీస్తున్నారు.. నాగచైతన్య ఈచిత్రంలో మత్స్యకారునిగా నటిస్తున్నారు. కండలు తిరిగిన దేహం కోసం కొన్ని నెలలుగా చాలా హార్డ్‌వర్క్‌చేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో రగ్గడ్ లుక్‌లో కన్పించారు. యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో నాగచైతన్య సరసన సాయిపల్లవి నటిస్తోంది.. తండేల్ పూర్తిగా భిన్నమైన నేపథ్యంలో సాగే ప్రేమకథ... అత్యున్నత సాంకేతిక నిపుణులు ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు... కథలో సంగీతానికి మంచి స్కోప్ ఉంది. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ప్రేమకథను అందంగా తీర్చిదిద్దుతున్నారు.

# స్టార్ డైరెక్టర్లచే 'సర్కారు నౌకరి' ట్రైలర్ రిలీజ్

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయంఅవుతున్న సినిమా సర్కారు నౌకరి. ఈచిత్రంలో భావన హీరోయిన్‌గా నటిస్తోంది. సర్కారు నౌకరి చిత్రాన్ని ఆర్కే టెలిషో బ్యానర్‌పై దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మిస్తున్నారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తునాననరు.. సర్కారు నౌకరి సినిమా న్యూఇయర్ సందర్భంగా వచ్చే జనవరి 1న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం బుదవారం హైదరాబాద్‌లో జరిగింది. దర్శకుడు వివన్ ఆదిత్య, రైటర్ బివిఎస్ఎన్‌రవి, సినిమా టీం పాల్గొన్నారు. రాఘవేంద్రరావు మాట్లాడుతూ, తాను దర్శకుడిగా ఏడాదికి ఏడెనిమిది సినిమాలు చేసిన సందర్భాలున్నాయని తెలిపారు. ఇపుడు ట్రెండ్ మారిందన్నారు. శేఖర్ కమ్ముల, అనిల్ రావిపూడి లాంటి దర్శకుడు



రెండేళ్లు,మూడేళ్లుకు సినిమాలు చేస్తున్నారన్నారు.. అయినా వారి సినిమాల కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తూనే ఉన్నా రన్నారు అంటే శేఖర్ , అనిల్ ప్రేక్షకుల్ని ఎంతగా తమ దర్శకత్వ ప్రతిభతో ఆకట్టుకుం టున్నారో అర్థంచేసుకోవచ్చున్నారు.. ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్న ఆకాష్ కూడ హీరోలా అలాంటి మంచి పేరుతెచ్చుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈసినిమా అతని పెర్ఫామెన్స్ చూసిన తర్వాత మరో హీరో ఈ కథకు న్యాయం చేయలేడు అన్పించిందన్నారు.అలాగే హీరోయిన్ భావన నట మీద ఆసక్తిగల అమ్మాయి అన్నారు. ఆమె నటనచూస్తే మహానటి సావిత్రిలా పేరు తెచ్చు కుంటుది ..అన్పించిందన్నారు.. పంచతంత్ర కథలు చూశాక శేఖర్‌ను పిలిచి చెక్ ఇచ్చానని, ఆయన షాక్ అయ్యాడన్నారు.. సర్కారు నౌకరి కు మంచిటీం దొరికిందన్నారు.. మ్యూజిక్ సందీప్ బింబిసార సినిమాకు కీరవాణి వద్ద పనిచేశాడన్నారు.. ఈసినిమాకు మంచి సంగీతం అందించాడని అన్నారు. సర్కారు నౌకరి అందరినీ నచ్చేలా ఉంటుందన్నారు.. దర్శకుడిగా నా జీవితంలో పెద్ద తృప్తి ఏంటంటే అన్నమయ్య లాంటి భక్తిరస కథలు సహాల అన్నిరకాల సినిమాలు చేయాగలిగానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అనిల్‌రావిపూడి, శేఖర్ మ్ముల, తనికెళ్ల భరణి, డైరెక్టర్, రైటర్ బివిఎస్ఎన్ రవి, దర్శకుడు వివన్ ఆదిత్య, లిరిక్ రైటర్ సిరాశ్రీ, సింగర్ సునీత, చిత్ర దర్శకుడు గంగనమోని శేఖర్, సంగీత దర్శకుడు సందీప్ పీసపాటి,హీరో ఆకాష్, హీరోయిన్ భావన తదితరులు మాట్లాడారు.

# అడివి శేష్, శ్రుతిహాసన్ మూవీకి 'డకాయిట్' టైటిల్

అందరినీ ఆకట్టుకుంటున్న విజువల్ అసెట్స్‌తో ప్రేక్షకుల్లో చాలా క్యూరియాసిటీ పెంచిన అడివిశేష్, శ్రుతిహాసన్ మెగా పాన్‌ఇండియా యాక్షన్‌డ్రామా మేకర్స్..ఈచిత్రం టైటిల్‌ను రివీల్‌చేశారు.. ఈ చిత్రానికి డకాయిట్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పెట్టారు.. అడివిశేష్, శ్రుతిహాసన్ గన్స్‌తోకన్పిస్తున్న అనౌన్స్‌మెంట్ పోస్టర్, సెన్సేషనల్ టీజర్‌ను షేర్‌చేశారు. ఇందులోహై ఆక్టేన్ ఫేస్ ఆఫ్‌లో తలపడుతున్నట్టు కన్పించారు. ఇది డకాయిట్ ఇంటెన్స్ వరల్డ్‌ను ప్రేక్షకులను పరిచయం చేస్తుంది.. ఈమెగాప్రాజెక్టును అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు.. సునీల్ నారంగ్ సహనిర్మాత.. ఈచిత్రాన్ని హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలంలో





చిత్రీకరిస్తున్నారు. అడివిశేష్, శ్రుతిహాసన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న డకాయిట్ ఇద్దరు మాజీ ప్రేమికుల నేపథనయంలో సాగే గ్రిప్పింగ్ స్టోరీగా రూపొందుతోంది.. వారు తమ జీవితాలను మార్చటానికి వరుస దొంగతనాలు చేయటానికి ఏకం కావాలి.. దర్శకుడిగా షానెల్ డియోకు ఇది తొలి చిత్ర.. అడివిశేష్ మాట్లాడూత, ప్రేక్షకులకు ఈచిత్రం గొప్ప అనుభూతిని పంచుతుంది.. ప్రేక్షకులు బిగ్‌స్క్రీన్‌పై ఎన్నడూ చూడని సరికొత్త ప్రపంచాన్ని షానీల్ డియో అద్భుతమైన విజన్‌తో రూపొందిస్తున్నారని ప్రశంసించారు.. అడివిశేష్, షానీల్ డియో ఈచిత్రానికి కథ,స్క్రీన్‌ప్లే అందించారు. షానీల్‌డియోకు గొప్ప విజన్ ఉందని, అందరినీ ఆకట్టుకునే చాలా స్టైలిష్ ఎంటర్‌టైనర్ ఇది అన్నారు.. ఇంటెన్స్ క్యారెక్టర్స్‌లో భారతదేశంలోని అరుదైన ప్రాంతాలు, గ్రామాలు, పట్టణాల నేపథ్యంలో సరికొత్తగా అనుభూతిని పంచబోతోందన్నారు.. డకాయిట్ ప్రేక్షకుల మనసుల్ని గెలుచు కుంటుందని నమ్ముతున్నానని అన్నారు. 2022లో ప్రశంసలు పొందిన మేజర్ తర్వాత అడివి శేష్‌కు వరుసగా రెండో హిందీ చిత్రమిది. డకాయిట్‌ని అరుదైన కథ అని చెప్పిన శ్రుతిహాసన్ ఈచిత్రంలో భాగమైనందుకు చాలా సంతోషిస్తున్నానని అన్నారు.. అడివి శేష్ క్షణం , గూఢచారితో సహా పలు తెలుగు బ్లాక్‌బస్టర్లకు ఫొటోగ్రఫీ అందించిన తర్వాత డకాయిట్ దర్శకుడిగా అరంగేట్రం చేయటానికి సరైన చిత్రంగా భావిస్తున్నట్టు షానీల్ డియో తెలిపారు.. డకాయిట్ ఇంటెన్స్ ఎమోషన్‌తో కూడిన యాఓన్ డ్రామా... మా టీజర్ ప్రేక్షకుల కోసంమేం సిద్ధం చేసిన పెద్ద ప్రపం చం తాలూకు చిన్న ప్రివ్యూ మాత్రమే అని, అడివి శేష్, శ్రుతిహాసన్‌గారు లాంటి అత్యుత్తమ నటులతో పనిచేయటం గౌరవంగా భావిస్తున్నానని ఈ కొలాబరేషన్ అద్భుతంగా ఉంటుందన్నారు. డకాయిట్ త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది.




# ఆసక్తికరంగా 'ఇవిఓఎల్' ట్రైలర్

ఆసక్తికరమైన కథకథనాలతో రూపొందించిన చిత్రం 'ఇవిఓఎల్'.. ఈచిత్రానికి నిర్మా త, దర్శకుడు రామ్ యోగి వెలగపూడి ఈసందర్భంగా మాట్లాడారు. సూర్య శ్రీనివాస్, శివ బొడ్డురాజు, జెనిఫర్ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్లుగా నటించిన సినిమా 'ఇవిఓఎల్ (ఎల్ఓవిఇ)ని రివర్స్‌లో చూస్తే..లవ్. ఈ మూవీ ఒక రివర్స్ లవ్ స్టోరీగా ఉంటుందన్నారు.. ఈకాలంలో జరుగుతున్న నిజసంఘటనలు జీవితాల ఆధారంగా తెరకెక్కించినట్టు తెలిపారు. ఇద్దరు స్నేహితుల మధ్య జరిగే రహస్య ఒప్పందం ఆధారంగా తెరకెక్కిన చిత్రమన్నారు.. ఈకాలంలో జరుగుతున్న యదార్థ సంఘటనల ఆధారంగా బోల్డ్‌సీన్స్‌తో రియలిస్టిక్ సినిమాగా తెరకెక్కించామన్నారు.. కథ, ఈసినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు.. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగా ఉంది... సినిమాపై ఆసక్తి పెంచుతోంది. సూర్య శ్రీనివాస్, శివ బొడ్డురాజు, జెనిపర్ ఇమ్మాన్యుయేల్ తదితరులు ప్రధాన తారాగణంగా నటించారు.



**పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ టైటిల్‌పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ సలార్ పార్ట్1 సీజ్‌ఫైర్... హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రముక దర్శకుడు ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించారు.. ఈసినిమా డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది... సలార్ సీజ్‌ఫైర్ మూవీ జర్నీ గురించి హోంబలే ఫిల్మ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు.**

**సలార్ జర్నీ ఎలా ప్రారంభమైంది?**

మేం సలార్ సినిమాను 2021లో ముహూర్తం పెట్టి స్టార్ట్ చేశాం... కానీ తర్వాత కోవిడ్ వచ్చింది.. రెండు వేరియంట్‌న కారణంగా సినిమా షూటింగ్ స్టార్ట్ అవ టానికి

## సినీ ఇండస్ట్రీని నెక్స్ట్‌రేంజ్‌కు తీసుకెళ్లాలనేదే నా ఆలోచన.



సమయం తీసుకున్నాం.. 2022లో పూర్తిస్థాయి షూటింగ్ ప్రారంభమైంది... ఈ ఏడాది జనవరిలో షూటింగ్ ను స్టార్ట్‌చేశాం.. తర్వాత పోస్ట్‌ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేశాం.... ఐదు భాషల్లో సినిమాను విడుదలచే యాలనుకున్నాం.. కాబట్టే చాలా జాగ్రత్తలు తీసు కున్నాం.. అందులో డబ్బింగ్ , సీజి వర్క్ ఇలా అన్నింటికీ సమయం పట్టింది.. అందువల్లే సినిమాను డిసెంబర్‌లో రిలీజ్ చేస్తున్నాం.. ఈ జర్నీనంతా ఓసారి చూసుకుంటే చాలా ఎగ్జయిటింగ్‌గా అన్పిస్తుంది.. సూపర్ ఎక్స్‌పీరియన్స్ ..మా హోంబలే ఫిల్మ్స్ తొలిసారి తెలుగు హీరో ప్రభాస్‌గారితో చేశాం... మిగిలిన టీం అంతా పాతదే.. ప్రశాంత్ నీల్, రవి బస్రూర్, ఆర్ట్‌డైరెక్టర్ వీళ్లంతో హోంబలేతో అనుబంధం ఉన్నవాళ్లే.. అయితే సినిమాపై ఉన్న అంచనాలతో మేకింగ్‌ను ఛాలెంజింగ్‌గా తీసుకుని తెరకెక్కించాం.. ప్రభాస్‌గారు చాలా మంచి వ్యక్తి.. అందువల్లే ఈ జర్నీ మాకొక మెమొరబుల్ ఎక్స్‌పీరియన్స్‌నిచ్చింది.. సినిమా 90శాతం షూటింగ్‌ను తెలంగాణ, ఏపిలో చిత్రీకరించాం.

**సలార్ మేకింగ్ పరంగా మీకు ఎదురైన ఛాలెంజెస్ ఏంటి?**

మేకింగ్ పరంగా ఛాలెంజెస్ అంటే పెద్దగా లేదనే చెప్పాలి.. అయితే కెజిఎఫ్ వంటి భారీ హిట్ మూవీ తర్వాత మా బ్యానర్‌లో ప్రభాస్‌నటిస్తుండటం, ప్రశాంత్ నీల్ ఆసినిమాను డైరెక్టు చేస్తుండటంతో సినిమాపై అంచనాలు పీక్స్‌లో వచ్చాయి.. సలార్ కోసం ఓ కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశాం.. దాని కోసం మేకింగ్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు.. మేకింగ్‌లో ఇలాంటి సవాళ్లు తప్ప.మరేం ఎదురు కాలేదు.

**నిర్మాతగా పదేళ్లు పూర్తయ్యాయి.. మీ జర్నీ గురించి ఏంచెబుతారు?**

నేను నిర్మాతగా చేసిన తొలి సినిమా నిన్నిందలే.. సెకండ్ మూవీ మాస్టర్ పీస్... తర్వాత రాజకుమారి ఇవన్నీ.. మంచి విజయాలను సాధించాయి.. రాజకుమారి అయితే సూపర్‌డూపర్‌హిట్ అయ్యింది. నాలుగో సినిమా కేజీఎఫ్.. తర్వాత యువరత్న, కేజీఎఫ్2 , కాంతార సినిమాలను రూపొందించాను.. ఇపుడు సలార్‌తో మీముందుకు రాబోతున్నాను.. ఒక్కోమూవీ ఒక్కో అనుభవాన్ని నేర్పించింది.. ప్రతి విషయం నాకు మంచిగానే అన్పిస్తుంది.. తొలిరోజునేనుఇక్కడ జర్నీ స్టార్ట్‌చేసినపుడు నిర్మాతగా నాకున్న నాలెడ్జ్‌ని ఇపుడు నాకున్న నాలెడ్జ్‌కి చాలా తేడా ఉంది.. నెట్‌వర్క్ పెరిగింది..

**ప్రశాంత్‌నీల్‌తో మీకున్న అనుబంధం గురించి చెప్పండి?**

ప్రశాంత్‌నీల్ నాకొక డైరెక్టర్‌గా పరిచయం అయ్యారు. తర్వాత ఫ్రెండ్. తర్వాత క్లోజ్‌ఫ్రెండ్ అయ్యాడు.. ఇపుడు ఫ్యామిలీ మెంబర్ అయిపోయాడు. సినిమా విషయానికొస్తే తనకున్న క్రియేటివిటీకి నేనొ క ఫ్లాట్‌ఫామ్ మాత్రమే. తన క్రియేటివిటికి ఏం కావాలనే విషయాలను సమకూర్చటం అనేది నిర్మాతగా నా బాధ్యత..దాన్ని నేను పూర్తిచేస్తున్నాను.. అలాగేప్రొడఓన్ మార్కెటింగ్‌లో తన ఇన్‌వాల్వ్‌కారు.. ఇలా ఇద్దరి మధ్య మంచి అనుబంధం , అవగాహనతో ముందుకెళ్తున్నాం.. ఒకవైపు మా ప్రయాణం డైరెక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా ఉంటుంది. మరోవైపు ఇద్దరం మంచి స్నేహితులం..

**కన్నడ రంగంలో ప్రారంభమైన మీ ప్రయాణం ఇపుడు పాన్‌ఇండియా రేంజ్‌కు చేరుకుంది.. ?**

నిర్మాతగా నా ఆలోచనా విధానంలో మార్పులేదు.. ఇండియన్ సినీ ఇండస్ట్రీ రేజ్‌ను నెక్స్ట్‌రేంజ్‌కు తీసుకెళ్లాలనేదే నా ఆలోచన. మన సంస్కృతి, సంప్రదాయాలు, భాషలు అన్నీవేర్వేరుగా ఉంటాయి.. అయితే అన్నీ కలిస్తేనే ఇండియన్ సినీ ఇండస్ట్రీ అవుతుంది. దాన్ని గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్లాలనేదే నా అభిప్రాయం.. అంతే తప్ప ఇది తెలుగు, ఇది కన్నడ సినిమా అని ఆలోచించటం లేదు.

**హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌లో వస్తున్న సినిమాలు రెండు భాగాలుగా చేయటానికి కారణం?**

నిజానికి కేజీఎఫ్1ను స్టార్ట్ చేసినపుడు రెండో భాగం తీయాలని అనుకోలేదు.. షూటింగ్ స్టార్ట్ అయిన తర్వాత అందులోని కంటెంట్‌ను గమనించిన డైరెక్టర్‌గారు టీం అంతటినీ పిలిపించి కూర్చొని మాట్లాడారు.. ఈసినిమాను చేస్తే కుదించి చెప్పాలి లేదా.. రెండుభాగాలుగా తీయాలని అనాననరు. అలా కేజీఎఫ్ 2ను స్టార్ట్‌చేశాం... అయితే కాంతార విషయంలో అలా కాదు.. మా దగ్గర రెండు మూడు కథలున్నాయి... అయితే కర్ణాటనలో ఎక్కడో మార్మూల ఉండే ఓ ప్రాంతానికి చెందిన ప్రజల సాంప్రదాయాన్ని నమ్మకాన్ని ఇతరులు ఎలా తీసుకుంటారు? అని అయితే కొత్త ప్రయత్నం కదా చేద్దామని కాంతారా చేశాం..

**సలార్‌పై అంచనాలు చూస్తుంటే ఏమనిపిస్తోంది?**

ప్రభాస్ ఓ సూపర్‌స్టార్..పాన్ ఇండియా రేంజ్‌లో ప్రశాంత్‌నీల్ పెద్ద డైరెక్టర్.. ఆయనొక ఇమేజ్ క్రియేట్ అయ్యింది... వీర్దిదరి కాంబినేషన్‌తో సినిమా అంటే ఎలా ఉంటుందోదని ఫ్యాన్స్ , ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీ వర్గాలు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.. కేజీఎఫ్ తర్వాత ప్రశాంత్ నీల్ ఎలాంటి కథను చూపించబోతున్నాడో , ప్రభాస్‌ను ఎలా చూపించబోతున్నారో అని అందరూ ఎగ్జయిటెడ్‌గా చూస్తున్నారు.. అందరి అంచనాలను రీచ్ అయ్యేలా సినిమా ఉంటుందఇ.

**సలార్ మూవీ నుంచి గ్రాండ్ ఈవెంట్ ఎందుకు చేయలేదు?**

టైట్ టైమ్ షెడ్యూల్‌లో ఉన్నాం.. ఓ వైపు ప్రభాస్‌గారు, మరోవైపు ప్రశాంత్‌నీల్ ఇద్దరూ బిజీగా ఉన్నారు సినిమా రిలీజ్ తర్వాత గ్రాండ్ సక్సెస్ ఈవెంట్‌ను నిర్వహిస్తాం.

# వినోద్ ఫిల్మ్ అకాడమీ వార్షికోత్సవం

వినోద్ ఫిల్మ్ అకాడమీ దినదిన ప్రవర్ధమానమై మరింతగా, ఎదగాలని ప్రముఖ పారిశ్రామికవత్తే సినీనిర్మాత కృష్ణాజిల్లా లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ అన్నారు. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో జరుఇన వినోద్ ఫిల్మ్ అకాడమీ తృతీయ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనాననరు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు శివనాగేశ్వరరావు మాట్లాడుతూ, అకాడమీతో తన అనుబంధాన్ని వివరించారు.. ఒడిదుడుకులు, ఎదుర్కొన్నపుడే విజయం వరిస్తుందన్నారు.. ప్రముఖ నటుడు, దర్శకుడు శ్రీదేవి ప్రసాద్ నటుడు ప్రదీప్ మాట్లా డుతూ, నటనలో ఉండే టెక్నిక్‌ను పట్టుకోవాలన్నారు.. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ దర్శకుడు ఏ.మోహన్‌గాంధీ విద్యార్థులను ఆశీర్వదించారు.. దొరసాని చిత్ర దర్శకుడు కెవిఆర్ మహేంద్రమాట్లాడుతూ, తాను ఎల్లప్పుడూ కొత్త నటులు అవకాశం ఇస్తూ ఉంటానని అన్నారు.. మాటల రచయిత



లక్ష్మీభూపాల్ మాట్లాడుతూ, సినీపరిశ్రమలో కోటి మంది మాత్రమే ఉంటారని అందులో తాము ఉండటం ఎంతో అదృష్టమన్నారు. అకాడమీ వ్యవస్థాపకుడు వినోద్ మాట్లాడుతూ, తమ సంస్థఅందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ టెక్నాలజీ నిపుణుడు నల్లమోతు శ్రీధర్,జబర్దస్త్ అప్పారావు, యూట్యూబ్ ఫాదర్‌సతీష్, టిఎంటి డిఎయు అధ్యక్షుడు రాజశేఖర్, బబ్లు, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పోర్టులకు భూసేకరణ, ఏపీఎంబికి వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం

విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి: పోర్టులు,తత్సంబంధ ఆధారిత పరిశ్రమలకు అవసరమైన భూముల సేకరణకు ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు(ఏపీఎంబీ)కు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధి వేగవంతానికి ఏపీఎంబీ చట్టం–2019ని ప్రభుత్వం తీసుకొచ్చింది.దీనిని అనుసరించి మౌలిక సదుపాయాల కల్పన,పోర్టు ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి మూడు ప్రత్యేక వాహన నౌక(ఎస్‌పివి)లను ఏర్పాటు చేసింది.మూలపేట(భావనపాడు),మచిలీపట్నం, రామాయపట్టణం పోర్టు అభివృద్ధి సంస్థలను ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాటు చేసింది.ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు(ఏపీఎంబీ)కు భూముల సేకరణకు తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.వీటిని అనుసరించి రాష్ట్రంలో పోర్టులు,పట్టా, ప్రభుత్వ భూముల సేకరణకు ఏపీఐఐసీకి నిర్దేశించిన గైడ్‌లైన్స్ ఏపీఎంబీకి కూడా వర్తిస్తాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన భూముల సేకరణ,విక్రయాలు,లీజు కేటాయింపులపై నిర్ణయం తీసుకునే వీలు సంస్థకు చిక్కుతుంది.పోర్టు ఆధారిత పరిశ్రమల కోసం సేకరించే భూములకు పునరావాస చట్టం–2013ను అనుసరించి పరిహారాన్ని నిర్దేశిస్తుంది.రైతులను సంప్రదించి భూముల ధరలను నిర్ణయించడానికి జిల్లా స్థాయిలో పర్చేజ్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.దీనికి ఛైర్మన్‌గా జాయింట్ కలెక్టర్, సభ్యులుగా ఆర్డీవో/సబ్‌కలెక్టర్లు,తహసీల్దార్,జిల్లా పరిశ్రమల కేంద్రం డీఎం ఉంటారు.స్పెషల్ కన్వీనర్‌గా ఏపీఎంబీ డిప్యూటీ కలెక్టర్ వ్యవహరిస్తారు.పర్చేజ్ కమిటీ నిర్దేశించిన ధరను పరిశీలించి ఆయా జిల్లాల కలెక్టర్లు ఆమోదించాలి.ఆ తరువాతనే భూసేకరణ సాధ్యమవుతుంది.



క్యాండిల్ లైట్ సర్వీసులో సీఎం జగన్

# అధికారంలో ఉన్న వారు ప్రజలకు ఒదిగి ఉండాలి : సిఎం జగన్

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి


విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి: అధికారంలో ఉన్న వారు ప్రజలకు ఒదిగి ఉండాలని ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడ ఏప్లస్ ఇందిరాగాంధీ నగరం పాలక సంస్థ మైదానంలో సెమి క్రిస్మస్ వేడుకలను నిర్వహించింది.క్రైస్తవ సంఘాలకు చెందిన బోధకులు,క్రిస్టియన్ మైనార్టీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని క్రిస మస్ సందేశాన్ని అందించారు.ఈ వేడుకల్లో భారీ క్రిస్మస్ కేకును సీఎం జగన్ కోశారు. క్యాండిల్ లైట్ ఉత్సవాలను ప్రారంభించారు.వివిధ రంగాల్లో క్రైస్తవ ప్రముఖులకు క్రిస్టియన్ మైనార్టీశాఖ ద్వారా అవార్డులను అందజేసారు.అంతకు ముందు ఆయన సభలో మాట్లాడుతూ కొంతంత ఉద్వేగానికి లోనవుతూ దేవుని దయ వలన ,ప్రజల దీవెనతో తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించారన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న మన దేవుడు నుంచి ఆశించేది ఒక్కటేనన్నారు.అధికారం వలన దర్పం పెరగ కూడదు.ప్రజలకు దగ్గరయ్యే కొద్ది ఒదిగి ఉండాలన్నారు. అధికారంలో ఉన్న వాళ్లు ప్రజలకు సేవకులు,వారి అవసరాలకు అనుగుణంగా ఇంకా,ఇంకా ఒదిగి పనిచేయాలన్నారు.ప్రజలకు అవసరమైన సేవలను అందించాలన్నారు.దేవుడి దయ, ప్రజలందరి చల్లని దీవెనలత తాను ఈ స్థానంలో ఉన్నానన్నారు. ఇంకా గొప్ప సేవ చేసే అవకాశం తకను ఇవ్వాలని మనసారా కోరు కుంటున్నట్లు ఆయన ఆకాం క్షించారు.దేవుని దయ ,ప్రజల చల్లని దీవెన ఉన్నంత కాలం పారదర్శకంగా ప్రభుత్వాన్ని నడిపిస్తారన్నారు,దేవుడి దయతో తోడుతో ప్రజలందరి దీవెనలత తాను ఈ స్థానంలో ఉన్నానన్నారు.తనకింకా గొప్ప సేవ చేసే అవకాశ: తనకు ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన ఆకాంక్షించారు.తనకింకా ఒదిగి పనిచేస్తానన్నారు.ఇలా చేయడం వలన ప్రజలు మనంతో బింకం లేకుండా దగ్గరవుతారన్నారు.ప్రభుత్వం తరపున ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ప్రజల మన్ననలు,దేవుని దయతో రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి బాటలో తన అడుగులు ముందుకు పడుతున్నాయన్నారు, ఓర్మి, సహనం ప్రతి క్రైస్తవుడికి ఉండాలన్నారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. మత ప్రముఖులు రెవరెండ్ రాజారావు ఆధ్యాత్మిక ప్రవచనాన్ని క్లుప్తంగా చేసారు.మైనార్టీ సంక్షేమశాఖ నిర్దేశించని నిధులతో స్మశానాల అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నారు. చర్చిల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు.మైనార్టీ విభాగం ప్రత్యేక మంత్రి కార్యదర్శి ఇంతియాజ్, మైనార్టీ సంక్షేమ శాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్‌భాషా,హోంమంత్రి తానేటి వనిత, స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్,ఎంఎల్సీ మొండితోక అరుణ్‌కుమార్,ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్,ఎంపీ నందిగామ సురేష్,నామినేషన్‌లకు చెందిన రెవరెండ్లు పాల్గొన్నారు.ఎంఎల్ఏ,ఎంఎల్సీలు,క్రైస్తవ మత ప్రముఖులు రాజారావు,క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఛైర్మన్ జాన్ వేస్లీతో కలిసి ఆయన తేనీటి విందులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ క్రైస్తవ డినామినేషన్‌లకు చెందిన రెవరెండ్లు పాల్గొన్నారు.అయితే నిర్వాహక బాధ్యతలను చేపట్టిన కొందరు నాయకులకు కొన్ని డినామినేషన్‌లకు వారి,వివిధ క్రైస్తవ సంఘాల వారిని,గతంలో క్రిస్మస్ వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన నాయకులు,దైవజనులను ఉద్దేశపూర్వకంగా తీసుకుని వెళ్లలేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. వీరిలో కొందరు సీఎం జగన్ సన్నిహితులను నిర్వాహకులు పట్టించుకోలేదని,కొందరు నాయకులు సిఫార్సు చేసిన వారికే అధికారుల ఆహ్వానాలు పంపారనే అభియోగాలున్నాయని,అయితే ఇందులో సీఎం జగన్ ప్రత్యక్ష ప్రమేయం లేదని భావిస్తున్నామని,ఆయన మళ్లీ అధికారంలోకి రావాలని ప్రార్థిస్తామని వారు స్పష్టం చేస్తున్నారు.

# సత్వరమే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వాలి : మంత్రి పెద్దిరెడ్డి

## - వచ్చే ఏడాది పోలవరంలో ఒకయూనిట్ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తి

విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 20, ప్రభాతవార్త : ౖతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు మంజూరు చేయటంతో తాత్సారం చేయవద్దని రైతుల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిశీలించి విద్యుత్ కనెక్షన్‌లు మంజూరు చేయాలని రాష్ట్ర ఇంధన, అటవీ పర్యావరణ, శాస్త్రసాంకేతిక, గనులశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. వెలగపూడిలోని సచివాలయంలో బుధవారం ఆయన ఇంధనశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు పగటి పూట 9గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మిగిలిన రాష్ట్రాలతో పోల్చితే ఈవిషయంలో మన రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. ఈఏడాది కృష్ణపట్నం, ఎన్‌టిపిఎస్ థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకు వచ్చామన్నారు. పీక్‌లోడ్ అవసరాల కోసం పంప్డ్‌స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా అదనపు విద్యుత్ ఉత్పతికి కృషిచేస్తున్నామని, ఇవి వినియోగంలోకి వస్తే రాష్ట్ర అవసరాలు తీరటంతోపాటు, ఇతర రాష్ట్రాలకు విద్యుత్‌ను విక్రయించే సామర్థ్యం సాధిస్తామన్నారు. తక్కువ ఖర్చుకు విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు సోలార్ విద్యుత్‌పై దృష్టిసారించామని, ఇందుకోసం కేంద్రప్రభుత్వ



సంస్థ సెకీతో ఒప్పందం కుదుర్చుకున్నామని, 7200 మెగావాట్ల విద్యుత్‌ను యూనిట్ రూ.2.49కి కొనుగోలు చేయనున్నట్లు మంత్రి వివరించారు. వచ్చే ఏడాది నుండి పోలవరంలో ఒకయూనిట్ ద్వారా హైడల్ విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించనున్నామని పెద్దిరెడ్డి తెలిపారు. జగనన్న కాలనీలకు విద్యుత్ సరఫరాను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈసందర్భంగా పలు అంశాలపై అధికారులతో సమీక్ష జరిపారు. ఈకార్యక్రమంలో జెన్కో యండి, ట్రాన్స్‌కో జెయండి కెవిఎన్. చక్రధరబాబు, డిస్కం సియండిలు ఐ.పృధ్వీతేజ్, కె.సంతోష్‌రావు, పద్మజనార్ధన్‌రెడ్డి, ఇంధనశాఖ సంయుక్త కార్యదర్శి కుమార్‌రెడ్డి, ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీలో అలుకలు

≫ జిక వర్గంలో ఉన్న వ్యత్యాసాలును వసంత ఉపకరించుకుని దేవినేని ఉమాపై 2019 ఎన్నికల్లో గెలిచారు.దీనికి జగన్ ఇమేజ్ తోడైంది.ఆయన స్థానికుడనే భావన నియోజకవర్గంలో ఉంది.అయితే ఆయనకు గెలిచిన దగ్గర నుంచి జోగిరమేష్‌నుంచి ప్రతికూలత తలెత్తింది. అయితే సిఎం జగన్‌తో ఉన్న వ్యక్తిగత సంబం ధాలు, వ్యాపార పరమైన మైత్రి కారణంగా ఆయన పార్టీలోనే కొనసాగుతూ వస్తున్నారు.అయితే ఆయన అభ్యర్థిగా మారుస్తారనే సమాచారం ప్రచారం రావడంతో వసంత తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించి హైదారాబాద్ వెళ్ళిపోయారు.వసంత మైలవరం నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళితే అధికార పార్టీకి ఒక సామా జిక వర్గంతో పలువురు దూరమయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషణలు కీలకంగా జరిగాయి.ఈ క్రమంలో వసంతను అధిష్టానం బుజ్జగించే ప్రయత్నంలో పడింది. టిడిపికి గట్టి పట్టున్న నందిగామ నియోజకవర్గంలో వైకాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మార్చి సీఎం అంగరక్షకుడిగా ఉన్న ఒక అధికారి సమీపం బంధువు టిక్కెట్టు ఇస్తారనే ప్రచారం నేపథ్యంలో నియోజకవర్గంలో సామాజిక సమీకరణలు మారుతున్నాయి.డాక్టర్ జగన్ సోదరుడు డాక్టర్ అరుణ్ ఎంఎల్‌సీగా ఉన్నారు.సీఎం జగన్‌కు మొండితోక బ్రదర్స్ అత్యంత సన్నిహితులు.వారు మార్పు ప్రచారంపై మౌనంగానే ఉన్నారు.అయితే వీరిద్దరు పార్టీ దూరమయితే మళ్లీ నందిగామ టిడిపి చేతిలోకి వెళ్తుందనే అభిప్రాయాన్ని క్యాడర్ వ్యక్తం చేస్తోంది.అంతే కాకుండా నియోజకవర్గంలో సంఖ్యాపరంగా అంతగా బలీయంగా లేని ఎస్సీ వర్గం నుంచి అభ్యర్థిని పోటీకి నిలుపుతామనడం సరికాదనే వాదన ప్రచారంలో ఉంది.అయితే నందిగామ అభ్యర్థిని మార్చే ఆలోచన లేదని సీఎం జగన్ ఆయనకు వాగ్దానం చేసినట్లు సమాచారం.ఆ తరువాతనే నందిగామలో సామాజిక సాధికారత యాత్రను నిర్వహించారంటున్నారు.

ఇక జగ్గయ్యపేట నుంచి అధికార పార్టీ అభ్యర్థిగా ఉన్న సామినేని ఉదయభాను మార్పు కథనాలు అక్కడి పార్టీ క్యాడర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది.గత ఎన్నికల్లో ప్రజలు సామినేని ఉదయభానును గెలిపిస్తే,భారీగా టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నానికి భారీమేజార్టీ ఇచ్చారు.ఇదే ఆయన నాని గెలుపుకు కారణమైంది.కేవలం పార్టీ ఎవ్వరిని నిలబడితే వారికి ఓట్లు వేసే రీతిలో మైలవరం, జగ్గయ్యపేట,నందిగామల్లో ప్రజలు లేరని గ్రహించాలని అధికార పార్టీ కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు.



# ఇసుక స్కామ్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

విజయవాడ,డిసెంబర్20,ప్రభాతవార్త ప్రతినిధి: ఇసుక స్కామ్‌లో నిందితునిగా ఉన్న మాజీ సీఎం చంద్రబాబు తనకు ముందస్తు బెయిల్ కావాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు బుధవారం వాదనలు ముగిసినట్లు వెల్లడించింది.ఈ అంశంపై తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వు చేసింది.ఉచిత ఇసుక పాలసీ మాటున చంద్రబాబు పలు అక్రమాలకు పాల్పడ్డారంటూ ఏపీ సీఐడీ నమోదు కేసుచేసింది.ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో నిన్న సీఐడీ తరపు వాదనలు విన్న హైకోర్టు విచారణను నేటికి వాయిదా వేసింది.బుధవారం ఈ కేసు విచారణ సందర్భంగా చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా వాదనలు విన్పించారు.చంద్రబాబుపై సీఐడీ చేసిన అభియోగాలను ఆయన ఖండించారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పాలసీలను తప్పుపట్టడం,నేరాభియోగం చేయడం వెనుక ఉద్దేశపూర్వక అభియోగం,కుట్ర ఉన్నాయన్నారు చంద్రబాబుపై సీఐడీ నేరాభియోగం పూర్తి నిరాధారమని వివరించారు.ఈ కేసులో సీఐడీ తరపున వాదించిన అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదిస్తూ ఇసుక పాలసీని అడ్డం పెట్టుకుని చంద్రబాబు పలు అవకతవకలకు పాల్పడ్డారని అభియోగించారు.ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వడం సరికాదని వాదించారు.ఈ కేసులో ఇరు వర్గాల వాదోపవాదాలు విన్న హైకోర్టు న్యాయ మూర్తి తీర్పును రిజర్వుచేసినట్లు ప్రకటించారు.

# చింతపల్లిలో నేడు సిఎం వైఎస్ జగన్ పర్యటన

## సభకు సర్వం సిద్ధం చేసిన జిల్లా యంత్రాంగం

పాడేరు,డిసెంబర్20,ప్రభాతవార్త: ఈనెల 21వ తేదీన గురువారం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చింతపల్లిలో పర్యటించనున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో పూర్తి చేసారు.సిఎం ప్రసంగించనున్న సభాప్రాంగణాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేసారు.ప్రజా ప్రతినిధులు,గిరిజనులు సభలో ఆశీనులు అయ్యేందుకు కుర్చీలను ఏర్పాటు చేసారు.అలాగే వైసిపి రంగుల టెంటులతో సభా ప్రాంగణాన్ని సర్వం సిద్ధం చేసారు.సిఎం వైఎస్ జగన్ ప్రసంగించనున్న సభా ప్రాంగణాన్ని అంతా భారీ పోలీసు బందో బస్తును ఏర్పాటు చేసారు.సిఎం సభా ప్రాంగణం అంతా పోలీసులు స్వాదీనం చేసుకున్నార,అలాగే హెలికాప్టర్ ప్రాంగణనాన్ని పోలీలు ఆధీనంలోకి తీసుకున్నారు.అలాగే సిఎం జగన్ సందర్శించనున్న చింతపల్లి గిరిజన సంక్షేమ హైస్కూల్ ను సైతం పోలీలు స్వాధీనం చేసుకున్నారు.సిం జగన్ పర్యటనలో చింతపల్లి మండల కేంద్రంలో పోలీసు బలగాలతో భారీ బందో బస్తు నిర్వహిస్తున్నారు.చింతపల్లి చుట్టు ప్రక్కల ప్రదేశాలను అలాగే అడవుల నుంచి వచ్చే మార్గాలను పోలీసు బలగాలు నిఘా పెట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.సిఎం జగన్ చింతపల్లి పర్యటన సందర్భంగా సుమారు పదిహేను వందలకు పైగా పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.దీంతో చింతపల్లి మండల కేంద్రం అంతా పోలీసుల వలయంలో వారి ఆధీనంలో ఉంది.అంతేకాకుండా చింతపల్లి చుట్టు ప్రక్కల ప్రదేశాల్లో విస్తృతంగా పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.సిఎం సర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు.సిఎం చింతపల్లి పర్యటన సభా ఏర్పాట్లను హెలిప్యాడ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,పాడేరు ఐటిడిఎ పిఒ అబిషేక్.జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ,ఆర్అండ్‌బి ఈఈ బాలసుందరబాబు,స్థానిక ఎఎస్పీ వివిద శాఖల అధికారులు పర్యవేక్షిస్తున్నారు. చింతపల్లిలో పర్యటనకు హెలికాప్టర్‌లో వస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చౌడపల్లి లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద సిఎం హెలికాప్టర్ దిగనుంది.హెలిప్యాడ్ ప్రదేశం నుంచి వాహనంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ కు వెళ్లనున్నారు.అక్కడ నుంచి సభావేధక వద్దకు వాహనంలో రోడ్డు మార్గంలో సిఎం జగన్ రానున్నారు.దీంతో సిఎం కాన్వయ్ వాహనాలకు సంబందించిన ట్రైయిల్ రన్ భద్రతా సిబ్బంది బుధవారం నిర్వహించారు.సిఎం జగన్ వాహనం చుట్టూ ఏవిధంగా భద్రతా సిబ్బంది ఉంటారో ఎలా వెళ్లానే దానిపై భద్రతా సిబ్బంది ట్రయిల్‌రన్ చేసారు. ఈనెల 21వ తేదీన అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు.గురువారం 21వ తేదీ ఉదయం 8.30 గంటలకు సిఎం నివాసంనుంచి గన్నవరం విమానాశ్రయానికి రోడ్డు మార్గంలో ఉదయం 8.50నిమిషాలకు సిఎం జగన్ చేరుకుంటారని అక్కడ నుంచి విమానంలో ఉదయం తొమ్మిది గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి విశాఖపట్నం విమానాశ్రయం కు ఉదవయం 9.50 నిమిషాలకు సిఎం జగన్ చేరుకుంటారన్నారు.విశాఖపట్నం ఎయిర్ పోర్టు నుంచి ఉదయం 10గంటలకు హెలికాప్టర్‌లో అల్లూరిసీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి గ్రామానికి హెలికాప్టర్‌లో సిఎం వైఎస్ జగన్ బయలేదేరి ఉదయం 10.30 నిమిషాలకు హెలికాప్టర్‌లో 10.30 నిమిషాలకు సిఎం చేరుకుంటారు.10.30 నుంచి 10.40 నిమిషాల వరకూ ప్రజాప్రతినిధులతో ఇంట్రాక్షన్ సిఎం కానున్నారు.హెలీప్యాడ్ స్థలం నుంచి 10.45 నిమిషాలకు చౌడుపల్లి గ్రామం నుంచి సిఎం రోడ్డు మార్గంలో చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ హైస్కూల్ బాలురు–1 (చింతపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎదురుగా ఉన్న) వద్దకు 10.50 నిమిషాలకు సిఎం చేరుకుంటారని అక్కడ హైస్కూల్‌లో 10.50 నిమిషాల నుంచి 11.05 నిమిషాల వరకూ గిరిజన విదా ్యర్థులతో ముఖాముఃి సిఎం మాట్లాడిన అనంతరం విద్యార్థులకు సిఎం వైఎస్ జగన్ ట్యాబ్‌లను అందజేయనున్నారు.అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 11.10 నిమిషాలకు చింతపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానం వద్దకు సిఎం చేరుకుంటారన్నారు.11.10 నుంచి 11.15నిమిషాల వరకూ కాలేజీ మైదానం చేరుకుంటారు..11.20 నిమిషాలకు సిఎం సభా ప్రాంగణం వద్దకు చేరుకుని 12.30 నిమిషాల వరకూ వివిద కార్యక్రమాలను సిఎం ప్రారంభించి ప్రసంగించనున్నారు.

# అంచనాలకు మించి జనం

## జనసునామీని తలపించిన పోలిపల్లి సభా ప్రాంగణం

## యువగళం బహిరంగసభలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

విశాఖపట్నం,ప్రభాతవార్త ప్రతినిధి యువగళం సభకు ఆహ్వానించిన కింజరపుఅచ్చెన్నాయుడు, టిడిపిజాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడుకు, యువనాయకులు నారాలోకేష్‌కు, టిడిపి పెద్దలు, తెలుగుమహిళలు, తెలుగుదేశం కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక నమస్సుమాంజలి అని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. పిఎసి చైర్మన్‌నాదెండ్ల జోహార్,జనసేన శ్రేణులు, వీరమహిళలకు శుభాభివందనం, సోదరుడు నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనన్ను సభకు ఆహ్వానించినప్పుడు నేను ఒక్కటే చెప్పాను,226 రోజులు, 3132 కి.మి.నడిచినందువల్ల యాత్ర ముగింపుసభలో ఆయనే ఉండాలి అన్నాను. నువ్వుఉండాలని లోకేష్ ఆహ్వానించాను,నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవజ్ఞుడు చంద్రబాబు నన్నుకోరడంతో ఇక్కడకు వచ్చానన్నారు. లోకేష్ యువగళం జగన్లఆంటి ఆషామాజీ పాదయాత్రకాదు, మాటల యాత్రకాదు,చేతల యాత్ర. ఈ సందర్భంగా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. నేను నడుద్దామంటే నడిచే పరిస్థితి లేదు. పాదయాత్ర వల్ల చాలా మంది కష్టసుఖాలు తెల్సుకోవచ్చు. అలలాంటి అవకాశం నాకు రానందుకు భాధపడుతున్నాను, గాని లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తిచేసినందుకు ఆనందంగా ఉంది. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు పొట్టిశ్రీరాములు బలిదానం త్యాగ ఫలం , భారతదేవానికి స్ఫూర్తినిచ్చిన నేల ఇదన్నారు. గతంలో ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఉమ్మడి ఆంధ్రప్రదేవ్‌కు రావాలి ఉవ్విళ్లూరేవారు.ఐఎఎస్ అకాడమీల్లో ఎపి మోడల్ స్టేట్ వెళ్ళాలని చెప్పేవారు, ఇప్పుడు ఎందుకు వెళ్ళకూడదో జగన్‌మోడల్ చూపిస్తున్నారన్నారు. –పాదయాత్ర అన్ని వర్గాల ప్రజల మధ్య విజయవంతంగా కొనసాగింది. ఇది యువగళం పాదయాత్ర ముగింపు సభ కాదు అని వైసిపి అంతియాత్రకు ఆరంభ సభ అని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు వైసిపిలో తమకు జరిగిన అన్యాయం. ఇబ్బందులను గుర్తుపెట్టుకోవాలని, 1982లో ఎన్టీఆర్ ఇచ్చిన పిలుపునకు కులాలు, మతాలు, వర్గాలకు అతీతంగా విశేష స్పందన వచ్చిందన్నారు.అధే విధంగా నేడు యువగళం పాదయాత్రకు అంతటి విశేష స్పందన రావడం ఎంతో సంతోషంగా ఉందని బాలకృష్ణ అన్నారు. యువనేతకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు తెలిపారు. పవన్‌కళ్యాణ్ తన జీవితాన్ని సినిమాకే కాకుండా ప్రజా సమస్యలపై పోరాటానికి అధికంగా కేటాయించడం అభినందనీయమన్నారు. చంద్రబాబు తన విజన్‌తో ఐటి, ద్వాక్రాను తీసుకొచ్చారన్నారు. ప్రపంచ దేశాలకు చంద్రబాబు తన విజన్‌ను పరిచయం చేసారన్నారు. జగన్మోహనరెడ్డి రాష్ట్రానికి హత్యలు, దోపిడీలు, దౌర్జన్యాలు, విధ్వంసాలు, కూల్చివేతలను పరిచయం చేసారని ఎద్దేవా చేసారు. జగన్‌మోహనరెడ్డి రాష్ట్రాభివృద్ధిని నిర్వీర్యం చేసి రూ.10 లక్షల కోట్లు అప్పు చేసాడన్నారు.రానున్న ఎన్నికల్లో సుపరిపాలనకు స్వాగతం పలకాలని, ఎవరికీ భయపడాల్సిన పనిలేదన, రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రజలంతా నడుం బిగించాలని, ఎవడు అడ్డొస్తాడో మేం చూస్తా- మీరు ముందడుగు వేయండన్నారు. నేల ఈనిందా–ఆకాశానికి చిల్లుపడిందా–భీమిలి నుంచి సముద్రం పోఇపల్లికి వచ్చిందా అన్నట్టు సభాప్రాంగణానికి జనం తరలివచ్చారని కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నారాలోకేష్ చంద్రబాబు వారసుడేకాదు..రాజకీయ పరిణతి కలిగిన నాయకుడని కుప్పం సభలోనే చెప్పాడు, పాదయాత్రలో నారాలోకేస్ బలమైన సైనికుడు అని కూడా రుజువు చేసాడని, జగన్మోహనరెడ్డి పాదయాత్రకు మేం ఎలాంటి అడ్డంకులు సృష్టించలేదని, యువగళంపై సైకో జగన్మోహన్‌రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించాడో రాష్ట్రమంతా చూసిందని, పాదయాత్రద్వారా ప్రజల్లో ఎండగట్టాడు...యువతకు భరోసానిచ్చాడన్నారు. చంద్రబాబు పైసా అవినీతి చేయకపోయినా జగన్మోహనరెడ్డి అక్రమ కేసు పెట్టి 53 రోజులు జైల్లో పెట్టాడని, 2024 ఎన్నికల్లో చంద్రబాబు, పవన్‌కలుస్తారని వైసిపి సైకోలు ఊహించలేదన్నారు. మూర్ఖుడు జగన్మోహన్‌రెడ్డిని గద్దె దించడానికి టిడిపి, జనసేన ఏకం కావాల్సిన చారిత్రాత్మ అవసరం ఏర్పడిందన్నారు. యువగళం ద్వారా రాష్ట్రానికి దశ, దిశ చూపేందుకు నారా లోకేస్ అనేక అడ్డంకులు దాటారని, రాష్ట్రాన్ని బాగుచేయాలనే సంకల్పంతోటిడిపి, జనసేన నాయకులు ఒక్కటయ్యారన్నారు. రాష్ట్రానికి పట్టిన పీడను వదిలించడమే ప్రధాన అజెండాగా ముందకు కదులుతున్నారు. ఉత్తరాంధ్రను రాజధానిగా చేస్తానని ఉద్యోగం. ఉపాధి, పరిశ్రమలు తీసుకురాకపోగా మా ప్రాంతాన్ని దోచుకుని,



దాచుకున్నారని ఆరోపించారు. పెట్టుబడుల సదస్సు పెట్టి రూ.18.5లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయని చెప్పి ఒక్క పరిశ్రమకూడా పెట్టలేదని విమర్శించారు.పరిశ్రమలు ఎక్కడ అని అడిగితే పరిశ్రమల శాఖ మంత్రి కోడిగుడ్డ అని వాగుతున్నాడని పేర్కొన్నారు.విజనరీ చంద్ర బాబు, కష్ట వస్తే నేనున్నా అని వచ్చే పవన్‌కళ్యాణ్ కలయిక ఎపికి స్వర్ణయుగం రాబోతోందన్నారు. యువగళాన్ని అడ్డుకునేందుకు చంద్రబాబుపై తప్పుడు కేసుపెట్టి 53 రోజులు జైల్లోపెట్టారని, భునేశ్వరమ్మ చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమంతో నిజమే గెలిచిందన్నారు.

# జాతీయ రహదారిపై వాహనాలను దగ్ధం చేసిన మావోయిస్టులు

చింతూరు డిశంబర్ 20 ప్రభాతవార్త మావోయిస్టులు బుధవారం రాత్రి ఛత్తీస్‌ఘడ్–ఎపి సరిహద్దుల్లోని యన్.హెచ్.30 జాతీయ రహదారిపై వాహనాలను దగ్ధం చేశారు.ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్ నుండి విజయవాడ వైపు వస్తున్న గన్నవరం డిపోకు చెందిన ఎపియస్ ఆర్టీసి బస్సుతో పాటు ఒక లారీ,కారును కుంటకు సమీపంలోని పందిగుండ,ఆసిరిగూడ గ్రామాల మధ్య దగ్ధం చేయగా,చింతూరు భద్రాచలం రహదారిపై చింతూరు మండలం వీరపురం సమీపంలో ఒక కారును దగ్ధం చేశారు.దంతెవాడ జిల్లా ఆసిరిగూడ



సమీపంలో సైతం రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న వాహనాలను దగ్ధం చేశారు.మావోయిస్టుల వారోత్సవాల నేపధ్యంలో మన్యం ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు తాత్కలికంగా నిలిపివేశారు.చింతూరు–భద్రాచలం మధ్య వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపివేశారు.

# క్వాలిటీ కౌన్సిల్‌తో ఒప్పందం

≫ సీడ్ – టూ – సేల్ అనే కాన్సెప్ట్ లో రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సరఫరా, వ్యవసాయ నాణ్యతా పరీక్షలు,రైతు క్షేత్ర పాఠశాలలు, పొలం బడి ద్వారా రైతులకు సలహాలు అందించటం, వ్యవసాయ యంత్రాల సరఫరా, ఇ–క్రాప్ బుకింగ్, కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల ఏర్పాటు, పశు సంవర్ధక సేవలు, ఆక్వా సెక్టార్ సేవలు, బ్యాంకింగ్ సేవలు మొదలగు సేవలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు. మన రాష్ట్రంలో అమలులో ఉన్న రైతు భరోసా కేంద్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు.రాష్ట్రంలో రైతులకు ముందుగా పరీక్షించిన ఇన్‌ఫుట్‌లు మాత్రమే చేరేలా మార్కెట్ నుండి నకిలీ ఇన్ ఫుట్‌లను తొలగించే లక్ష్యంతో రాష్ట్రంలో నియోజకవర్గ స్థాయిలో 147 ఇంటిగ్రేటెడ్ అగ్రిల్యాబ్‌లు, 13 జిల్లా స్థాయి ల్యాబ్‌లను, 4 ప్రాంతీయ కోడింగ్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, హార్టీకల్చర్ క్రింద ఉన్న ప్రతీ ఎకరం భూమి క్రాప్ ద్వారా డిజిటల్‌గా నమోదు చేస్తున్నామన్నారు. హార్టీకల్చర్ విషయానికొసేనత వివిధ రకాల పండ్లు, సుగంధ ద్రవ్యాలు, కూరగాయల పంటలు, కొబ్బరి, జీడీ, కోకో వంటి పంటలు బొప్పాయి, టమాటో, కొబ్బరి ఆయిల్ ఫామ్ ఉత్పాదకతలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో, అరటి, స్వీట్ ఆరంజ్, వంకాయ మరియు మిరపకాయ ఉత్పాదకతలో రాష్ట్రం 2వ స్థానంలో మామిడి, జీడి, ఉల్లి ఉత్పాదకతలో రాష్ట్రం 3వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా క్యూసీఐ ఛైర్ పర్సన్ జాక్సే షా, మాట్లాడుతూ యువతను శక్తివంతం చేయడానికి గౌరవ్ కాల్‌లో విక్షిత్ భారత్ కోసం సమగ్ర నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో దోహదపడే అవకాశాన్ని అందించడానికి క్యూసీఐ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో చురుకుగా సహకరిస్తుందని చెప్పారు. ఈ సహకారం సామర్థ్యం పెంపు, జ్ఞాన భాగస్వామ్యంపై దృష్టి పెడుతుందన్నారు. దీర్ఘకాలికంగా నాణ్యత హామీ పద్ధతులను స్వతంత్రంగా నిర్వహించడానికి రాష్ట్ర సంస్థలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వీటితో పాటు గున్నట్ట గురుకులం వంటి క్యూసీఐ చేపట్టిన వివిధ యువజన సాధికారత కార్యక్రమాల వల్ల కూడా ఆంధ్రప్రదేశ్ యువత ప్రయేజనం పొందుతుందని జాక్సే షా అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో ఆర్ బి కె స్పెషల్ కమీషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది, మార్కెటింగ్ సహకార శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియా ఛైర్ పర్సన్ జాక్సేషా, క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ రాజేష్ మహేశ్వరీ, హార్టీ కల్చర్, సెరీకల్చర్ శాఖల కమీషనర్ ఎస్ శ్రీధర్, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ హరి కిరణ్, ఆంధ్ర ప్రదేశ్ సీడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శేఖర్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ డైరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి మరియు సహకార శాఖ కమీషనర్ బాబు ఎ తదితరులు పాల్గొన్నారు.ముందుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయంలో అభివృద్ధితో పాటు నాణ్యమైన ఉత్పత్తుల సాధనకు సంబంధించిన క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియాతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఒప్పంద పత్రాలను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణద్వివేది క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్ పర్సన్ జాక్సేషాకు అందించారు.



# ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు
# 10 ఫ్రాంచైజీలు సిద్ధం

## వేలంలో 77 మందిని కొనుగోలు చేసిన టీమ్‌లు

**హైదరాబాద్, డిసెంబరు 20, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ కోసం ఆటగాళ్ల మినీ వేలం దుబాయ్ వేదికగా ఘనంగా జరిగింది. మొత్తం 333 మంది ఆటగాళ్లు బరిలో నిలవగా, ఆయా ఫ్రాంచైజీలు 77 మందిని వేలంలో కొనుగోలు చేశాయి. ఆస్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే రికార్డు స్థాయి ధర పలికాడు. అలాగే కొత్త ఆటగాళ్లకు కూడా వేలంలో భారీగా రేటు పలికడం విశేషం. వేలం ముగిసిన అనంతరం ఏ జట్టులో ఎవరు ఉన్నారో అనేది వెల్లడైంది.

**హైదరాబాద్ సన్ రైజర్స్ టీమ్**

సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్‌లో అబ్దుల్ సమద్, ఐడెన్ మార్‌క్రమ్ (కెప్టెన్), రాహుల్ త్రిపాఠి, గ్లైన్ ఫిలిప్స్, మయాంక్ అగర్వాల్, అన్మోల్ ప్రీత్ సింగ్, హెన్రిచ్ క్లాసెన్, ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీశ్ కుమార్‌రెడ్డి, అభిషేక్‌శర్మ, మార్కో జాన్సన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, షాబాజ్ అహ్మద్, భువనేశ్వర్ కుమార్, ఫజల్ హక్ ఫారూఖీ, టి నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, కమిన్‌స, ట్రావిస్ హెడ్, జయదేశ్ ఉనద్కత్, వనిందు హసరంగ, ఆకాశ్ సింగ్, సుబ్రమణ్యన్ ఉన్నారు.

**ముంబాయి ఇండిన్స్ టీమ్**

ముంబయి ఇండియన్స్ టీమ్‌లో హార్దిక్ పాండ్య (కెప్టెన్), రోహిత్ శర్మ, దేవాల్డ్ బ్రెవిస్, సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, టిమ్ డేవిడ్, విష్ణు వినోద్, అర్జున్ తెందూల్కర్, రొమారియో షెఫర్డ్, షామ్స్ ములానీ, నేహాల్ వధేరా, జస్‌ప్రీత్ బుమ్రా, కుమార్ కార్తికేయ, పీయూష్ చావ్లా, అకాశ్ మధ్వాల్, బెరెన్ డార్ఫ్, గెరాల్డ్ కోయెట్జీ, దిల్షాన్ మధుశంక, నువాన్ తుషారా, శ్రేయస్ గోపాల్, అన్షుల్ కంబోజ్, నమన్ దిర్, మహ్మద్ నబీ, శివాలిక్ శర్మలు ఉన్నారు.

**చెన్నై సూపర్ కింగ్స్ టీమ్‌లో..**

ఎంఎస్ ధోనీ (కెప్టెన్), డేవాన్ కాన్వే, రుతురాజ్ గైక్వాడ్, డారిల్ మిచెల్, సమీర్ రిజ్వి, శార్దూల్ ఠాకూర్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, రచిన్ రవీంద్ర, అరవెల్లి అవనీష్‌రావు, అజింక్య రహానె, షేక్ రషీద్, రవీంద్ర జడేజా, మిచెల్ శాంట్నర్, మొయిన్ అలీ, శివమ్ దూబే, నిశాంత్ సింధు, అజయ్ మధ్వల్, రాజ్యవర్ధన్ హంగార్గేకర్, దీపక్ చాహర్, మహీశ్ తీక్షణ, ముఖేశ్ చౌదరి, ప్రశాంత్ సోలంకి, సీమర్‌జీత్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, మతిశా పతిరన ఉన్నారు.

**దిల్లీ క్యాపిటల్స్ టీమ్**

దిల్లీ క్యాపిటల్స్ టీమ్‌లో రషభ్ పంత్, డేవిడ్ వార్నర్, పృథ్వీ షా, యశ్‌ధూల్, అభిషేక్ పొరెల్, అక్షర్ పటేల్, లలిత్ యాదవ్, మిచెల్ మార్ష్, ప్రవీణ్ దూబె, విక్కి ఓస్వాల్, అన్రిచ్ నోర్జే, కులదీప్ యాదవ్, లుంగి ఎంగిడి, ఖలీల్ అహ్మద్, ఇషాంత్ శర్మ, ముఖేశ్ కుమార్, కుమార్ కుశాగ్ర, జాయ్ రిచర్డ్ సన్, హ్యారీ బ్రూక్, సుమిత్ కుమార్. షై హోప్, ట్రిస్టన్ స్టబ్స్, సాత్విక్ చికార, రిషిక్‌దార్ ఉన్నారు.

**గుజరాత్ టైటాన్స్ టీమ్**

గుజరాత్ టైటాన్స్ టీమ్‌లో డేవిడ్ మిల్లర్, శుభమన్ గిల్ (కెప్టెన్) మాథ్యూ వేడ్, వృద్ధిమాన్ సహా, కేన్ విలియమ్సన్, అభినవ్ మనోహర్, సాయి సుదర్శన్, దర్శన్ నల్కండే, విజయ్ శంకర్, జయంత్ యాదవ్, రాహుల్ తెవాతియా, మహ్మద్ షమి, నూర్ అహ్మద్, సాయి కిషోర్, రషీద్ ఖాన్, జోష్ లిటిల్, మెహిత్ శర్మ, స్పెన్సర్ జాన్సన్, షారూఖ్ ఖాన్, ఉమేశ్ యాదవ్, రాబిన్ మిజ్, సుషాతంత్ మిశ్రా, కార్తిక్ త్యాగి, అజ్మతుల్లా ఒమర్జాయ్, మనవ్ సుతార్‌లు ఉన్నారు.

**కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్**

కోల్‌కతా నైట్ రైడర్స్ టీమ్‌లో నితీశ్ రాణా, రింకు సింగ్, రహ్మానుల్లా గుర్బాజ్, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), జేసన్ రాయ్, అనుకుల్ రాయ్, అండ్రె రసెల్, వెంకటేశ్ అయ్యర్, సుయాశ్ శర్మ, హర్షిత్ రాణా, సునీల్ నరైన్, వైభవ్ అరోడా, వరుణ్ చక్రవర్తి, మిచెల్ స్టార్క్, ముజీబుల్ రెహ్మాన్, రూథర్ ఫోర్డ్, అటిస్కన్, మనీశ్ పాండే, కేఎస్ భరత్, చేతన్ సకారియా, అగస్త్య రఘువన్షి, షకిబ్ హుస్సేన్, రమణ్‌దీప్ సింగ్‌లు ఉన్నాయి.

**లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ టీమ్**

ఈ టీమ్‌లో కేఎల్ రాహుల్ (కెప్టెన్), దేవ్‌దత్ పడిక్కల్, క్వింటన్ డికాక్, నికోలస్ పూరన్, అయుష్ బదౌని, దీపక్ హుడా, కృష్ణప్ప గౌతమ్, కృనాల్ పాండ్య, కైల్ మేయర్స్, మార్కస్ సాయినిస్, ప్రేరక్ మన్కడ్, యుధ్‌విర్ సింగ్, మార్క్ వుడ్, మయాంక్ యాదవ్, మోసిన్ ఖాన్, రవిబిష్ణోయ్, యశ్ ఠాకూర్, అమిత్ మిశ్రా, నవీనుల్ హక్, వివమ్ మావి, ఎం సిధార్ధ్, డేవిడ్ విల్లే, అర్షిన్ కులకర్ణి, అస్టన్ టర్నర్, మహ్మద్ అర్షద్ ఖాన్‌లు ఉన్నారు.

**పజాబ్ కింగ్స్**

పంజాబ్ కింగ్స్‌లో శిఖర్ ధావన్ (కెప్టెన్), జితేశ్ శర్మ, జానీ బెయిర్ స్టో, ప్రభ్ సిమ్రన్ సింగ్, లివింగ్ స్టోన్, హర్‌ప్రీత్ భాటియా, అథర్వ తైడే, రిషి ధావన్, సామ్ కరణ్, సికిందర్ రజా, శివమ్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, అర్షదీప్ సింగ్, కాగిసో రబాడ, నాథన్ ఎలిస్, రాహులన చాహర్, విద్వత్ కావేరప్ప, హర్షల్ పటేల్, రిలీ రొసోవ్, క్రిస్ వోక్స్, శశాంక్ సింగ్, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, అషుతోష్ శర్మ, ప్రిన్స్ చౌదరి, టోనీ త్యాగరాజన్ ఉన్నారు.

**రాజస్థాన్ రాయల్స్ టీమ్**


ఈ టీమ్లోఓ సంజు శాంసన్ (కెప్టెన్), జోస్ బట్లర్, హెట్‌మయర్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, కునాల్ రాథోడ్, డొనొవాన్ పెరీరా, రవిచంద్రన్ అశ్విన్, కులదీప్ సేన్, నవదీప్ సైని, ప్రసిద్ కృష్ణ, సందీప్ శర్మ, ట్రెంట్ బౌల్డ్, యుజువేంద్ర చాహల్, అడమ్ జంపా, అవేశ్‌ఖాన్, రోవ్‌మన్ పావెల్, శుభమ్ దూబె, నాంద్రీ బర్గర్, టామ్ కోహ్లార్ కాడ్‌మోర్, అబిద్ ముస్తాక్

**రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్**

రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు టీమ్‌లో డుప్లెసిస్ (కెప్టెన్), గ్లెన్ మ్యాక్స్‌వెల్, విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, అనుజ్ రావత్, దినేశ్ కార్తిక్, సుయాశ్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లామ్రోర్, కర్ణ్ శర్మ, కామెరూన్ గ్రీన్, మనోజ్ భాంగే, మయాంక్ దగార్, వైశాఖ్ విజయ్‌కుమార్, అకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్, రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్ కుమార్, అల్జారీ జోసెఫ్, యశ్ దయాల్, లాకీ ఫెర్గూసన్, టామ్ కరన్, సౌరభ్ చౌహాన్, స్వప్నిల్ సింగ్ ఉన్నారు.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at E-30 & 31, A.K. Nagar, Industrial Estate, Nellore-524004. Ph: 2348108.Fax:2348106, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2003/10109